16-11Pg1exHMNWJQEBPRCKLT.qxd:16-11Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:21 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-11-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 288 పేజీలు: 14 వెల: 6.50

80 గంటలు పని చేస్తేనే 'డోజ్'లో జాబ్

వచ్చే ఐదేళ్లలో భారత్ ఆర్థిక వృద్ధి 7.7 శాతం

5లో


## రెండేళ్లలో పోలవరం పూర్తి

ఐదేళ్లలో రూ.30లక్షల కోట్ల పెట్టుబడులు

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఊరుకోం

ప్రభుత్వం వద్ద డబ్బులేదు.. కొత్త ఆలోచనలున్నాయి

**విజయవాడ.నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు.. కానీ నూతనమైన ఆలోచనలు మాత్రం ఉన్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ ముంగిపులో అన్నారు. అధికారంలోకి రాగానే ఏడు శ్వేత పత్రాలు విడుదల చేశాం. ప్రజలలో కూటమి ప్రభుత్వంపై అంచనాలు బాగా పెరిగాయి. రాష్ట్రం వెంటిలేటర్పై ఉంది. ఆస్తులు అమ్మాలి అన్నా.. లేకుండా చేశారు. రోజులు, గంటలు, నిమిషాలు లెక్కపెట్టుకొంటున్నాం. ఆరు బెస్ట్ పాలసీలు తీసుకొచ్చాం. ఆదాయం స్పీడ్‌గా వస్తుంది. 1వ తేదీనే 64లక్షల50 వేల మందికి పింఛన్ ఇస్తున్నాం. జీతాలు కూడా ఇస్తున్నాం. ధనిక రాష్ట్రాలు కూడా ఇంత పింఛన్ ఇవ్వడంలేదు. 200 పైన అన్న క్యాంటీన్లు పెట్టాం. పేద వాడికి అన్నం పెట్టేదానికి ఎక్కడ అంతరాయం ఉండదని ఆయన అన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే చూస్తూ ఉరుకోము. ఆస్తులు కాపాడతాం, అమ్మాయిలకు రక్షణ కల్పిస్తాం. రాబోయే రెండేళ్లలో పోలవరం పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం చేసి గోదావరి నుండి పెన్నా వరకు నీరు అందిస్తాం. సూపర్ 6లో దీపం 2 ఇచ్చాం. లక్షల కోట్ల రూపాయలకు శ్రీకారం చుడుతున్నాం. మన మీద నమ్మకంతో పెట్టుబడులు వస్తున్నాయి. మరలా వైసీపీ అధికారంలోకి రాదు. చెత్తపై పన్ను తొలగించాం. వైసీపీ గుంతలు చేసిపోతే.. పూడ్చే పని మేము చేస్తున్నాం. 55 వేల కోట్లు నేషనల్ హైవేకి కేటాయిస్తున్నాం. 10 శాతం మద్యం షాపులను గీత కార్మికులకు కేటాయించిన ప్రభుత్వం మాదే అని సీఎం చెప్పుకొచ్చారు . అస మర్ధపాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే పలు మద్యం. ఇసుకపాలసీలు వంటి స్కీములు తెచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారన్నారు. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని దీంతో దయాఫ్రాంవాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7.25పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కొన్నాం న్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.అన్ని రాష్ట్రాల కంటే పెట్టుబడులు పెట్టేవారికి మిన్నగా ప్రోత్సాహకాలు అందించే విధానాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్ల పాటు ఈ పాలసీలు అమల్లో ఉంటాయి. రూ. 30 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా రూపకల్పన చేశాం. దీని వల్ల 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే ఆలోచన చేస్తున్నాం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 10 బిలియన్ యూస్ >>2



అసెంబ్లీలో సిఎం చంద్రబాబు

## మద్రాసు ఐఐటితో ప్రభుత్వం ఒప్పందం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఐటీ మద్రాసుతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ సమక్షంలో 8 విభాగాల ఒప్పందాలు చేసుకున్నారు. అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహా కోసం ఏపీ సీఆర్డీఏ ఒప్పందం చేసుకుంది. సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటీ మద్రాసు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదిరింది. స్వయం ప్లస్, ఐఐటీఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫారంల ద్వారా స్కిల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరు పార్టీల నడుమ ఒప్పందంకుదిరింది. విమానాశ్రయాలను లాజిస్టిక్స్/మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఇన్వెస్టిమెంట్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది.అంత >>2



శుక్రవారం బీహార్‌లోని జామొయ్‌లో బిర్సా ముండా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

## గిరిజన యోధుడు బిర్సా ముండా తపాలా బిళ్లను ఆవిష్కరించిన ప్రధాని

**పాట్నా, నవంబరు 15:** గిరిజన పోరాట యోధుడు భగవాన్ బిర్సా ముండా గౌరవార్థం కేంద్ర తపాలాశాఖ రూపొందించిన తపాలా బిళ్లను ప్రధాని నరేంద్రమోడీ విడుదలచేసారు. గిరిజనుల ఆరాధ్యదైవం అయిన బిర్సా ముండా 150 వ జయంతి కార్యక్రమం సందర్భంగా స్వాతంత్ర్యసమరయోధునికి ప్రధాని ఘన నివాళులర్పించారు. పాట్నాలో జరిగిన కార్య >>2

## ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే

### గత ప్రభుత్వ విధానాలే శాపాలయ్యాయి: ఆర్థికమంత్రి పయ్యావుల

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఏపీ ఫైనాన్స్ మినిస్టర్ పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.అసెంబ్లీ 2024-25 ఆర్థిక ప్రణాళిక(బడ్జెట్)పై శుక్రవారం ఏపీ శాసనసభలో వరుసగా మూడవ రోజున జరిగిన చర్చను ఆయన ముగించారు. రాష్ట్రానికి గత ప్రభుత్వం దగ్గర, దగ్గక రూ.10కోట్లు అప్పులు మిగిల్చి వెళ్లిందన్నారు.వీటన్నింటిని సరిదిద్దుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందడుగులు వేస్తోందన్నారు. అప్పులు తెచ్చే సంపద సృష్టించడంలో చంద్రబాబు ప్రజ్ఞావంతులన్నారు.ఆయన గతంలో రూ.1600ల కోట్ల రుణం తీసుకుని వచ్చి పట్టిసీమపై పెట్టుబడి పెడితే, దాని వలన రూ.42వేలకోట్లు లాభం వచ్చిందన్నారు.ఇది సంపద సృష్టించడమన్నారు. గత ప్రభుత్వం అప్పులు తెచ్చి,ఆ నిధులను దారి మళ్లించిందన్నారు.గత ప్రభుత్వ బకాయిలకు వడ్డీలుగా రూ.రెండు,మూడు వేలు కొట్ల చెల్లించాలంటూ తమ నోటీసులు వస్తున్నాయన్నారు. ఒకదశలో డిప్రెసన్‌కు గురై సీఎం చంద్రబాబు చాంబర్‌లో కూర్చోవడం జరుగుతుం >>2



## వచ్చే విద్యాసంవత్సరానికి టీచర్ పోస్టుల భర్తీ

### -మంత్రి లోకేష్

**మంగళగిరి,నవంబరు 15,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.డిఎస్సీ నోటిఫికేషన్,ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు,లోకం మాధవి,కాకర్ల సురేష్ అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నాయుడు డిఎస్సీ ఫైలు పైనే తొలి సంతకం చేశారు. ఎలాంటి లీగల్ లిటిగే >>2

## కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మహర్దశ

### కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ హయాంలో గిరిజనులకు మహర్దశ అని.. వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాలు2024ను కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, గిరిజన సంఘాల నేతలు తదితరులతో కలిసి శుక్రవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభించారు. గిరిజనుల సంప్రదాయ నృత్యం థింసాతో అతిథులకు గిరిజన మహిళలు స్వాగతం పలికిన అనంతరం.. గిరిజన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండాతోపాటు మన్యం వీరుడు అల్లూరి >>2





ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి, జన్ జాతీయ గౌరవ దినోత్సవం, గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్రమంత్రి సంధ్యారాణి

# కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మహర్దశ

>> సీతారామరాజు వంటి గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బీహార్‌లోని జమూయ్‌లో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కార్యక్రమంలో దేశ ప్రధాని ఇచ్చిన సందేశాన్ని వర్చువల్‌గా తిలకించిన అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక వీరునిగానే కాకుండా న్యాయం, సమానత్వం కోసం పోరాడిన బిర్సా ముండా వంటివారి జీవితం ఆదర్శప్రాయమని.. వారి ఆశయాలను భావితరాలకు అందించేందుకు ఇలాంటి వేడుకలు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. అవమానాలను అణగదొక్కుకొని, ఆత్మాభిమానాన్ని అలంకరించుకొని బిర్సా ముండా స్వేచ్ఛకోసం పోరాడి.. ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరుల కృషిని స్మరించుకునేందుకు, మన సాంస్కృతిక వారసత్వాన్ని, జాతీయ గౌరవ పరిరక్షణకు ప్రధాని 2021లో బిర్సా ముండా జయంతి అయిన నవంబర్ 15ను జనజాతీయ గౌరవ దివస్‌గిరిజన స్వాభిమాన ఉత్సవాలను ప్రకటించడం జరిగిందన్నారు. ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద నేడు ప్రధానమంత్రి దాదాపు రూ. 6వేల కోట్లతో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి సంబంధించి 50 మల్టీ పర్పస్ కేంద్రాలను రూ. 30కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. 100 మందికి పైబడిన జనాభా ఉన్న గిరిజన గ్రామాలన్నింటినీ రహదారులతో అనుసంధానం చేయడం జరుగుతుందని, ప్రతి గిరిజన గ్రామానికి పక్కా ఇళ్లు, తాగునీటి కుళాయిలు, అంగన్వాడీ కేంద్రాలు, సౌర విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి, గౌరవ ఉపముఖ్యమంత్రి సారథ్యంలో గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని, అరకు కాఫీకి ముఖ్యమంత్రి కృషివల్లే జాతీయస్థాయి గుర్తింపు లభించిందని, వివిధ గిరిజన ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటూ వాటికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకునేలా గిరిజనులను ప్రోత్సహించనున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సమిధా సింగ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, సంచాలకులు సదా భార్గవి; ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా, గిరిజనసంక్షేమశాఖఅధికారులు, సిబ్బంది, గిరిజనసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన యోధుడు బిర్సా ముండా

>> క్రమంలో పాల్గొన్న ప్రధాని అనేక అభివృద్ధి ప్రాజెక్టులనుకూడా ప్రారంభించారు. జార్ఖండ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం బిర్సా ముండా జయంతి ఒకేరోజుకావడంతో అనేక కార్యక్రమాలు ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్ర పతి జగదీప్‌ధన్‌ఖడ్, రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్,లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు పార్లమెంటు ఆవరణలో ఉన్న ప్రేరణ్‌స్థల్‌లోని బిర్సా ముండా విగ్రహంవద్ద నివాళులు అర్పించారు. జనజాతీయ గౌరవదివస్‌గా గడచిన 2021వ సంవత్సరం నుంచి బిర్సా ముండా జయంతిని నిర్వహిస్తున్నారు. పిన్నవయసులోనే స్వాతంత్ర్య సమరయోధునిగా గిరిపుత్రుల హక్కులను సైతం పరిరక్షించిన బిర్సా ఎంతో ఆదరణీయుడని ప్రధాని, బీహార్‌సిఎం నితీశ్‌కుమార్‌లు కొనియా డారు. బీహార్‌లోని జాముయ్‌లో జరిగిన ఈ జయంతి వేడుకల్లో ప్రధాని మాట్లాడుతూ గిరి జనుల హక్కులపరిరక్షణకు ఎంతో అమూల్యమైన సేవలందించారన్నారు. మారుమూల ప్రాంతాల్లో గిరిజన వర్గాల అభ్యున్నతిమౌలిక సదుపాయాల మెరుగుదలకు రూ.6640 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు మోడీ ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. ఇదిలా ఉంటే ఢిల్లీలోని సరాయ్‌కలేఖాన్ ఐఎస్‌బిటి చైక్‌పేరును ఇకపై బిర్సా ముండా చౌక్‌గా మారుస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. పట్టణాభి వృద్ధిశాఖమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఈ చౌక్‌పేరును మారుస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా లార్డ్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని సరాయ్ కాలేఖాన్ సమీపంలోని బన్సెరా పార్కులో బిర్సా ముండా భారీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> డాలర్స్ రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మ్యానుఫ్యాక్చరింగ్‌లో 5లక్షల ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం.175 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్క్‌లు ఏర్పాటు చేస్తాం. ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా పారిశ్రామిక వేత్త కావాలనే ఆసక్తిని తీసుకొస్తాం. గ్లోబల్ అట్రాక్టివ్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌లు ఏర్పాటు చేస్తాం. ఏ రాష్ట్రానికి లేనివిధంగా మనకు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 500ఫ్యార్చ్యూన్ కంపెనీలు ఆకర్షించేలా పాలసీ రూపొందించాం. లాజి స్టిక్, ఫ్యూయల్ కాస్ట్ తగ్గిస్తే వ్యాపారల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. 4 ఇన్వెస్టిమెంట్ కేటగిరీలు తీసుకొచ్చాం. సబ్ క్లాస్ అనేది రూ.50 కోట్ల నుండి రూ.500 కోట్ల దాకా, లార్జ్ అనేది రూ.501 నుండి రూ.1000 కోట్ల దాకా, మెగా అనేది రూ.1001 నుండి రూ.5000 కోట్ల దాకా, అల్ట్రా మెగా అనేది రూ.5001 కోట్లకు పైబడి ఉంటాయి. ఆయా పరిశ్రమలకు మనం ఇచ్చే పెట్టుబడి సబ్సిడీ 12 నుండి 15 శాతం వరకు ఉంటుంది. ఇప్పుడు ఎంప్లాయిమెంట్ సబ్సిడీ కూడా తెచ్చాం. అదనంగా ఉద్యోగాలు కల్పించేవారికి 10 శాతం మేర ప్రోత్సాహకాలు ఎక్కువ ఇస్తాం. గ్రీన్ ఎనర్జీతో వెళ్లేవారికి 6శాతం ప్రోత్సహకాలు అదనంగా ఇస్తాం. ఎంఓయూ కుదుర్చుకున్న వెంటనే పెట్టుబడులు పెట్టేవారికి 30 శాతం పెట్టుబడి సబ్సిడీ ఇచ్చి వాల్యూ అడిషన్ 40 శాతం ఇస్తాం. రూ.250 కోట్లు వరకూ ఎవరైనా పెట్టుబడి పెడితే 12 నుండి 40 శాతం దాకా ప్రోత్సహకాలు వస్తాయి. 18 నెలల్లోనే పరిశ్రమల కార్యరూపం దాల్చితే 18 శాతం అదనంగా ప్రోత్సహకాలు ఇస్తాం. ప్రత్యేకంగా వాల్యూ యాడెడ్ మ్యానుఫ్యాక్చరింగ్ కు వస్తే 20 శాతం ప్రోత్సహకాలు అదనంగా ఇస్తాం. దేశంలోనే ఇది ఒక బెస్ట్ పాలసీ. ఎంఎస్‌ఎంఆంట్రపెన్యూర్స్ డెవలెప్మెంట్ పాలసీలో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తాం. కనీసం రూ.50 వేల కోట్లు మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో తేవాలని పని చేస్తున్నాం. కనీసం ఎంఎస్‌ఎంఈలు 22 లక్షలు ఉండేలా చూస్తున్నాం. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పాలసీ ద్వారా 10 ఎకరాల వరకూ నానో పాలసీ తెస్తాం. ఎంఎస్‌ఎంఈ పార్కులు 10 నుండి 100 ఎకరాల వరకు, పెద్ద పార్కులు 100 నుండి 1000 ఎకరాలు, మెగా పార్కులు 1000 ఎకరాల పైన ఏర్పాటుకు కృషి చేస్తాం. ప్రభుత్వ భూమల్లో ప్రైవేట్ వ్యక్తులు పార్కులు ఏర్పాటు చేస్తామంటే భూములు అందిస్తాం. రైతులు ముందుకొచ్చినా పార్కు రూపొందించేందుకు ప్రోత్సహకాలు ఇచ్చి ప్రచారం చేస్తాం. పెట్టుబడులు, ప్రాజెక్టులు, రోడ్లు, ఇలా అన్నింటిలోనూ రానున్న రోజుల్లో రైతులను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. సొంత భూమిలో పార్కు ఏర్పాటు చేసుకునే రైతులకు వెంటనే అనుమతితో పాటు ప్రోత్సహకాలు అందిస్తాం.ఎవరు ఏ మోడల్‌లో వచ్చినా 100శాతం మేర నాలా, సీ.ఎల్.యు ఛార్జెస్, లే అవుట్‌అప్రువల్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలనుండి మినహాయింపునిస్తాం. నానో, ఎంఎస్‌ఎంఈ పార్కులకు రూ.5 లక్షల కేపిటల్ సబ్సిడీ, లార్జ్ అండ్ మెగా పార్కులకు ఎకరాకు రూ.3 లక్షల చొప్పున ప్రోత్సహకాలు ఇస్తాం. మనం తెచ్చిన నూతన పాలసీలు బాగున్నాయని పారిశ్రామిక వేత్తలు కితాబు ఇస్తున్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ రంగంలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లక్ష్యంగా పెట్టుకున్నాం. సోలార్ ప్రాజెక్టులో 78 గిగా వాట్లు, విండ్ లో 35 గిగావాట్లు, స్టోరేజ్ ఎనర్జీలో25 గిగా వాట్లు, బ్యాటరీ 25గిగా వాట్లు, గ్రీన్ హైడ్రోజన్ అనుబంధ ఉత్పత్తులు 1.5గిగా వాట్ల ఉత్పత్తిని సాధిస్తాం. కంప్రెస్డ్ బయో గ్యాస్ 10 వేల టన్నుల టీపీడీ, ఈవీ స్టేషన్లు 5 వేలు ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నాం. ఎనర్జీ కాస్ట్ తగ్గింపే ధ్యేయంగా పెట్టుకన్నాం...దాని కోసం పై ప్రోత్సహకాలు అందిస్తాం. క్వార్ట్జ్ తో సోలార్ ప్యానెల్ తయారు చేయొచ్చు...ఏపీలో సోలార్ ప్యానెల్ పరిశ్రమ రావాల్సి ఉంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ మన రాష్ట్రానికి వచ్చాయి. ఈ నెల 25న విశాఖలో ప్రధాని మోదీ వచ్చి ఫౌండేషన్ వేస్తారు. మూడు ఫేజ్‌లో రూ.84,700 కోట్లు పెట్టుబడులు వస్తాయి. ఏపీజెన్కో, ఎన్టీపీసీ కలిసి ఈ పెట్టుబడులు పెడతాయి. గ్రీన్ ఎనర్జీలో 25 వేల ఉద్యోగాలు సాధిస్తాం. రిలయన్స్ కూడా రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి మూడేళ్లలో 2.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఎంఓయూ కుదుర్చుకన్నారు. 500 సీబీజీ ప్లాంట్లు పెడతామని రిలయన్స్ సంస్థ పేర్కొంది. ఒక్కో ప్లాంట్ కు రూ.130 కోట్లు ఖర్చు అవుతుంది. దీంతో 25 ఏళ్లలో రాష్ట్రానికి రూ.57,650 కోట్ల ఆదాయం వస్తుంది. ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రం అన్నివిధాలా నష్టపోయింది. పరిశ్రమలు పెట్టాలనుకునేవారికి కొంత అనుమానం కూడా వచ్చింది వారికికూడా భరోసా కల్పించామన్నారు. 1994 ఆర్థికమంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. 1995లో ఒక ఆదర్శవంతమైన పాలన అందించి సంస్కరణలు చేపట్టామన్నారు. ఇప్పుడు తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. 2019-24 మధ్య కాలంలో చేసిన అప్పు లో కేవలం 22శాతం మాత్రమే మూలధన వ్యయం కింద ఖర్చు పెట్టారని విమర్శించారు. అంటే వంద రూపాయల్లో రూ.80లు తిని మిగిలింది ఖర్చు చేసినటువంటి పరిస్థితిఅని వివరించారు. తెచ్చిన అప్పుతో ఇరిగేషన్ ప్రాజెక్టు కడితే ప్రజలకు, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని అన్నారు. రూ.1600 కోట్లు ఖర్చుపెట్టి పట్టిసీమ ప్రాజెక్టుతెస్తే రూ.44వేల కోట్ల సంపదను రైతులకు అందించామన్నారు. ఇలా సంపదను పెంచితే ఎన్ని పథకాలైనా పేదలకు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు.



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ఇస్తున్న రూ.15వేలకోట్ల రుణం తదితర అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించినట్టు సమాచారం. అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం తదిరంశాలపై చంద్రబాబుండు మాట్లా డినట్లు సమాచారం. నిర్మలా సీతారామన్‌తో భేటీ ముగిసిన తర్వాత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్‌తో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ పథకాలు, ఇతరం శాలు, విదేశాల్లో ఉన్న తెలుగువారి సంక్షేమం తదితరంశాలపై సీఎం చంద్రబాబు జైశంకర్‌తో మాట్లాడారు.ఈ రాత్రికి అమిత్‌షాతో చంద్రబాబు మాట్లాడే అవకాశం శనివారం ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ నిర్వహిస్తున్న లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం పాల్గొననున్నారు. కార్యక్రమం అనంతరం దిల్లీ పర్యటన ముగించుకుని మధ్యాహ్నం మహారాష్ట్రకు వెళ్లనున్నారు. మహారాష్ట్రలో రెండు రోజులపాటు ఎన్‌డీఏ తరపున ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు.

# వచ్చే విద్యాసంవత్సరానికి టీచర్ పోస్టుల భర్తీ

>> షన్లు లేకుండా టీచర్ పోస్టుల భర్తీ చేయాలన్నదే తమ లక్ష్యం.1994నుంచి కేసుల వివరాలు తెప్పించాం,పకడ్బందీగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించాం.టీచర్ పోస్టుల భర్తీకి చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నాం. డిఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితి సడలింపుకు సంబంధించిన ఫైలు సీఎం వద్ద ఉంది,అక్కడ నుంచి ఫైలు వచ్చాక ఎంత సడలింపు ఇవ్వాలో నిర్ణయిస్తాం.1994కి ముందు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో టీచర్స్ రిక్రూట్ మెంట్ జరిగింది.ఆ తర్వాత టిడిపి ప్రభుత్వాల హాయాంలోనే 15డిఎస్సీలునిర్వహించాం. 2.20లక్షల పోస్టులు నోటిఫై చేసి,1.80లక్షల పోస్టులు భర్తీ చేసింది మా ప్రభుత్వాలే.ఇదొక చరిత్ర,గత వైసీపీ ప్రభుత్వ హాయంలో డిఎస్సీ ద్వారా భర్తీచేసిన పోస్టులు సున్నా.ఎన్నికలకు రెండు నెలల ముందు 12-2-2024న నిరుద్యోగులను మభ్యపెట్టడానికి హడావిడిగా 6,100పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు.ఆ తర్వాత ప్రక్రియ ముందుకు సాగలేదు.నిరుద్యోగులను మభ్యపెట్టడానికి మభ్యపెట్టడానికి అరకొరగా ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ ఇచ్చారు.జీవో 117తెచ్చి స్కూళ్ళ విలీనం పేరుతో గత ప్రభుత్వం పేద విద్యార్థులు,టీచర్లను ఇబ్బందులకు గురిచేసింది. సమాజంలో మార్పునకు కారణమైన టీచర్లను గత ప్రభుత్వం పనిగట్టుకొని వేధించింది.ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చే క్రమంలో టీచర్లు



భాగస్వాములను చేయాలి.గత ప్రభుత హాయాంలో ప్రభుత్వ స్కూళ్ళలో 6లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు.ప్రభుత్వ విద్యలో నాణ్యత పెంచాల్సి ఉంది.జీవో 117పై ఉపాధ్యా సంఘాలతో కమీషనర్ మాట్లాడుతున్నారు, వాస్తవాలను తెలుసుకుంటున్నాం.జీవో 117కి ప్రత్యామ్నాయం తెస్తాం. ఉపాధ్యాయులపై వేధింపులు ఉండకూడదు. గతంలో తమ సమస్యలపై ఉపాధ్యాయులు ధర్నాలు చేసినప్పుడు దొంగకేసులు పెట్టారు.ఆ కేసులన్నీ డిజిపితో మాట్లాడి తొలగిస్తాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తెస్తాం.రాబోయే అయిదేళ్ళలో ఏపి మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఒప్పందం

>> ర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేసేలా ఐటీ శాఖతో ఒప్పందం చేసుకున్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్వేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి ఆర్‌టీజీఎస్‌తో ఒప్పందం కుదిరింది. అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐఐటీఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు క్రీడల శాఖ ఒప్పందం చేసుకుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 881974
2nd Prize Rs.7000/- 00446
3rd Prize Rs.3500/-
00574 02571 25144 39865 53329
61453 62714 78605 95496 97303
4th Prize Rs.200/-
1300 1619 3036 4010 5469
6122 7441 8040 8445 8600
5th Prize Rs.100/-
0408 1359 2190 3354 3539
4916 5038 5295 5941 9472
6th Prize Rs.50/-
0021 2561 3960 5799 7294 8309
0126 2619 3965 5821 7340 8340
0394 2763 4016 5946 7354 8648
0611 2773 4238 6408 7426 9010
1008 2819 4298 6640 7525 9132
1212 2856 4328 6688 7569 9168
1239 2942 4526 6750 7676 9209
1317 3023 4664 6791 7686 9218
1596 3052 4790 6838 7953 9313
1657 3167 4799 6914 7995 9624
1670 3209 4852 7097 8007 9655
1723 3226 5323 7104 8033 9743
1923 3307 5332 7115 8060 9798
1925 3493 5491 7174 8133 9890
2098 3526 5630 7202 8154 9950
2415 3527 5663 7203 8195
2529 3726 5746 7284 8245

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 711038
2nd Prize Rs.7000/- 17606
3rd Prize Rs.3500/-
14440 18808 28197 35025 38130
49005 51439 57799 59529 92102
4th Prize Rs.200/-
0568 0743 1279 1372 3828
5882 6189 7842 8783 9179
5th Prize Rs.100/-
2481 2707 2709 4105 4348
6254 6725 6825 9422 9642
6th Prize Rs.50/-
0178 1572 3112 4922 6127 8053
0259 1583 3232 4947 6199 8122
0313 1588 3320 4970 6267 8139
0550 1646 3342 5332 6375 8160
0703 1859 3376 5400 6412 8383
0737 2042 3518 5401 6494 8423
0972 2192 3728 5413 6572 8568
0979 2196 3815 5552 6597 8818
0988 2398 3887 5588 6646 8890
1046 2551 3896 5626 6661 8924
1047 2640 3901 5632 6717 8974
1070 2671 4092 5708 6720 9001
1156 2722 4260 5756 6767 9389
1221 2818 4446 5848 6891 9600
1409 2943 4485 5863 6927 9743
1457 2997 4764 5877 7486
1534 3007 4882 6082 8001

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 292124
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
10611 15583 34483 50216 62318
64610 66534 72970 75635 98857
4th Prize Rs.200/-
1154 1537 2974 3369 4851
5311 6951 7609 7963 9773
5th Prize Rs.100/-
0131 0241 0304 0400 0465
0694 3730 8131 8587 9551
6th Prize Rs.50/-
0042 2385 3811 5564 7064 8826
0208 2413 3843 5597 7107 8969
0276 2431 3859 5710 7287 8972
0308 2616 3868 5730 7436 9015
0337 2632 3956 5757 7489 9025
0433 2673 4013 5955 7629 9102
0518 2689 4283 5960 7653 9253
0777 2753 4327 6043 7671 9377
0869 2940 4353 6117 7746 9524
1150 3045 4369 6324 7756 9557
1212 3121 4400 6418 8038 9719
1495 3146 4689 6640 8051 9737
1811 3181 4770 6669 8128 9867
1954 3236 4964 6755 8284 9902
1975 3400 4986 6933 8544 9918
2015 3650 5170 6964 8718
2120 3789 5476 7021 8794

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 127739
2nd Prize Rs.7000/- 62812
3rd Prize Rs.3500/-
04764 16974 28975 29955 31556
34781 45468 71185 75992 97746
4th Prize Rs.200/-
0062 0800 2076 2351 6207
7994 8746 9282 9542 9905
5th Prize Rs.100/-
0199 2331 2611 2893 3444
4429 4912 6108 9110 9494
6th Prize Rs.50/-
0000 1116 3819 5726 7057 8459
0037 1349 3934 5793 7071 8524
0100 1548 4144 5804 7147 8625
0130 1583 4288 5886 7247 8683
0198 1721 4585 5930 7322 8717
0212 1837 4917 5956 7510 9028
0274 1885 5021 6212 7587 9217
0285 1906 5108 6230 7771 9331
0347 1921 5128 6307 7774 9478
0467 2340 5175 6455 7791 9501
0498 2346 5244 6497 7937 9660
0550 2486 5278 6512 8058 9672
0597 2544 5327 6566 8082 9790
0684 2696 5397 6885 8347 9840
0711 2793 5479 6979 8349 9901
0973 2965 5497 6989 8368
1081 3198 5639 7045 8390

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 685455
2nd Prize Rs.7000/- 80323
3rd Prize Rs.3500/-
00682 12846 15762 16465 39189
49642 74788 75273 82167 93794
4th Prize Rs.200/-
1274 1742 1744 1929 1942
4205 6615 7942 8118 9563
5th Prize Rs.100/-
0069 3775 4267 4828 5920
6265 6917 8579 9477 9537
6th Prize Rs.50/-
0063 1967 3492 5192 6842 8765
0226 2035 3565 5233 7042 8792
0295 2377 3846 5245 7162 8859
0345 2380 3908 5413 7294 8977
0486 2404 3989 5460 7394 9026
0705 2462 4375 5567 7523 9113
1141 2598 4851 6133 7889 9255
1221 2608 4875 6238 7944 9331
1331 2624 4888 6406 8023 9490
1343 2913 4935 6412 8126 9517
1461 2928 4992 6468 8333 9614
1588 2975 4999 6520 8500 9663
1665 3016 5031 6567 8512 9699
1696 3154 5046 6599 8514 9842
1726 3165 5129 6667 8603 9929
1848 3453 5168 6782 8631
1866 3459 5170 6789 8705

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 499461
2nd Prize Rs.7000/- 61293
3rd Prize Rs.3500/-
09651 22655 32228 44370 46480
46779 67806 67922 78182 98783
4th Prize Rs.200/-
0035 0157 0452 2546 3106
6350 6953 7077 8263 8416
5th Prize Rs.100/-
0775 1393 2328 4496 5417
6487 6778 7317 7319 7373
6th Prize Rs.50/-
0037 2539 4343 6125 7238 8598
0047 2602 4366 6152 7277 8630
0233 2680 4490 6172 7316 8721
0448 2806 4600 6234 7350 8736
0520 2987 4623 6255 7426 9068
0585 3002 4728 6370 7530 9168
0611 3199 4781 6432 7537 9245
0679 3236 4790 6486 7562 9628
0920 3241 4996 6556 7711 9631
1234 3314 5003 6622 7895 9783
1235 3406 5141 6720 7924 9809
1420 3630 5360 6724 7987 9890
1524 3767 5537 6867 8055 9923
1876 3949 5598 6983 8125 9947
2013 4139 5735 7023 8383 9969
2189 4169 5787 7105 8423
2239 4245 6113 7106 8514

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 829422
2nd Prize Rs.7000/- 42876
3rd Prize Rs.3500/-
08339 09445 13115 31307 35565
44730 57373 64122 67698 84372
4th Prize Rs.200/-
1861 2525 3242 3249 4966
6630 7267 7846 8002 8398
5th Prize Rs.100/-
0867 1290 1625 2066 2940
4992 6895 8661 9314 9742
6th Prize Rs.50/-
0028 1847 3290 5061 6642 8721
0231 1938 3347 5142 6652 8732
0298 2229 3560 5411 6969 8804
0341 2276 3643 5509 7337 8812
0660 2330 4027 5561 7650 8917
0672 2367 4031 5600 7661 9122
0778 2394 4106 5608 7803 9202
0919 2514 4248 5621 7828 9235
1071 2566 4255 5866 7894 9252
1154 2673 4276 5956 7996 9300
1156 2683 4363 5972 8009 9400
1296 2697 4468 6065 8104 9626
1394 2895 4545 6226 8224 9647
1459 3138 4546 6323 8230 9919
1718 3155 4634 6419 8355 9966
1733 3200 4717 6495 8396
1747 3243 4924 6546 8445

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 153603
2nd Prize Rs.7000/- 12494
3rd Prize Rs.3500/-
06939 20678 23962 25897 39768
41038 44139 65854 73102 93642
4th Prize Rs.200/-
0761 2400 3374 4552 4849
5612 6374 6736 8487 9916
5th Prize Rs.100/-
0004 0346 1422 2972 3622
4355 5361 6099 6908 8477
6th Prize Rs.50/-
0032 1532 2978 4795 6801 8269
0074 1555 3004 5347 6840 8307
0152 1802 3013 5375 7106 8804
0250 1858 3333 5474 7129 8914
0323 1885 3366 5542 7131 8949
0399 1916 3426 5631 7137 8961
0484 2021 3471 5647 7147 8990
0575 2120 3618 5710 7233 9032
0591 2164 3759 6138 7242 9094
0646 2199 4015 6265 7384 9348
0689 2200 4051 6451 7487 9453
0696 2373 4068 6464 7589 9571
0849 2499 4155 6578 7804 9661
1097 2719 4159 6611 7887 9797
1120 2727 4207 6702 8084 9812
1123 2847 4291 6717 8105
1339 2969 4417 6743 8210

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742220
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
06528 23811 26095 28809 49736
60652 66003 66331 81198 92344
4th Prize Rs.200/-
0480 0733 1369 2010 2736
2983 4016 4547 5258 5563
5th Prize Rs.100/-
0318 1470 2451 3799 4442
4973 6553 6650 7475 9139
6th Prize Rs.50/-
0314 1882 3776 5270 6857 8311
0516 2057 3825 5313 7055 8327
0680 2155 3992 5326 7176 8413
0737 2172 4001 5426 7220 8695
0759 2422 4010 5672 7342 8935
0883 2470 4083 5709 7344 8963
0895 2598 4110 5752 7367 8999
0913 2637 4166 5787 7442 9095
1104 2685 4497 5887 7516 9298
1372 2740 4588 5984 7517 9330
1643 2746 4604 6243 7576 9531
1658 2816 4605 6508 7970 9587
1735 3115 4606 6613 7971 9700
1752 3336 4752 6679 8061 9751
1797 3389 4794 6690 8142 9960
1803 3675 4984 6704 8180
1827 3719 5182 6764 8192

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 247234
2nd Prize Rs.7000/- 34303
3rd Prize Rs.3500/-
17947 35344 35557 56088 62607
67320 73178 83445 93747 98888
4th Prize Rs.200/-
0627 4350 4435 4900 5266
6436 7778 8015 8963 9962
5th Prize Rs.100/-
0316 0479 1949 2465 4328
5991 6588 7839 8366 8855
6th Prize Rs.50/-
0055 2152 3809 6110 7166 8480
0302 2206 4745 6129 7389 8564
0310 2351 4897 6249 7501 8727
0499 2544 4910 6284 7622 9022
0596 2782 5083 6290 7645 9026
0661 2863 5085 6365 7761 9082
0757 2900 5112 6372 7912 9101
0936 2909 5200 6385 7932 9246
0967 2912 5209 6654 7937 9317
1072 2963 5390 6679 7982 9387
1239 3060 5439 6699 7987 9606
1285 3340 5461 6826 8033 9758
1376 3342 5617 6890 8093 9793
1437 3398 5627 6926 8167 9801
1664 3402 5758 6938 8345 9806
1668 3486 6053 7002 8389
2033 3801 6084 7117 8473

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 965271
2nd Prize Rs.7000/- 87266
3rd Prize Rs.3500/-
19942 21342 21617 32625 43634
54593 65772 76409 76809 98133
4th Prize Rs.200/-
1102 1822 1894 2146 3758
4954 5526 8192 8462 9131
5th Prize Rs.100/-
0037 2218 2358 3723 3875
6808 8646 8924 9256 9914
6th Prize Rs.50/-
0109 1953 3603 5626 6774 8598
0111 2378 3689 5699 7033 8599
0163 2489 3692 5719 7090 8685
0482 2554 3791 5897 7130 8744
0535 2729 3978 5951 7255 8842
0583 2733 4759 5987 7295 9235
0604 2773 4942 6002 7563 9332
0756 2803 4956 6019 7696 9415
0787 3115 5090 6102 7783 9495
0800 3124 5175 6163 7786 9558
0893 3176 5178 6234 7936 9595
1105 3247 5207 6345 8178 9607
1260 3379 5318 6371 8282 9781
1305 3459 5332 6401 8358 9912
1392 3470 5418 6509 8371 9943
1586 3513 5421 6515 8404
1811 3519 5458 6709 8476

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 742498
2nd Prize Rs.7000/- 64898
3rd Prize Rs.3500/-
18205 18633 18980 29499 31518
42750 53491 75355 86385 97593
4th Prize Rs.200/-
0420 0994 1669 5623 6377
7030 7556 7595 8421 8596
5th Prize Rs.100/-
2605 3524 3821 4725 6427
6757 7332 8403 8575 9780
6th Prize Rs.50/-
0042 2120 4026 5491 6751 8134
0062 2330 4094 5759 6830 8150
0082 2556 4105 5773 6908 8160
0203 2663 4181 5810 7003 8179
0476 2802 4228 5822 7009 8218
0525 3012 4248 5917 7117 8505
0543 3115 4457 6009 7127 8659
0599 3272 4587 6043 7251 8728
0613 3283 4638 6051 7308 8761
0825 3288 4643 6117 7322 8790
0922 3303 4698 6143 7408 8866
0969 3447 4989 6193 7470 8869
0974 3448 5070 6286 7522 9024
1355 3511 5081 6386 7529 9256
1576 3585 5099 6397 7583 9793
1764 3936 5316 6622 7614
2093 3938 5489 6748 7892

# ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే

>> దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభించిన విధానాలను చూసి కేంద్ర ఆర్థిక శాఖ విస్తుపోయిందన్నారు. మద్యం మీద వచ్చే ఆదాయం రాష్ట్ర ఖజానాకు రావాలన్నది ఉదాహరణ అని అన్నారు. ప్రభుత్వ పరిమితికి లోబడి నీళితీలీ లిమిట్సులో అప్పులు చేయాలి, కానీ ఆ లిమిట్స్ దాటి అప్పులు చేయడంతో అప్పులు పుట్టని పరిస్థితి వచ్చిందని విమర్శించారు. దీన్ని అధిగమించడానికి మద్య ఆదాయాన్ని రెండు కార్పోరేషన్లకు మళ్లించారన్నారు. మెగా కార్పొరేషన్ మీద మద్యం ఆదాయాన్ని 25ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.14,275 కోట్లు అప్పు తెచ్చారని, బాండ్లు రెయిజ్ చేసి అప్పులు తెచ్చి దారి మళ్లించారని మంత్రి పయ్యావుల ధ్వజమెత్తారు. అప్పుల కోసమే రాష్ట్ర ఆర్థిక సంస్థ పేరిట కార్పోరేషన్ పెట్టారని ఆరోపించారు. ఎన్టీఆర్ హెల్త్, స్త్రీ నిధి కార్పోరేషన్, బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ ఇలా రూ.4738 కోట్ల రూపయలను ఆయా సంస్థల నుంచి డిపాజిట్ల రూపంలో సేకరించి, ఆ డబ్బును దారి మళ్లించి ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ఇప్పుడు ఆ డిపాజిట్లకు వడ్డీ చెల్లించడానికి ఆ కార్పోరేషన్‌లో ఒక్క రూపాయి కూడా లేదని అన్నారు. బోర్డు తిప్పేసే ఫైనాన్స్ సంస్థలకు ఈ కార్పోరేషనుకు ఉన్న తేడా ఏంటో స్టేట్మెంట్లు ఇస్తున్న పెద్ద మనుషులే చెప్పాలని మండిపడ్డారు. ఈ అప్పులన్నీ ప్రభుత్వ ఆస్తులు. అంటే ఎమ్మార్వో ఆఫీసులు, రైతు బజార్లు, సర్క్యూట్ హౌసులు ఇలా తాకట్టు పెట్టి మరీ తెచ్చారని విమర్శించారు.

స్థానిక సంస్థలకు కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి పయ్యావుల ఆరోపించారు. రూ.5,308 కోట్లను అభయహస్తం పేరుతో రోజుకు ఒక్క రూపాయి చొప్పున డ్వాక్రా మహిళలు ఎల్ఐసీ వద్ద దాచుకున్న నిధిని వాడేశారన్నారు. 31032019 నాటికి అప్పు రూ.3,75,295 కోట్లు కాగా 12062024 నాటికి అప్పు రూ.9,74,556 కోట్లు ఉందని అన్నారు. పబ్లిక్ అకౌంట్స్ లయబెలిటిస్ కింద రూ.80,914 కోట్ల రూపాయలు ఉన్నాయని తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు కూడబెట్టుకున్న ప్రావిడెంట్ ఫండ్ నిధులు రూ.16,771 కోట్లు ఉన్నాయని పేర్కొన్నారు. సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కింద రూ.1307 కోట్లు, డిపాడజిట్ ఆఫ్ లోకల్ ఫండ్స్ కింద రూ.11,708 కోట్ల రూపాయల నిధులను కూడా మళ్లించారని మండిపడ్డారు. పుస్తకాల ప్రకారం ఈనిధులు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. కానీ వాస్తవంగా లేవు. అంటే వాడబడ్డాయని అన్నారు.

**గత ఐదేళ్లలో 227 ఎంవోయూలు పైసా పెట్టుబడి రాలేదు: సీఎం చంద్రబాబు:** విద్యుత్ ఉద్యోగుల సేవింగ్స్ దాదాపు రూ.5,243 కోట్ల రూపాయలు దారి మళ్లాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. సీపీఎస్ స్కీంలు కేంద్ర పథకాల నిధులనూ మళ్లించేసిందని మండిపడ్డారు. ఈ ఏడాది జూన్ 12వ తేదీ నాటికి 93 కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి దాదాపు రూ.6078.16 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఈ రోజుకు దాదాపు రూ.6306.28 కోట్ల రూపాయల నిధులను చెల్లించి 73 కేంద్ర పథకాలను పునరుద్ధరించామని వివరించారు. 60:40 భాగస్వామ్యం లో వచ్చిన 60 శాతం నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు రూ.12,367 కోట్ల రూపాయల బకాయిలను చెల్లించామని మంత్రి పయ్యావుల కేశవ్ వివరిచారు.

**అడవి పందుల తరహాలోనే:** రాష్ట్రంలో రహదారులన్నీ పూర్తిగా గుంతలు పడిన పరిస్థితి అని ధ్వజమెత్తారు. అడవి పందులు 10 శాతం పంటను తిని మిగతా 90 శాతం పంటను నాశనం చేస్తామని, అదే తరహాలో ఏపీలోనూ అన్ని వ్యవస్థలనూ ధ్వంసం చేశారని విమర్శించారు. ప్రజలు నమ్మి ఓటేసినందుకు దుర్మార్గంగా పాలన చేశారన్నారు. సంపద సృష్టించేందుకు ఒక్క పనిని, ప్రాజెక్టును కూడా చేపట్టలేదని విమర్శించారు. పెట్టుబడుల కోసం వస్తే పారిశ్రామిక వేత్తలను కూడా తరిమేశారన్నారు. ఈసారి ఎన్డీఏ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో ఉన్న ఆస్తులు అమ్ముకుని వెళ్లిపోవాలని చాలా మంది చెప్పారన్నారు. తెచ్చిన అప్పులను రెవెన్యూ ఖర్చుల కోసం వినియోగిస్తే రాష్ట్రం అప్పుల విష వలయంలో చిక్కుకుంటుందని మంత్రి పయ్యావుల అన్నారు. అప్పులకు వడ్డీలు తీర్చడానికి, ప్రభుత్వాన్ని నడపడానికి కూడా కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అప్పుల విష వలయంలో చిక్కుకుని తిరిగి కట్టడానికి అప్పులు పుట్టని పరిస్థితి అన్న మంత్రి, దీన్ని అధిగమించడానికి అప్పులు కోసం తప్పులు చేశారని ఆరోపించారు.

**ప్రభుత్వ అప్పు రూ.4,38,728 కోట్లు**

**పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ (ఉద్యోగస్తుల డబ్బు) రూ.80,914 కోట్లు, కార్పొరేషన్ల అప్పులు రూ.2,48,677 కోట్లు., పౌర సరఫరాల కార్పొరేషన్ అప్పు రూ.36,000 కోట్లు, విద్యుత్ రంగం రూ.34,267 కోట్లు, అవుట్ స్టాండింగ్ డ్యూస్ టు వెండార్స్ స్కీమ్ లు (కాంట్రాక్టర్లకు బకాయిలు) రూ.1,13,244 కోట్లు, ఇప్పటికిప్పుడు ఉద్యోగులకు ఇవ్వాల్సింది రూ.21,980 కోట్లు, నాన్ కంట్రిబ్యూషన్ టు సింకింగ్ ఫండ్ రూ.1,191 కోట్లు. ఇవన్నీ కలిపితే రూ.9,74,556 కోట్లు ఇప్పటివరకు తేలిన అప్పులు... అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.**

ఇంకా తవ్వితే ఎంత వస్తుందో నాకు తెలియదు అని వ్యాఖ్యానించారు. దివాలా తీశాం అని ప్రకటిస్తే మా అప్పు కూడా ఉందని అందరూ వస్తుంటారని తాము అలా చెప్పడంలేదని, గుంభనంగా ఏం చేయాలో అదే చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఇప్పుడు తాను చెప్పిన అప్పులు తప్పు అని ఎవరైనా అంటే. రండి లెక్కలు చూపిస్తా అని చంద్రబాబు సవాల్ విసిరారు. ఆ లెక్కలు చూపించిన తర్వాత గుంజీళ్లు తీయిస్తా అని హెచ్చరించారు. ప్రజా జీవితాన్ని దుర్వినియోగం చేయొద్దు పిల్ల చేష్టలు వద్దు లెక్కలు లెక్కలే... ఈ లెక్కలను ఎవరూ మార్చలేరు అని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి రా.11.51
కృత్తిక రా.7.27
వర్జ్యం : ఉ.8.41-10.07
దు.ఉ.6.21-7.54
శుభసమయం:ఉ.7.50-8.15, సా.5.20-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులుపెడతాయి.

**వృషభం :** చేపట్టిన పనులలో, పిల్లల చదువులలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**మిథునం:** స్థలాలు, భూములు కొనుగోలుచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకొంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. అనుకోని అతిథులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** కీలక వ్యవహారాలు అనుకున్న రీతిలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**కన్య:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురైనా అధికమిస్తారు. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. కుటుంబ సభ్యుల నుండి సాయం అందుకొంటారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** సోదరులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** మిత్రుల ద్వారా కొన్ని సమస్యలు ఎదురై చికాకుకలిగిస్తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కుంభం:** వృత్తి-వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహన సౌఖ్యం.

**మీనం:** మెలకువ అవసరం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

16-11Pg3exHMNWJQEP.qxd:16-11Pg3exHMNWJQEP.qxd 1/1/02 7:25 AM Page 1



# విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై నేడు తీర్పు

## నటి కాదంబరి జెత్వానీ కేసు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో గురువారం విచారణ జరిగింది. తనను తప్పుడు కేసులో ఇరికించి అరెస్టు చేసి వేధింపులకు గురి చేశారని కొద్ది రోజుల క్రితం కాదంబరి జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌పై కేసు నమోదు అయిం ఈ కేసులో పరారీలో ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు ఇటీవల డెహ్రాడూన్‌లో పట్టుకుని ఆరెస్టు చేశారు. ఆయనను పోలీసులు కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి రిమాండ్ ఉత్తర్వులు ఇవ్వడంతో జైలుకు తరలించారు. ఈ క్రమంలో విద్యాసాగర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం న్యాయస్థానం విచారణ జరపగా, జెత్వానీ తరపున న్యాయవాది శ్రీనివాసరావు వాదనలు వినిపించారు. విద్యాసాగర్‌కు బెయిల్ మంజూరు చేస్తే ఆయన కేసును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. నిందితుడికి ఐపీఎస్ అధికారులు సైతం సహకరించారని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించి జెత్వానీని 42 రోజుల పాటు జైలులో ఉంచారని చెప్పారు. విద్యాసాగర్‌కు బెయిల్ మంజూరు చేస్తే వాస్తవాలు బయటకు రాకుండా చేస్తారని అన్నారు. నిందితుడు పారిపోయే అవకాశం ఉందని జెత్వానీ తరపున న్యాయవాది శ్రీనివాసరావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు. ఈ నెల 16న బెయిల్ పిటిషన్‌పై తీర్పు వెల్లడించనుంది.

# వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి డిఎస్సీ ప్రక్రియ పూర్తి

## - విద్యామంత్రి నారా లోకేష్



**విజయవాడ.నవంబరు 15,ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఆయన ప్రసంగించారు. గత ఐదు సంవత్సరాల్లో ఉద్యోగ నియామకాలు సున్నా అని విమర్శించారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ (దీళీది) ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి తర్వాత వదిలేశారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తొలి సంతకమే మెగా డీఎస్సీ పైనే చేశామని గుర్తు చేశారు. మొత్తం 16,345 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్టు శాసనసభకు వెల్లడించారు. టీడీపీ హయాంలో మొత్తంగా 15 సార్లు డీఎస్సీ నిర్వహించామని వెల్లడించారు. ప్రస్తుతం కూటమి సర్కార్ మెగా డీఎస్సీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థులకు వయో పరిమితిని పెంచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారని లోకేశ్ ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకునేందుకు తమ ప్రభుత్వ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని వెల్లడించారు. ఉపాధ్యాయ సంఘాలతో గత ఐదు నెలలుగా చర్చిస్తూనే ఉన్నామన్నారు. జీవో 117 కు ప్రత్యామ్నాయం చేస్తామన్నారు. ఎక్కడా వేధింపులు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యం అన్నారు. అలాగే పాఠశాలల్లో మరుగుదొడ్ల ఫొటోలు తీయటం ఉపాధ్యాయుల బాధ్యత కాదని ఇప్పటికే తేల్చి చెప్పామన్నారు. ఉపాధ్యాయులపై వైఎస్సార్సీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రంపై చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ మోడల్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయుల్ని భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గత ప్రభు త్వం ఎలాంటి అధ్యయనం నిర్వహిం చకుండా హై స్కూల్ ప్లస్ అంటూ జూనియర్ కళాశా లలను మార్చిందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యా నించారు. ఇంటర్‌కు, పాఠశాల విద్యకూ తేడా ఉందని మంత్రి శాసనసభలో అన్నారు. దీనిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

# తిరుమల సమాచారం

## రాష్ట్ర ప్రజలకు తాతయ్యగుంట గంగమ్మ ఆశీస్సులు ఉండాలి

### - ఆలయంలో వేడుకగా చండీహోమం

**తిరుపతి,నవంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాలకే తలమానికంగా ఉన్న గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ కరుణాకటాక్షాలతో రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ తెలిపారు. కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా గంగమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు శాస్త్రోక్తంగా ఛండీహోమం నిర్వహించారు. ఇందుకు తొలుత ఆలయం ఆవరణలో గణపతిపూజ, విశ్వక్సేనారధన, హోమం చేపట్టి మహాపూర్ణాహుతితో ముగించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సంతోషంగా గడపాలని వేడుకున్నారు. అనంతరం గృహస్థభక్తులకుఅమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇఒ జయకుమార్ ,అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్‌అగ్నిహోత్రి

**తిరుమల,నవంబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** తమ హిమాచల్‌రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు హిమాచల్‌ప్రదేశ్ డిప్యూటీ సిఎం ముఖేశ్‌అగ్నిహోత్రి తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం తనకెంతోసంతోషం కలిగించిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



## అంతా మంచి జరగాలని వేడుకున్నా


### - శ్రీవారి సేవలో సినీనటుడు విశ్వక్‌సేన్

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు అంతా మంచి జరగాలని, తాను నటిస్తున్న "మెకానిక్‌రాక్స్"చిత్రం విజయవంతంగా పూర్తికావాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీనటుడు విశ్వక్‌సేన్ తెలిపారు. తెరకెక్కుతున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కార్తికపున్నమి వెలుగుల్లో గరుడునిపై మలయప్ప

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం పౌర్ణమిఘడియల వేళ పౌర్ణమి వెలుగుల్లో శుక్రవారం రాత్రి మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేషఅలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒలు నెట్టంతులసీవెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల బరిలో ఉన్న రైల్వే కార్మిక సంఘాలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 15,ప్రభాతవార్త** రానున్న డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ అనంతరం ఎన్నికలలో పోటీ చేస్తున్న కార్మిక సంఘాల వివరాలను,ఆయా కార్మిక సంఘాలకు కేటాయించిన ఎన్నికల గుర్తులను/చిహ్నాలను దక్షిణ మధ్య రైల్వే ఎన్నికల అధికారి ఆర్ మోహన్‌రాజా శుక్రవారం వెల్లడించారు. ఈ ఎన్నికల నామినేషన్ల గడువు అక్టోబరు 25తో ముగిసిన విషయం విధితమే. నామినేషన్ల ఉపసంహారణ అనంతరం పోటీలో ఉన్న కార్మిక సంఘాల వివరాలు వాటికి కేటాయించిన ఎన్నికల గుర్తుల వివరాలు ఇలా వున్నాయి. ఆల్ ఇండియా రైల్వే ట్రాక్ మెయిన్టైనర్ యూనియన్(ఏఐఆర్‌టియు) ఎన్నికల గుర్తు-రైలు మార్గం, దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్(డిఎంఆర్‌కెఎస్)ఎన్నికల గుర్తు-కార్మికుని పిడికిలి, ఇండియన్ రైల్వే మజ్దూర్ యూనియన్(ఐఆర్ఎంయు) ఎన్నికల గుర్తు-స్టార్, రైల్ మజ్దూర్ యూనియన్ (ఆర్ఎంయు) ఎన్నికల గుర్తు-టైగర్/పులి, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్(ఎస్‌సిఆర్ఇఎస్) ఎన్నికల గుర్తు-రైలింజన్, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్(ఎన్ సి ఆర్ ఎంయు)ఎన్నికల గుర్తు-జెండాలను పోటీ చేస్తున్న కార్మిక సంఘాలకు కేటాయించినట్లు తెలిపారు.

# ప్రశ్నోత్తరాల సమయానికి ఆలస్యంగా వచ్చిన మంత్రిపై స్పీకరు అసహానం



స్పీకరు అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీకి ఆలస్యంగా వచ్చిన ఒక మంత్రిపై స్పీకర్ అయ్యన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రారంభం అవ్వగానే ప్రశ్నోత్తరాల సమయం ఉంటుంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా మంత్రులు సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది.ఇందు కోసం మంత్రులు విస్తృతమైన కసరత్తే చేస్తుంటారు. వీలైనంతవరకు ముందుగానే అసెంబ్లీకి కూడా వచ్చి తమ ప్రశ్నల కోసం ఎదురు చూస్తుంటారు. ప్రశ్నలకు లిఖిత పూర్వకంగా బదులిస్తారు.ఒక వేళ మంత్రి రాలేకపోతే,స్పీకరుకు సమాచారం అందించి.,మరో మంత్రితో సమాధానం చెప్పిస్తారు.ఈరోజు ఒక మంత్రి తాను సమాధానం చెప్పాల్సిన సమయానికి అసెంబ్లీకి రాలేదు. దీంతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇంతకీ ఎవరా మంత్రి అంటే? సాధారణంగా అసెంబ్లీ ఉదయం సరిగ్గా తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుంది. ప్రారంభమవగానే ప్రశ్నోత్తరాల సమయాన్ని తీసుకుంటారు. ఆ సమయానికి మంత్రులందరు చేరుకుంటారు. ఈరోజు కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ నాలుగో ప్రశ్నకి సమాధానం చెప్పాల్సి ఉంది. మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడడంతో.. ఈరోజు ప్రశ్నోత్తరాల సమయానికి మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడ్డాయి. దీంతో నేరుగా నాలుగో ప్రశ్నకే మొదటి సమాధానం చెప్పాల్సిన పరిస్థితి అసెంబ్లీలో ఏర్పడింది. మొదటి మూడు ప్రశ్నలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వేసిన ప్రశ్నలు. వాళ్ళు ఎవరు అసెంబ్లీకి రాకపోవడంతో ఆ ప్రశ్నల్ని స్పీకర్ వాయిదా వేసే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ప్రశ్న వేసిన సభ్యులే రాకపోతే ఇక సమాధానం ఎవరికి చెప్పాలి? దానికి సంబంధించిన క్లారిఫికేషన్ ఎవరికి ఇవ్వాలి? అంటూ స్పీకర్ వాయిదా వేశారు. దీంతో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే రాధాకృష్ణ ఆరుమిల్లి కార్మిక శాఖ మంత్రికి ఒక ప్రశ్న వేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్న ఆది. అయితే ఆ సమయానికి కార్మిక శాఖ మంత్రి అసెంబ్లీకి చేరుకోలేదు. దీంతో స్పీకర్ చేసేదేం లేక తర్వాత ప్రశ్నకు వెళ్లారు. మంత్రి రాగానే చురకలు మొదటి మూడు ప్రశ్నలు వాయిదా పడ్డ విషయాన్ని తెలుసుకున్న కార్మిక శాఖ మంత్రి హడావిడిగా అసెంబ్లీకి చేరుకున్నారు. అప్పటికే ఆయన ప్రశ్న వాయిదా పడిపోయింది. దీంతో కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు స్పీకర్ అయ్యన్న చురకలు అంటించారు. ప్రశ్నోత్తరాల సమయానికి అసెంబ్లీలో మంత్రి లేకపోవడంతో ప్రశ్నను వాయిదా వేసిన స్పీకర్ అనంతరం వచ్చిన మంత్రిని ప్రశ్నోత్తరాల సమయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. మంత్రులే లేట్‌గా వస్తే ఎలా అంటూ ఆయన అసహానం వ్యక్తం చేశారు. సకాలంలో వచ్చేందుకు మంత్రులు ప్రయత్నించాలని కోరారు. దీంతో ఆలస్యానికి క్షమాపణ చెప్పిన మంత్రి సుభాష్ తర్వాత తన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

మరో వైపు ఏపీ అసెంబ్లీలో పలువురు మంత్రులు సభా సంప్రదాయం పాటించడం లేదు.సభలో అడుగుపెట్టినప్పుడు., బయటకు వెళ్ళేటప్పుడు ప్రతి సభ్యుడు స్పీకరు నమస్కరించడం సంస్కారంగా ఉంది.సీఎం. డీసీఎం,సీనియర్ మంత్రులే ఈ విధానం పాటిస్తుంటే కొందరు ఎంఎల్ఏ ఈ పద్ధతిని పాటించడం లేదు.

# ఆర్టీసి బస్సుల్లో వృద్ధులకు రాయితీ

## మార్గదర్శకాలు జారీ

**విజయవాడ నవంబర్ 15 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సుల్లో వృద్ధుల ప్రయాణానికి రాయితీ టికెట్లు జారీకి పాటించాల్సిన నిబంధనలకు సంబంధించి సిబ్బందికిఏపీఎస్ఆర్టీసీ మార్గదర్శకాలు జారీ చేసింది. అన్నీ జిల్లాల డీపీటీవో, ఈడీలకు ఆర్టీసీ ఆపరేషన్స్ ఈడీ అప్పలరాజు ఆదేశాలు జారీ చేశారు. 60 ఏళ్లు నిండిని వృద్ధులకు బస్సుల్లో ప్రయాణానికి టికెట్ ధరలో 25 శాతం రాయితీని ఆర్టీసీ ఎప్పటినుంచో కల్పిస్తోంది. టికెట్లు జారీ చేసే సమయంలో వయసు నిర్ధరణ కోసం గుర్తింపు కార్డులు చూపించే విషయమై సిబ్బందికి వృద్ధులకు మధ్య బస్సుల్లో వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆధార్‌కార్డు ఒరిజినల్ ఉంటేనే సిబ్బందికి టికెట్లు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఇతర కార్డులను అంగీకరించడం లేదు. ఒరిజినల్ లేనప్పుడు డిజిటల్ కార్డులు చూపించవచ్చని తెలిపినా అవగాహన లేమితో టికెట్లు జారీకి నిరాకరిస్తున్నారు. దీనిపై పలు ప్రాంతాల నుంచి వృద్ధులు ఆర్టీసీ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో రాయితీ టికెట్లు జారీ కోసం పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేస్తూ సిబ్బందికి తాజాగా మరోసారి ఆదేశాలిచ్చింది. వృద్ధులు తమ ఆధార్ కార్డు లేదా సీనియర్ సిటిజన్ ఐడీ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడి, పాస్‌పోర్టు , రేషన్ కార్డులో ఏదో ఒకటి చూపించి రాయితీ పొందవచ్చనిస్పష్టం చేసింది. ఒరిజినల్ గుర్తింపు కార్డు లేకపోతే ఫోన్‌లో డిజిటల్ గుర్తింపు కార్డులు చూపించినా రాయితీ టికెట్ జారీ చేయాలని సిబ్బందిని ఆర్టీసీ ఆదేశించింది. ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా అందరికీ, అన్ని బస్సుల్లో వృద్ధులకు రాయితీ టికెట్లు ఇవ్వాలని సిబ్బందికి యాజమాన్యం స్పష్టం చేసింది.

# సిబిఐ వలలో మరో రైల్వే చేప

**గుంతకల్లు రైల్వే,నవంబరు 15,ప్రభాతవార్త** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సిబిఐ వలలో రైల్వేకి చెందిన మరో అవినీతి చేప పడింది. వివరాల్లోకి వెళితే ఉత్తరప్రదేశ్‌లోని ఈశాన్య రైల్వే,లక్నో డివిజన్ గోండా రైల్వే స్టేషన్‌లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రైలు మార్గాల నిర్వహణ విభాగం(పిడబ్ల్యుఐ) సీనియర్ సెక్షన్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సీనియర్ సబార్డినేట్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మెటీరియల్ డిపో నుంచి మెటీరియల్‌ను తరలించేందుకు టన్నుకు రూ.100లు చొప్పున రెండు మాసాల నుండి తరలించిన ఐదువందల టన్నుల రైల్వే మెటీరియల్‌కు గాను రూ.50వేలు లంచం డిమాండ్ చేశారు. రూ.50వేలను ఇవ్వని పక్షంలో ఆపివేయడంతో పాటు,కొనసాగుతున్న టెండర్‌ను రద్దు చేస్తామని బాధిత గుత్తేదారును బెదిరించడంతో సదరు గుత్తేదారు సిబిఐని ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన సిబిఐ అవినీతి నిరోధక బృందం బాధిత గుత్తేదారును లంచం డిమాండ్ చేసిన పట్టుకుని రిమాండ్‌కు పంపారు.

# కల్తీనెయ్యి విచారణకు వచ్చే వారంలో తిరుమలకు సిబిఐ సిట్ టీమ్

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో నియామకమైన సిబిఐ సిట్ బృందం రానున్న వారంలోతిరుమలకు వస్తున్నట్లు సమాచారం. దేవదేవుడి దర్శనం తరువాత అంతటి పవిత్రత, ప్రాధాన్యత ఉన్న లడ్డూలను కల్తీనెయ్యితో తయారుచేసి విక్రయించారనేది ప్రస్తుత ప్రభుత్వం ఆరోపణ. ఈ ఆరోపణలతో విచారణకు సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రత్యేక టీమ్ నియామకమైంది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాధజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ ఉన్నారు. ఈ బృందం ఈనెల 18వతేదీ టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం తరువాత తిరుపతి,తిరుమలకు చేరుకుంటుంది. దాదాపు వారం.పదిరోజులు ఇక్కడే ఉండి సమగ్ర విచారణ చేయనుంది. విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూల తయారీ, విక్రయాల వరకు చేపడతారనేది తెలుస్తోంది. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం, హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు మొత్తం కలసి దేవుని లడ్డూప్రసాదాల తయారీకి నాణ్యతలేని పలురకాల కల్తీనెయ్యి వినియోగించారనే ప్రధాన ఆరోపణలు నెలన్నరరోజుల క్రిందట సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. సిబిఐ టీమ్‌లోని అధికారులు ఇక్కడకు చేరుకున్న తరువాత చేపట్టే దర్యాప్తుపై ఇప్పటికే టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళు విభాగంలో కీలకమైన పూర్వ అధికారులు, ఉన్నతాధికారులను విచారణకు పిలుస్తారనే వాదనలు లేకపోలేదు. మరీ సిబిఐ సిట్ బృందం రాకకుముందే తిరుపతిలో,తిరుమలలో టిటిడి ఉద్యోగుల్లో మళ్ళీ ఆందోళన మొదలైంది. ఈ వ్యవహారం కొలిక్కివస్తే తప్పులు చేసిన వారికి, పాపం పండినట్లేనని ఉద్యోగులు,భక్తులు చర్చించుకుంటున్నారు.

# టిటిడికి 15 ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు విరాళం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి దాతలు ,భక్తులు పలు రకాలుగా విరాళాలు అందజేస్తున్నారు. కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన ఫెరల్ మినరల్స్ మైన్స్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి సి.వెంకటనాగరాజ 15 టివిఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలను విరాళమిచ్చారు. ఈ వాహనాలకు ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసి అనంతరం వాహనాల తాళాలను,రికార్డులను దాత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ వాహనాల విలువ సుమారు 22లక్షలు రూపాయలు ఉంటుందని తెలిపారు. టిటిడి అధికారులు, ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా అవసరమైన సేవలకు ఈ వాహనాలను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రవాణావిభాగం డిఐ సుబ్రమణ్యం, దాత కుటుంబం పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మరికొంత మంది ఎపిపిల నియామకాల రద్దు

**విజయవాడ క్రైం,నవంబరు 15,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఎపిపిలుగా కొనసాగుతున్న కొంతమంది నియామకాలను రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సిఫార్స్ పై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మచిలీపట్నం లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఎపిపిగా నియామకమైన మురాల లక్ష్మీ వెంకటేష్ బాబు,విజయవాడ,5వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న చామర్తి శ్రీరామచంద్రమూర్తి,విజయవాడ 4వ అదనపు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు ఎపిపిగా పనిచేస్తున్న సంకా పరమేశ్వరరావు,రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న జి.మాలతి,గుడివాడ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా వ్యవహరిస్తున్న నీలం బెంజిమన్,అవనిగడ్డ లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న చిట్టిప్రోలు వెంకట కృష్ణ ప్రసాద్,నూజివీడు లోని అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఎపిపిగా పనిచేస్తున్న జంగం దేవదాస్ గాంధి,తిరుపతిలో గంధపు చెక్కల స్మగ్లింగ్ కేసులను విచారించే అదనపు జిల్లా కోర్టుకు ఎపిపిగా నియామకం కాబడ్డ స్పెషల్ పిపి కె.నగేష్ నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# దక్షిణ భారత న్యాయవాదుల సదస్సుకు హాజరుకండి : సుంకర

## నూతన క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ ఉద్యమం

## పలు రాష్ట్రాల నుండి విచ్చేస్తున్న న్యాయవాదులు

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్త** జులై 1 నుండి కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలిపివేయమని కోరుతూ ఈ నెల 17 ఆదివారం మద్రాసులో జరుగనున్న న్యాయవాదుల సదస్సుకు న్యాయవాదులు హాజరుకావాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియర్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మద్రాసు నగరం లోని తెనియంపేట్ లోని కామరాజర్ హాల్ నందు తమిళనాడు,పుదుచ్చేరి న్యాయవాదుల జెఏసి అధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ భారత న్యాయవాదుల సదస్సుకు దేశంలోని తమిళనాడు,పుదుచ్చేరి,కేరళ,కర్నాటక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొంటారని,మన రాష్ట్రం నుండి కూడ న్యాయవాదులు విరివిగా హాజరుకావాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకు వచ్చిన భారతీయ న్యాయ సంహిత,నాగరిక్ సురక్షా సంహి,సాక్షా అధినియం చట్టాలు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించే విధంగా ఉన్నాయని, న్యాయ వ్యవస్థలో పోలీస్ యంత్రాంగానికి యథేచ్ఛగా అధికారాలను కల్పిస్తూ,న్యాయ వ్యవస్థకున్న అధికారాలను కుదిస్తూ,న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఈ చట్టాల అమలుకు ప్రజలకు నష్టదాయకం అని దేశ వ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఉద్యమ కార్యాచరణను రూపొందించు కోడానికి, వెంటనే నూతన క్రిమినల్ చట్టాల అమలును నిలుపుదల చేయాలని డిమాండ్ చశారు.


**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్**

యొక్క రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599

నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్

గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: టెలిఫోన్ నం: 0522-3119593

వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscooterindia@gmail.com

ఈ ఎగ్జిట్ ఆఫర్ బహిరంగ ప్రకటన ("ఎగ్జిట్ ఆఫర్ PA") జారీ చేయబడుతూ తెలియచేయునది ఏమనగా, స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ ("కంపెనీ") BSE లిమిటెడ్ ("BSE") నుండి తనంతటతానుగా డిలిస్టింగ్‌కు సంబంధించిన 2024, ఆగస్టు 17న మొదట్లో జారీచేసిన ప్రకటనకు కొనసాగింపుగా డిలిస్టింగ్ ఆఫర్ అనంతరం కూడా ఈక్విటీ షేర్‌లు కలిగి వుండి కొనసాగించే మరియు SEBI చే ("ఎగ్జిట్ విండో") చే జూన్ 20,2024 నుండి జూన్ 19, 2026కు లేదా అటువంటి మొదట్లోని తేదీ అనుమతి పొందిన, ఈక్విటీ షేర్ (ఎగ్జిట్ ధర) ఒక్కొంటికి రూ.31.78/- యొక్క ఎగ్జిట్‌ధర వద్ద ఎక్వైరర్‌కు, వారి ఈక్విటీ షేర్‌లు ఇచ్చే కోర్కెగల మిగిలివున్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ("రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లు")కు ఇవ్వబడుతున్న ఎగ్జిట్ ఆఫర్ గురించి తెలియచేయడానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది. ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, 16-11-2024న రెసిడ్యుయల్ షేర్ హోల్డర్‌లకు పంపబడుతున్నది. ఎక్వైరర్ నుండి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం స్వీకరించిన సంబంధిత కేలండర్ నెల ముగింపు రోజు నుండి 10 పని రోజులలో ("నెలవారీ చెల్లింపు సైకిల్") నెలవారీ ప్రాతిపదికపై, వారు చెల్లింపు చేయవలసి వుంది.

కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.scootersindialimited.com వద్ద, రిజిస్ట్రార్ యొక్క వెబ్‌సైట్ www.skylinerta.com వద్ద మరియు మేనేజర్ యొక్క వెబ్‌సైట్ www.corporateprofessionals.com కు లేదా క్రింద ఇవ్వబడిన లింక్ స్కాన్ వలన దయచేసి ఎగ్జిట్ దరఖాస్తు ఫారం ("ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్")తో సహా ది ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్, అందుబాటులో పొందవలసినదిగా ఇందుమూలముగా ప్రకటించడమైనది.

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

(ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

(షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో

తేదీ : 16.11.2024

ఎక్వైరర్ తరపున మరియు కొరకు

సం/- నవీన్ కౌల్

(అధీకృత సంతకందారులు)

16-11pg6exHMNWJQE.qxdo/p:16-11pg6exHMNWJQE.qxd 1/1/02 7:26 AM Page 1



# అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాన్

## - సిఎం చంద్రబాబుకు ముద్రగడ లేఖ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడిగ్రండేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** మోసాల ముఖ్యమంత్రి అబద్ధాల చక్రవర్తి చంద్రబాబు నాయుడు అంటూ జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి ముద్రగడ పద్మనాభరెడ్డి స్వగృహంలో సీఎం చంద్రబాబుకు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో అధికార దాహం తీర్చుకోవడం కోసం సూపర్ సిక్స్ హామీల తుఫాను సృష్టించి అధికారంలోనికి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులు ఎత్తివేయడం మీలాంటి సీనియర్ రాజకీయ వేత్తకు తగునా అని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత మీ దొంగ సూపర్ సిక్స్ హామీలు గురించి తలుచుకుంటే భయమేస్తుందని సొల్లు కబుర్లు చెప్పడంలో మీకు మీరే సాటి వీటిని అమలు చేయాలంటే కోట్లాది రూపాయల నిధులు కావాలన్న సంగతి మీకు తెలియదా తెలిసే అబద్ధాలు చెప్పి ఎందుకు ఓట్లు వేయించుకున్నారు అంటూ ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. మీరిచ్చిన అబద్ధాల హామీలు అమలు అయితే పేద ప్రజల యొక్క జీవితాలు బాగుంటాయని అందరూ అనుకున్నారే వారికి ఆ ఆనందం లేకుండా అవే గుర్తుకు రాకుండా ప్రజల దృష్టి మార్చడానికి మీరు ప్రక్క చూపులు తిరుపతి ప్రసాదంపైన, రెడ్ బుక్ పైన, అరాచకం పైన తప్పుడు పోస్టింగుల పైన ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసి హామీలు గుర్తుకు రాకుండా చేయడం మీకు వెన్నతో పెట్టిన విద్య బాబు ఎప్పుడైనా తమ రాజకీయ జీవితంలో నిజం మాట్లాడారా అని లేఖలో ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అవ్వకుండా కాపాడటం, ప్రత్యేక హోదా అమలుకు కృషి చేయడం గాని, అమాయకులను జైలులో పెట్టి కొట్టించడం మంచిదే కాదు అంటూ ముద్రగడ చంద్రబాబుకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

### కార్తీక పౌర్ణమి మహా పర్వదినం సందర్భంగా పోటెత్తిన రత్నగిరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంకు శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.



దీపకాంతులతో కైలాసంలా శోభిస్తున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం

# ఇంద్రకీలాద్రిలో కోటి దీపోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి పర్వదినాన కోటిదీపోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి. సమస్తజగత్తులోని దేవీ, దేవతలకు ఆహ్వానం పలుకుతున్నట్లు కోటి దీపకాంతుల శోభతో దుర్గమ్మ ఆలయం వెలుగొందింది. కోటి దీపోత్సవంలో ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ పాల్గొని ఇఓ కెఎస్ రామారావు, పాలక మండలితో కలిసి దీప ప్రజ్వలన చేశారు. అలాగే పండితుల వేదమంత్రాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లకు పూజాదికాలు శుక్రవారం నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊం జల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ప్రత్యేక బిల్వార్చన నిర్వహించారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఓ కెఎస్ రామారావు ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు వేకువ ఝామునే అసంఖ్యాకంగా తరలివచ్చి పవిత్ర కృష్ణమ్మ నదీ జలాల్లో స్నానాలచరించి దుర్గమ్మను దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇవో అధికారులకు, సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు. దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా అన్నాభిషేకం నిర్వహిస్తామన్నారు.

# ప్రైవేటు సంస్థలకు దీటుగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలు

## - శాసనసభలో రాష్ట్ర విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 15,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఇంటర్మీడియట్ విద్యలో పలు సంస్కరణలు తెస్తున్నాం.గతంలో విద్యార్థులకు టెక్ ్స బుక్స్ కూడా ఇవ్వలేదు.నేను మంత్రి అయ్యాక తొలిసారి టెక్ట్ ్స బుక్ ్స ఇచ్చా ్చమని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు.శాసనసభలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ గత ప్రభుత్వ హాయాంలో ఇంటర్మిడియట్ కు హైస్కూల్ ప్లస్ కాలేజీలు తెచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 15వేల అడ్మిషన్లు పెరిగాయి.నారాయణ సంస్థలతో పోటీపడేలా ప్రభుత్వ కళాశాలల ను తీర్ ్చదిద్దాలని కృషిచేస్తున్నాం.ఇందుకోసం మంత్రి నారాయణన ఇన్‌పుట్ ్స అడిగాం,నిన్న ఒక వర్క్‌షాప్‌కు ఆయన ముఖ్యఅతిధిగా వచి ్చ సలహాలు,సూచలను ఇచ్చారు.రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్ళకు ర్యాంకింగ్ మెకానిజం తెచ్చి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేస్తాం,ఫలితాలపై ఎప్పటికప్పుడు సమీక్షించి తల్లిదండ్రులకు తెలియజేయాలని నిర్ణయించాం. డిసెంబర్ మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా పిటిఎం నిర్వహిస్తాం,గౌరవ శాసనస భ్యులంతా పాల్గొనాలని కోరుతున్నాం.ప్రతి సభ్యుడు ప్రభుత్వ పాఠశాలలను సందర్ ్శంచి ఫీడ్‌బ్యాక్ రిపోర్టు ఇవ్వాలని కోరుతున్నా...ఏం చేస్తే బాగుంటుందో మీరిచే ్చ సలహాల మేరకు చర్యలు తీసుకుంటాం.తగరపువలస డిగ్రీ కాలేజి కెజిబివి స్కూల్‌లో రన్ అవుతుంది.త్వరలో ప్రత్యామ్నాయం చూపిస్తాం,అప ్పటివరకు అక్కడే కొనసాగిస్తాం.సింహాచలం స్కూల్ భవనాల నిరా ్మనాన్ని ఆరునెలల్లో పూర్తిచేస్తాం. రాష్ట్రవా ్యప్తంగా 175 నియోజకవర్గాల్లో 169గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి,49నియోజకవర్గాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేవు,91నియోజక వర్గాల్లో ఒకటి,27చోట్ల రెండు,8చోట్ల 3డిగ్రీ కాలేజీలు ఉన్నాయి.భీమిలి నియోజకవర్గంలో రెండు డిగ్రీ కళాశాలలు ఉన్నాయి.భీమిలిలో అడ్మిషన్లు రేటు 73శాతం ఉండగా,తగరపు వలసలో 36శాతం మాత్రమే ఉంది.ఏపి వా ్యప ్తంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషను ్ల 50శాతం దాటడం లేదు.ఐటిఐకి మాత్రం డిమాండ్ ఉంది.ఫ్యాకల్టీ భవనాలు మీడియం కరెక్టుగా లేకపోవడమే అడి ్మషన్లు తగ్గుదలకు కారణం,డిగ్రీ కాలేజీలను ఇండస్ట్రీ సెంట్రిక్‌గా ఎలా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాలు

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత నాణ్యతతో అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఇందుకు అన్నప్రసాదం భవనంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది సేవాభావంతో సేవలందిస్తుండటంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలలో అన్నప్రసాదం స్వీకరిస్తున్నారని చెప్పారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నిరంతరాయంగా భక్తులకు ఆకలి తెలియకుండా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా తయారుచేయడంలో సిబ్బంది కీలకంగా పనిచేస్తున్నారని అభినందించారు. దాతలు కూడా భక్తుల్లో భగవంతుని చూసుకుంటూ సేవలందిస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబఅన్నప్రసాదం భవనంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అన్నప్రసాదాలు తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం సిబ్బందిని చౌదరి సన్మానించారు.

# గ్రంథాలయ వ్యవస్థలో మార్పులు తెచ్చే దిశగా ప్రస్థానం

## - గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు



జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో మంజు యనమదల రచించిన జీవన మంజూష వ్యాససంపుటిని ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**గ్రంథాలయ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా తన ప్రస్థానం మొదలుపెడతానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా నవమల్లెతీగ మాసపత్రికకామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్క ృతిక సమితి ఆధ్వర్యంలో బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంధాలయంలో సాయంత్రం 5 గంటలకు మంజు యనమదల రచించిన జీవన మంజూష వ్యాససంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగ్రంథాలయ వ్యవస్థను మూడు నెలల్లో గాడిలో పెడతానని... ప్రభుత్వ పెద్దలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన విశ్రాంత ఐఎఎస్ ఆఫీసర్, కృష్ణాజిల్లా పూర్వ కలెక్టర్, రచయిత ఎఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ సమాజాన్ని చదివిన రచయితల రచనలు ఎప్పటికీ సజీవంగా వుంటాయన్నారు. మంజు యనమదల రాసిన ఈ పుస్తకంలోని వ్యాసాలన్నీ ఆ కోవకు చెందినవేనన్నారు. అతిధులుగా హాజరైన సుప్రసిద్ధ రచయిత డా. యం. ప్రభాకర్ మాట్లాడుతూ మనిషిలో ఉన్నటువంటి మంచితనం వెలికి తీయాలంటే ఇలాంటి మంచి పుస్తకాలు ఇంకా రావాలన్నారు. మరో అతిధి గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సీతమ్మవారు 14 ఏళ్ళు వనవాసం చేస్తే మంజూష గారు 14 పుస్తకాలతో ఖికవన్నఖి వాసం చేసిన రచయిత అన్నారు. సుప్రసిద్ధ నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం పుస్తకాన్ని సమీక్షిస్తూ మంజు రాసిన చిన్న చిన్న వ్యాసాలు చలం మ్యూజింగ్స్ ను గుర్తుకు తెస్తున్నాయన్నారు. పుస్తక రచయిత్రి మంజు మాట్లాడుతూ తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ కు నూతన ఛైర్మన్ గా ఎంపికైన గోనుగుంట్ల కోటేశ్వరరావును నిర్వాహకులు, గ్రంధాలయాధికారిణి కె. రమాదేవి, కార్యదర్శి రవికుమార్, గ్రంధాలయ సిబ్బంది ఆత్మయంగా సత్కరించారు. మల్లెతీగ కలిమిశ్రీ అతిధుల్ని వేదిక మీదకు ఆహ్వానించగా కుర్రా సురేష్ బాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# ప్రాణదానట్రస్ట్‌కు రూ.50లక్షలు విరాళం



**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు ఓ దాత శుక్రవారం ఉదయం 50లక్షలు రూపాయలు విరాళంగా అందించారు. ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి దాత బెంగుళూరుకు చెందిన బిఎంకె నగేశ్ ఈ 50లక్షల రూపాయలు చెక్కును టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుడు జి,భానుప్రకాష్‌రెడ్డితో కలసి అందజేశారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. రాజధానిలో పలు సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకోనుంది. మంత్రులు పయ్యావుల కేశవ్, నారాయణ, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, టీజీ భరత్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు గతంలో రాజధాని ప్రాంతంలో భూ కేటాయింపులు చేసిన సంస్థల ప్రస్తుత పరిస్థితిపై పరిశీలన చేయనున్నారు. కొత్తగా వచ్చే సంస్థలకు చేయాల్సిన కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురావడంపై కమిటీ చర్చించనుంది. గతంలో 120 పైగా సంస్థలకు చంద్రబాబు ప్రభుత్వం భూ కేటాయింపులు చేసింది. ప్రస్తుతం రాజధానిలో మళ్లీ భవనాలు నిర్మాణాన్ని పునః ప్రారంభిస్తామని 115 కు పైగా సంస్థలు ప్రభుత్వాన్ని సంప్రదించాయి. రాజధాని నిర్మాణ అంచనా వ్యయం రూ. 50 వేల కోట్లు కాగా ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15 వేల కోట్లు రుణాల రూపంలో మంజూరయ్యాయి. హడ్కో రూ. 12 వేల కోట్ల రుణానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థల నుంచి రుణాలు, బాండ్ల ద్వారా మరో రూ. 23 వేల కోట్లు సమీకరించనున్నారు.

# ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నాపత్రం, తుది ఆన్సర్ కీ రికార్డులివ్వండి : హైకోర్టు ఆదేశం

**విజయవాడ.నవంబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోస్టుల భర్తీకి సంబంధించి హైకోర్టులో మరో పిటీషన్ దాఖలైంది. ఈ పోస్టుల భర్తీకి సంబంధించి నిర్వహించిన ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నపత్రం, దీని తుది ఆన్సర్‌ కీకి సంబంధించిన రికార్డులను తమ ముందు ఉంచాలని పోలీసు నియామక బోర్డును రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. తుదపరి విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. న్యాయమూర్తులు జస్టిస్ జి నరేందర్, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం (గురువారం) నవంబరు 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది మొత్తం 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలవగా.. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 4,58,219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి 5న ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95,209 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు పోలీసు నియామక బోర్డు వెల్లడించింది. ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులంతా ఫిజికల్ టెస్టుల కోసం సన్నద్ధమవుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఈవెంట్స్ షెడ్యూల్ వెలువడలేదు. తాజాగా ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలను చేపట్టాలని కూటమి సర్కార్ అధికారులను ఆదేశించింది. త్వరలోనే ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాతపరీక్ష ప్రశ్నపత్రంలో 7 ప్రశ్నలకు సరైన సమాధానాలను బోర్డు నిర్ణయించలేదని, దీంతో తాము దేహదారుఢ్య పరీక్షకు అనర్హుల య్యామంటూ అభ్యర్థులు సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ దాఖలు చేశారు.

# కైలాసనాధుని చెంత కార్తీక దీపాల శోభ



**శ్రీకాళహస్తి నవంబర్ 15 ప్రభాతవార్త** దక్షిణకైలాసం కార్తీక దీపపు శోభతో అలరించింది. ఆధ్యాత్మిక క్షేత్రం హరహర నామస్మరణలతో మార్మోగింది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శివాలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి. ఈ కార్తీకపౌర్ణమి అత్యంత విశిష్టమైందని పండితులు పేర్కొనడంతో శివాలయాలకు భక్తజనం పోటెత్తారు. వాయులింగేశ్వరుని దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి భక్తజనం తరలివచ్చారు. అటు విఐపిలు, ఇటు భక్తజనాలతో శ్రీకాళహస్తీశ్వరాలయం కళకళలాడింది. స్థానిక భక్తజనం ప్రధాన ఆలయానికి కన్నా ఉప ఆలయాలే మిన్న అన్నట్లు సమీపంలోని శివాలయాలకు తరలివెళ్ళడంతో దక్షిణకైలాస పర్వతశ్రేణుల్లోని శివాలయాలు భక్తజన సందడిగా మారాయి. శ్రీకాళహస్తి క్షేత్రానికి శిరస్సు భాగంగా పేర్కొనే వేయిలింగాల కోన భక్తజనంతో కళకళలాడింది. స్థానిక భక్తజనం అత్యధిక సంఖ్యలో సహస్రలింగేశ్వరుని ఆలయానికి తరలివెళ్ళారు. ఇక్కడ ప్రకృతి సౌందర్యంతో సహజసిద్ధంగా వున్న కోనలో భక్తజనం హరహరా.. శంభోశంకరా.. అంటూ పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం సహస్రలింగేశ్వరుని సన్నిధిలో మహిళా భక్తులు కఠోర ఉపవాసదీక్షలతో కార్తీక దీపాలు వెలిగించి విశిష్టపూజలను నిర్వహించుకున్నారు. సహస్రలింగేశ్వరుని వద్ద భక్తులు విశిష్ట పూజలు జరుపుకొని మొక్కులు చెల్లించారు. సహస్ర లింగేశ్వరునికి శుక్రవారం సాయంత్రం విశిష్ట అభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వ హించారు. వందలాదిగా భక్తజనం తరలిరావడంతో వేయిలింగాల కోన భక్తజన సందడితో కార్తీక శోభతో వెలిగింది. కాగా పట్టణంలోని శ్రీచక్రేశ్వరస్వామి ఆలయం, శ్రీసంపతీశ్వరాలయం పట్టణ సమీపంలోని అర్ధనారీశ్వరాలయం, వేడాంలో వెలసిన శ్రీదక్షిణాకాళికామాత ఆలయం, ఈ కొండల్లో వెలసిన భరద్వాజేశ్వరాలయం, భైరవకోన, మూకేశ్వరాలయం, హరహర కోన తదితర ముక్కంటీశుని సన్నిదిలో వెలసియున్న తీర్థాల్లో భక్తజనం కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. విశిష్ట మైన కార్తీక పౌర్ణమిని పురస్క రించుకొని ఆయా తీర్థాల్లో పుణ్య స్నానాలు ఆచరించి శాస్త్రీయ, సాంప్రదాయపద్దతుల్లో దీపాలు వెలిగించి తీర్థాల్లో హరహర శంభోశంకరా అంటూ వదిలిపెట్టారు. అలాగే శుక్రవారం సాయంత్రం వందలాదిగా మహిళా భక్తులు తరలి వెళ్ళి అంజూరుమండపం వద్దనున్న రామాపురం రిజర్వాయర్‌లో కార్తీకదీపాలను శాస్త్రోక్తంగా వదిలిపెట్టారు. స్థానిక కన్యకాపరమేశ్వరాలయం ఆధ్వర్యంలో గిరిప్రదిక్షణకు వెళ్ళిన మహిళలు అంజూరు మండపం వద్ద కార్తీకదీపాలకు పూజలు నిర్వహించి తమ ముత్తైదుతనాన్ని కాపాడాలంటూ మహాదేవునికి విశేష పూజలు జరిపి పవిత్ర గంగాజలాల్లో సాంప్రదాయ పద్దతుల్లో గీతాలను ఆలపిస్తూ కార్తీకదీపాలను వదిలిపెట్టారు. కాగా పట్టణానికి చెందిన అనేక మంది మహిళలు శుక్రవారం సాయంత్రం స ్వర్ణముఖి నదిలో శాస్త్రోక్తంగా కార్తీకదీపాలను వదిలిపెట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు స్వర్ణముఖి నదిలోకి వరదప్రవాహం రావడంతో స్థానిక మహిళలు స్వర్ణముఖి నది పవిత్రజలాల్లో

పుణ్యస్నానాలు ఆచరించి కార్తీకదీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. కైలాసనాధుని చెంత కార్తీకదీప శోభతో కొత్త వెలుగులు విరజిమ్మాయి.

# వైద్య కళాశాల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించిన గత ప్రభుత్వం : మంత్రి సత్తికుమార్ యాదవ్

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** వైద్య కళాశాల్లో సకాలంలో నిర్మించలేక పేద విద్యార్థులకు గత ప్రభుత్వం వైద్య విద్యను దూరం చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండల్‌లో తెలిపారు.శుక్రవారం శాసనమండలి ఛైర్మన్ రాజు అధ్యక్షతన జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భాగంగా టిడిపి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు.కేంద్రప్రభుత్వం రాస్ర్టానికి 17వైద్య కళాశాలలో మంజూరు చేస్తే కేవలం ఐదు కళాశాల మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం 18నెలల కాలంలో మంగళగిరి దగ్గర ఎయిమ్స్ కళాశాలను నిర్మించి కొనసాగిస్తున ్న సంగతులు గుర్తుచేశారు.ఐదు సంవత ్సరాల కాలంలో కొన్ని కాలేజీలకు 0శాతం నిధులు వెచ్చించలేకపోవడం గత పాలకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వం ఆర్థికంగా రాష్ర్టాన్ని దెబ్బతీయడమే కాక విద ్యఆరోగ్య పరిస్థితులు కూడా నాశనం చేసిందని తెలిపారు.దీంతో వైకాపా మండల సభ్యులు ఛైర్మన్ అదుపు చేసేప్రయత ్నం చేశారు.ఈ సందర్భంగా ప్రతిపక్షనేత బొత ్స సత్యనారాయణ మాట ్లాడుతూ ప్రశ్నిస్తే గత ప్రభుత్వంపై విమర్శలుచేయడం సభా సాంప్రదాయం కాదని సూచించారు.ఏపి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మెడికల్ కాలేజీలక అనుమతులు తెచ్చిన ఘనత వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కే ఆ ఘనత దక్కుతుందని మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సభ్యులు తెలిపారు.సభ ప్రారంభమైన రోజునుంచి మాజీ ముఖ్యమంత్రి పై విమర్శలు చేయడమే పనిగా అధికార పార్టీ మంత్రులు,ఎమె ్మల్సీలు ప్రయత ్నం చేస్తున్నారన్నారు.

# నూతన పరిశ్రమ 'నిడెక్ ఇండియా' ఉత్పత్తుల ప్రారంభం

## శ్రీసిటీలో మరింత బలోపేతమైన ఎసిల తయారీ పర్యావరణ వ్యవస్థ

**సత్యవేడు, నవంబరు 15 ప్రభాతవార్త:** ఎలక్ట్రిక్ మోటార్లు తయారు చేసే జపాన్‌కు చెందిన ప్రముఖ నిడెక్ కార్పొరేషన్ అనుబంధ సంస్థ నిడెక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ శుక్రవారం శ్రీసిటీలో తన నూతన పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించింది. భారతదేశ ఎయిర్ కండీషనర్(ఏసీ) తయారీ రంగంలో ఇదో ప్రధాన మైలురాయి కాగా, పరిశ్రమ ఆవరణలో లాంఛనంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సులేట్ జనరల్ టకాహషి మునియోతో, నిడెక్ ఛైర్మన్ హిరోషి కోబె, నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా, తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్రసన్నారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీసిటి డొమెస్టిక్ టారిఫ్ జోన్‌లో ఏర్పాటైన ఈ ప్లాంటులో 2025 జనవరి నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తులు ప్రారంభం కానుంది. సుమారు రూ.50 కోట్లు పెట్టుబడితో 6 మిలియన్ మోటార్ల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్లాంటులో 200 మందికి ఉద్యోగాలు దక్కాయి. డైకిన్, వోల్టాస్, అంబర్, హావెల్స్‌తో సహా ప్రధాన ఏసీ పరిశ్రమలకు కంపెనీ ఉత్పత్తులను సరఫరా చేయనుందంటూ నిడెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెయిజీ ఒషిమా తెలిపారు. తమ కొత్త ప్లాంటు కోసం శ్రీసిటీని ఎంచుకున్నందుకు నిడెక్ ఇండియాను టకాహషి మునియోతో అభినందించారు. భారతదేశపు ప్రధాన వ్యాపార కేంద్రాల్లో ఒకటిగా, ముఖ్యంగా జపాన్ పెట్టుబడులకు అనువైన సురక్షిత ప్రాంతంగా ఆయన శ్రీసిటీని ప్రశంసించారు. నిడెక్ పరిశ్రమ రాక ఇక్కడ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీసిటీ ప్రస్తుతం ఎయిర్ కండిషనింగ్ తయారీ కేంద్రంగా మారడంతో పాటు వివిధ తయారీ రంగాలకు చెందిన 220 ప్రముఖ సంస్థలకు నిలయంగా నిలిచిందన్నారు. ఆవిష్కరణకు ప్రోత్సాహం రూపంలో ఇక్కడ కంపెనీలు మరింత ప్రయోజనం పొందుతాయని తెలిపారు.

### రాష్ట్ర చరిత్రలో 17వైద్య కళాశాలలకు శ్రీకారం చుట్టిన ఘనత వైకాపాదే

--ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్

**సచివాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వం 17కొత్త మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది.ఆ ఘనత వైసీపి కేనని ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తెలిపారు.శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాహాయంలోనే 5మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయి.ఈ ఏడాదిలో మరో 5కాలేజీలు ప్రారంభం కావాలి ్స ఉండగా ప్రభుత్వం మారింది.ప్రస్తుత ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీల విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.సభలో దీనిపై ప్రశ్నిస్తే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మా సభ్యులను తూలనాడారు.మెడికల్ కాలేజీల విషయంలో పిపిపి విధానం అమలు చేయాలని చూస్తున్నారు.

# ఇపిఎస్ 95పింఛనర్ల విషయంలో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నది

## - వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఈపీఎస్ 95పింఛనర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. 2022 నవంబర్‌లో నిశిఠీ 95 పింఛనర్ల ప్రయోజనాలపై వారికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని తెలిపారు. కానీ నాటి నుంచి అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వేలాది కుటుంబాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అంశంపై జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, మనుసుఖ్ మాండవీయలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారికి శుక్రవారం ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి లేఖ రాశారు. పింఛన్‌దార్లకు పడుతున్న ఇబ్బందులకు కేంద్ర మంత్రుల దృష్టికి ఈ లేఖ ద్వారా ఆమె తీసుకు వెళ్లారు.

# నాటుబాంబు దాడి కేసులో నిందితుడు అరెస్ట్

**సూళ్లూరుపేట, నవంబర్ 15 ప్రభాతవార్త :** సూళ్లూరుపేట సర్కిల్ పరిధిలోని తడ పోలీసుస్టేషన్ పరిసరాల్లోని స్మార్ట్‌సిటీ హోటల్ వెనుక ఓ ఇంట్లో దాక్కొని ఉన్న ముఠాను పట్టుకోవడానికి వచ్చిన తమిళనాడు పోలీసులపై నాటుబాంబు విసిరి తప్పించుకుని పోయిన వర్గీస్ జోసఫ్ అనే నిందితుడిని శుక్రవారం తడ పోలీసులు పట్టుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలతో నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో స్థానిక సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండప్పనాయుడు, సిబ్బంది సహకారంతో నిందితుడు వర్గీస్ జోసఫ్ తడ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు సమాచారం తెలుసుకొని తడ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ చెన్నైకి సమీపంలోని మాదవరం ప్రాంతానికి చెందిన జోసఫ్ చెన్నైలోని పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

16-11Pg5.qxd:16-11Pg5.qxd 1/1/02 6:10 AM Page 1



# 80 గంటలు పని చేస్తేనే 'డోజ్'లో జాబ్



## అటువంటి వారికే అవకాశమన్న ట్రంప్ అధికారులు

## దరఖాస్తులను స్వయంగా పరిశీలించనున్న ఎలాన్‌మస్క్, రామస్వామి

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలకు కీలక బాధ్యతలు అప్పగించారు. వీరిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డిఓజిఇ) సంయుక్త సారథులుగా నియమించిన విషయం తెలిసిందే. కాగా ఈ శాఖ సోషల్ మీడియా ఎక్స్‌లో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. మస్క్, వివేక్ కోసం వారానికి 80 గంటలు పనిచేసేవారు, హై ఐక్యూతో పనిచేసేవారు ఈ శాఖకు కావాలని సంబంధిత వర్గాలు అభ్యర్థించాయి. డోజ్ కోసం పని చేయాలనుకునేవారు ఈ శాఖకు కావాలని సంబంధిత వర్గాలు అభ్యర్థించాయి. డోజ్ కోసం పని చేయాలనుకునేవారు ఎక్స్‌లోని తమ అధికారిక ఖాతాకు దరఖాస్తులు పంపించాలని కోరాయి. అయితే ఎక్స్ ప్రీమియం అకౌంట్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వారు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని, ఎంపిక చేసిన 1 శాతం దరఖాస్తులను ఎలాన్ మస్క్, వివేక్ పరిశీలిస్తారని వెల్లడించారు. అంతేకాకుండా పార్ట్‌టైమ్ ఐడియాలు ఇచ్చేవారు తమకు అవసరం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో పని చేయాలనుకునేవారు తమ రెజ్యూమోలను ఎక్స్‌లో డైరెక్ట్ మెసేజ్ ద్వారా పంపాలని కోరారు. కాగా ఈ వారం ప్రారంభంలో రూపొందించిన ఈ ఖాతా ఇప్పటికే 1.2 మిలియన్ల మంది ఫాలోవర్లను సంపాదించుకుంది.

ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందని.. ప్రభుత్వ వ్యవస్థల్లో సమూల మార్పులే లక్ష్యంగా 'డోజ్' ప్రాజెక్టు రూపొందించామని అధికారులు పేర్కొన్నారు. ఈ శాఖను సమర్థంగా ముందుకు తీసుకువెళ్లి ప్రభుత్వ వ్యవస్థల్లో మస్క్, వివేక్ మార్పులు తెస్తారని తాను ఆశిస్తున్నట్లుగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. యేటా ప్రభుత్వం ఖర్చు పెడుతున్న 6.5 ట్రిలియన్ డాలర్లలో దుబారా, అవినీతిని అరికడతామన్నారు. ఫెడరల్ సంస్థలను పునర్నిర్మించి మస్క్, వివేక్ తన పాలనకు మార్గం సిద్ధం చేస్తారని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. 'సేవ్ అమెరికా' ఉద్యమానికి ఈ మార్పులు తప్పనిసరి అని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో వృథా ఖర్చులకు కత్తెర వేయాలని వారిరువుని ఆదేశించారు. గతంలో ఓ కార్యక్రమంలో ఎలాన్ మస్క్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తున్నదని దుయ్యబట్టారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వస్తే దాదాపు రూ.168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. దీని కోసం ట్రంప్ ప్రభుత్వం సమర్థత విభాగం కృషి చేస్తుందని మస్క్ పేర్కొన్నారు.



## గిరిజన నేత బిర్సాముండాకు నివాళులర్పించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, నవంబరు 15:** గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సా ముండా జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనకు ఘన నివాళి అర్పించారు. పార్లమెంటు కాంప్లెక్స్‌లోని శక్తిప్రేరణస్థల్ వద్ద ఉన్న బిర్సా ముండా విగ్రహం వద్ద రాష్ట్రపతి ముర్ము నివాళులు అర్పించారు. ఈరోజును దేశవ్యాప్తంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నారు. రాష్ట్రపతితోపాటు ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్; లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్‌లు కూడా ఈ నివాళిఅర్పించిన వారిలో ఉన్నారు. రాష్ట్రపతి అక్కడినుంచి వెళ్లినవెంటనే ఉపాధ్యక్షుడు ధంకర్; స్పీకర్ ఓం బిర్లాలు గిరిజనవాయిద్యాలతో కొంతసేపు వారితో కలిసి వాయిద్యాలను మోగించారు. 2021 నుంచి బిర్సా ముండగా జయంతిని దేశవ్యాప్తంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా నిర్వహిస్తున్నారు. దేశ అభ్యున్నతికోసం త్యాగాలు చేసిన గిరిజన హీరోల సంస్మరణార్థం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. మాతృభూమి పరిరక్షణకు బిర్సా ముండా ప్రాణత్యాగంచేసారని అన్నారు. అదేవిధంగా గవర్నర్ సంతోష్‌కుమార్ గాంగ్వార్ గిరిజన నేతకు పూలమాలలతో నివాళులర్పించారు. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ మాట్లాడుతూ ఈరోజు జార్ఖండ్‌ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అని గిరిజన దిగ్గజ నేత సాహసోపేతమైన పోరాటంతోనే రాష్ట్రం వచ్చిందని, ఇదేరోజు జార్ఖండ్ రాష్ట్రం ఆవిర్భవించడం కూడా జరిగిందని అందుకే ఈరోజు జార్ఖండ్ ప్రజలకు ఎంతోముఖ్యమైన రోజు అని బిర్సా ముండాకు ఆయన ప్రత్యేక నివాళులు అర్పించారు.



## హోంమంత్రి అమిత్‌షా హెలికాప్టర్ తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, నవంబరు 15:** కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బ్యాగేజిని కూడా ఎన్నికల అధికారులు తనిఖీలుచేసారు. మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారానికి వెళుతుండగా ఆయన కాన్వాయ్‌ణు నిలిపివేసి లగేజ్ తనిఖీచేసారు. అత్యంత ఉన్నతస్థాయి నాయకులయినా సరే ఎన్నికల సంఘం పరిశీలిస్తుందని సిఇసి స్పష్టంచేసినట్లుగానే ఎన్నికల అధికారులు తమ తనిఖీలు ముమ్మరంచేసారు. తన సోషల్‌మీడియా వెబ్‌సైట్ ఎక్స్‌లో అమిత్‌షా పోలింగ్ అధికారులు తన బ్యాగేజిని తనిఖీచేస్తున్న ఫోటోలను పోస్టుచేసారు. హింగోలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వస్తున్న సందర్భంగా ఈ తనిఖీలు జరిగాయి. అంతేకాకుండా షా తనపోస్టులో ఎన్నికల ప్రచారం సందర్భంగా హింగోలి అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో నా హెలికాప్టర్‌ను ఎన్నికల సంఘం అధికారులు తనిఖీలుచేసారని బిజెపి నిరంతరం నిష్పాక్షిక ఎన్నికలనే విశ్వసిస్తుందని, ఆరోగ్యకరమైన ఎన్నికల వ్యవస్థ ఉండాలని ఎన్నికల సంఘం రూపొందించిననిబంధనలు ఖచ్చితంగా అమలుకావాలని ఆయన తన పోస్టులో వివరించారు. కేంద్రప్రజాప్రతినిధులు అయినా సరే మనమంతా ఎన్నికల విధులను నిష్పాక్షికంగా నిర్వర్తించేందుకు వీలుగా వారందరికీ సహకరించాల్సిందేనని అదే పటిష్టమైన ప్రజా స్వామ్య వ్యవస్థకు నిదర్శనంగా నిలుస్తుందని అమిత్‌షా తన పోస్టులో వివరించారు.

# టీకాలను వద్దనే కెన్నడీ జూనియర్‌కు ఆరోగ్యశాఖ

## డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

**వాషింగ్టన్, నవంబరు 15:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. తన కార్యవర్గ కూర్పుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన రిపబ్లికన్ నేత.. కీలక పదవుల నియామకానికి భారీ కసరత్తులు చేస్తున్నారు. ఇప్పటికే తన విజయంలో ప్రముఖ పాత్ర పోషించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఇండో అమెరికన్ వివేక్ రామ స్వామికి కీలక బాధ్యతలు అప్పగించిన విషయం విదితమే. తాజాగా అమెరికా తదుపరి ఆరోగ్యమంత్రిగా మాజీ డెమోక్రటిక్ నేత రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్‌ను నామినేట్ చేశారు. ఈ మేరకు తాజాగా తన నిర్ణయాన్ని ప్రకటించారు. 'ఆరోగ్యం, మానవ సేవల మంత్రిత్వ శాఖ అధిపతిగా రాబర్ట్ ఎఫ్ కెన్నడీ జూనియర్ పేరు ప్రకటించడం ఆనందంగా ఉంది. శాస్త్రీయ పరిశోధనల్లో ప్రమాణాలను పెంచి, ఆరోగ్య విభాగాల్లో




ఆయన పారదర్శకత తీసుకొస్తారని విశ్వసిస్తున్నా. దీర్ఘకాల వ్యాధుల వ్యాప్తిని అరికట్టి అమెరికాను మళ్లీ ఆరోగ్యకర దేశంగా మార్చేస్తారని నమ్మకంగా ఉన్నా' అని ట్రంప్ తన 'ట్రూత్' పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ నామినేషన్‌ను యుఎస్ సెనేట్ ఆమోదించాల్సి ఉంటుంది. అమెరికాలోని ప్రముఖ రాజకీయ కుటుంబ వారసుడిగా, లాయర్‌గా జూనియర్ కెన్నడీ సుపరిచితం. మాజీ అటార్నీ జనరల్ రాబర్ట్ ఎఫ్ కెన్నడీ కుమారుడే ఈ జూనియర్ కెన్నడీ. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీకి దగ్గరి బంధువు.

గతంలో వ్యాక్సిన్లకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రచారం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి గత యేడాది జరిగిన డెమోక్రటిక్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో జో బైడెన్‌కు పోటీగా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం బరిలోకి దిగారు. ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు. అనంతరం డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ప్రకటిస్తూ పోటీ నుంచి వైదొలిగారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరలో రిపబ్లికన్ నేతతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొని ఆయన విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈక్రమంలోనే కాబోయే అధ్యక్షుడు ట్రంప్ తన కార్యవర్గంలో చోటు కల్పించారు.

# సాంకేతిక లోపంతో మోడీ విమానం నిలిపివేత

## క్లియరెన్స్ రాక రాహుల్‌గాంధీ హెలికాప్టర్‌కూ బ్రేక్



**న్యూఢిల్లీ, నవంబరు 15:** ప్రధాని నరేంద్రమోడీ ప్రయాణిస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ సాంకేతిక లోపం ఎదుర్కొనడంతో కొంతసేపు పర్యటనకు అంతరాయం కలిగింది. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో శుక్రవారం మధ్యాహ్నం మోడీ ప్రయాణిస్తున్న విమానం సాంకేతికసమస్యలు ఎదుర్కొంది. అందువల్ల వెంటనే ఎయిర్‌పోర్టులోనే నిలిపివేసి లోపాన్ని సరిచేసేంతవరకూ మరో విమానాన్ని దేవ్‌ఘర్‌కు పంపించారు. దేశరాజధానికి తిరిగి వచ్చేందుకు వీలుగా వెంటనే ఎయిర్‌ఫోర్స్ అధికారులు మరో విమానం పంపించారు. ప్రధాని జార్ఖండ్‌లో రెండుర్యాలీల్లో పాల్గొన్నారు. గిరిజన మహానేత బిర్సా ముండా వర్ధంతి సందర్భంగా జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌ను అక్కడ జరుపుకుంటారు. రెండో విడత పోలింగ్‌కూడా సమీపిస్తుండటంతో మోడీ ఈ రెండుర్యాలీల్లోను పాల్గొన్నారు. దేవ్‌ఘర్‌కు 80 కిలోమీటర్ల దూరంలోనే జార్ఖండ్‌లోని గొడ్డాలో కూడా రాహుల్‌గాంధీ హెలికాప్టర్ 45 నిమిషాలపాటు నిలిచిపోయింది. ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో అక్కడే నిలిచిపోయింది. కేవలం కావాలని కుట్రపూరి తంగానే మా నాయకుడి ప్రచారాన్ని నిలిపివేసారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. పిఎం మోడీ సభ జరిగిన తర్వాతనే ఇవ్వాలన్న కుట్ర తోనే క్లియరెన్స్ ఇవ్వలేదన్నారు. 45 నిమిషాల తర్వాత హెలికాప్టర్‌ను అనుమతించారు. ప్రధాని మోడీ కూడా తన ర్యాలీల్లో కాంగ్రెస్ పార్టీనే లక్ష్యంగాచేసుకుని విమర్శల దాడిచేసారు. యువరాజు అంటూ రాహుల్‌ను సంభోదిస్తూ రిజర్వేషన్ల రద్దుకు కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ ఒబిసి కులాల రిజర్వేషన్లను తొలగించి వారిని మరింతగా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్నారు. అలాంటి కుట్రలన్నింటినీ తిప్పికొడతామని చెప్పారు. జార్ఖండ్ ముక్తిమోర్చా రాష్ట్రంలో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని, వారిని శాశ్వత నివాసులుగా హోదా ఇస్తూరాజకీయ లబ్ధి పొందుతున్నదన్నారు. ఇదే ఆరోపణలు మరి కొందరు బిజెపి నేతలు కూడా చేసారు. హోం మంత్రి అమిత్‌షా సైతం ఇదే ఆరోపణ చేసారు. రాహుల్‌గాంధీ మాత్రం గొడ్డా జిల్లాలో జరిగిన ర్యాలీల్లో దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అప్పుడే అధికార బిజెపిలో వణుకు ప్రారంభం అవుతుందన్నారు. కులగణన ఖచ్చితంగా జరిగితీరాలని, 50శాతం రిజర్వేషన్ల పరిమితులు ఎత్తివేయాలని, ఆయన అన్నారు. అయితే ప్రధాని మాత్రం ఆయన ఏం చేయాలనుకుంటే అది చేసేస్తారని ఎద్దేవా చేసారు.



## గుజరాత్ తీరంలో 700 కిలోల మెథ్ స్వాధీనం

### బహిరంగ మార్కెట్‌లో రూ.1700 కోట్ల విలువ

### ఎనిమిది మంది ఇరాన్ దేశస్తుల అరెస్టు

**అహ్మదాబాద్, నవంబరు 15:** గుజరాత్ తీరంలో ఒక రిజిస్టరుకాని నౌకనుంచి నార్కోటిక్స్ అధికారులు జరిపిన ఆకస్మిక దాడుల్లో సుమారు 1700 కోట్ల విలువైన మెథంఫెటమైన్ మత్తు మందును స్వాధీనంచేసుకున్నారు. భారత ప్రాదేశిక జలాల్లోకి వచ్చిన ఈ రిజిస్టరుకాని నౌక నుంచి 700 కిలోల మెథంఫెటమైన్‌ను పట్టుకున్నట్లు నార్కోటిక్స్ అధికారులు తెలిపారు. గుజరాత్‌పోలీసులు, భారత నౌకాదళం, నార్కోటిక్స్ సంయుక్త ఆపరేషన్‌లో ఇంత భారీ మొత్తం పట్టుబడటం ఇదే మొదటిసారి. మెథ్‌తోపాటు ఎనిమిది మంది విదేశీయులు కూడా పట్టుబడ్డారు. వారివద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు కూడా లేకపోవడంతో వారిని అరెస్టుచేసారు. వారంతా ఇరాన్ దేశస్తులని నేవీ అధికారులు తెలిపారు. నార్కోటిక్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆపరేషన్స్ గ్యానేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ స్పష్టమైన సమాచారం తమకు అందిందని, అన్‌రిజిస్టర్డు నౌకలో భారీ మొత్తం డ్రగ్స్ వెళుతున్నట్లు తేలిందని, ఎలాంటి రిజిస్ట్రేషన్‌లేకుండా భారత జలాల్లోకి ప్రవేశిస్తున్నట్లు కూడా గుర్తించి వెంటనే మాటువేసి పట్టుకున్నట్లు తెలిపారు. సాగర్‌మంథన్ కోడ్‌నేమ్‌తో నిఘా వేగుల సమాచారంతో భారత జలాల్లోకి వస్తున్నట్లు గుర్తించామని, మారిటైమ్ పెట్రోలింగ్ నౌకలను వెంటనే అప్రమత్తంచేసి ఆప్రాంతానికి వెళ్లి నౌకను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలోనే సాగర్‌మంథన్ ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఎన్సీబీ అధ్వర్యంలో ఎన్సీబీ కేంద్ర కార్యాలయం అధికారులు, నౌకాదళం నిఘా విభాగం, ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఎటిఎస్‌లు సంయుక్తంగా సముద్ర జలాల్లో యాంటి ఆపరేషన్లు చేపట్టిన సంగతి తెలిసిందే. మత్తు ఉత్పత్తుల అక్రమ రవాణాతోపాటు సముద్రమార్గంలో దేశభద్రతకు ముప్పు పొంచి ఉండే ప్రమాద ఘంటికలు ఎదురవుతుండటంతో ఈ సాగర్ మంథన్ ప్రారంభించారు. ఇండియన్ కోస్ట్‌గార్డ్ సహకారంతో ఇప్పటివరకూ ఎన్సీబీ 3400 కిలోల నార్కోటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంది. ఇప్పటివరకూ భారత్‌లో 11 ఇరాన్‌దేశవస్తులు, 14 మంది పాకిస్థానీయులను అధికారులు అరెస్టు చేసారు. మొత్తం అందరూ ఇపుడు జైలులో ఉన్నారు. వీరిపై విచారణ జరగాల్సి ఉంది. దేశంనుంచి నిషేధిత డ్రగ్స్‌ను నిర్మూలించేందుకుగాను కేంద్రం ఇటీవలే ఎన్సీబీకి 111 పోస్టులు అదనంగా మబంజూరు చేసింది. వాటిలో ఐదుగురు ఎస్పీ స్థాయి అధికారులుంటారు. ప్రస్తుతం ఉన్న 425 పోస్టులకు అదనంగా ఈ 111 పోస్టులు కొత్తగా మంజూరు చేసింది.

# వచ్చే ఐదేళ్లలో భారత్ ఆర్థికవృద్ధి 7.7%

## క్రిసిల్ రేటింగ్స్ అంచనా

**న్యూఢిల్లీ, నవంబరు 15:** భారత ఆర్థికవ్యవస్థ రానున్న ఐదేళ్లకాలంలో 6.7శాతం వృద్ధిని నమోదుచేస్తుందని ఆర్థిక వ్యవస్థల రేటింగ్ సంస్థ క్రిసిల్ వెల్లడించింది. 2025 నుంచి 2031 మధ్యకాలంలో ఏడు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను టచ్‌చేస్తుందని సంస్థ వెల్లడించింది. కరోనా ముందున్న దశాబ్దం నాటి ఆర్థిక వ్యవస్థల వృద్ధిని తాకుతుందని, అంటే 6.6శాతంగా నమోదవుతుందని వెల్లడించింది. భారత జిడిపి కూడా 6.8శాతంగా ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో నమోదు కావచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ వడ్డీరేట్లు, కఠినమైన రుణ పరపతి నిబంధనలు కారణంగా అర్బన్ డిమాండ్‌పై కొంత ప్రభావం చూపిస్తుందనిక్రిసిల్ అంచనా వేసింది. రిటైల్‌ద్రవ్యోల్బణం కూడా 4.5శాతంగా ఉంటుంది. అంతకుముందు ఏడాది నమోదయిన 5.4శాతంనుంచి కొంతమేర తగ్గి 4.5శాతంగా రావచ్చని అంటే ఆర్బీఐ అంచనాలకు అటూ ఇటూగా నమోదవుతుందని క్రిసిల్ వెల్లడించింది. అయితే వాతావరణ పరిస్థితులు, భౌగోళిక అనిశ్చిత వాతావరణం ఆర్థికవృద్ధి, ద్రవ్యోల్బణ అంచనాలకు కీలకం అవుతాయని కూడా క్రిసిల్ వెల్లడించింది. ఖరీఫ్ నాట్లు ఈసారి ఆయకట్టు భారీగాపెరిగింది. అకాల వర్షాలు కూడా ఇందుకు దోహదం చేసాయి. ఇక రానున్న కాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితి ఆహారద్రవ్యోల్బణానికికొంత సమస్యను తెస్తుందని, అంతేకాకుండా వ్యవసాయ రాబడులకు కొంతమేర విఘాతం కలుగవచ్చని కూడా క్రిసిల్ ఆర్థికవేత్తలు వెల్లడించారు. ఇక భౌగోళిక ఉద్రిక్తతలు మరికొంత పెరిగాయంటే సరఫరా వ్యవస్థలపై ప్రభావం పడుతుందని, వాణిజ్యం దెబ్బతింటుందని, చమురుధరలు పెరుగుతాయని, ద్రవ్యోల్బణం మరింతపెరిగే ప్రమాదం లేకపోలేదని వెల్లడించింది. దీనివల్ల ఉత్పత్తి వ్యయాలు కూడా పెరిగే అవకాశం లేకపోలేదు. భారత కరెంటు




ఖాతాలోటు కూడా ఇప్పటివరకూ రక్షణాత్మక స్థితిలోనే ఉంది. సేవల ఎగుమతులు, ఆరోగ్యకరమైన జమల రాక పెరుగుతుండటంతో జిడిపిలో ఒకటిశాతం పెరిగే అవకాశం ఉంటుందని అంచనావేసింది. 2024-25 సంవత్సరంలో గత ఏడాది నమోదయిన 0.7శాతంకంటే పెరిగి ఒకటిశాతానికి చేరు తుందని వెల్లడించింది. ఇక వాణిజ్యమంత్రిత్వ శాఖ ఎగుమతుల డేటాను విడుదలచేసింది. వాణిజ్య ఎగుమతులు 17.25శాతంపెరిగి 39.20 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. అదే గత ఏడాది అక్టోబరునెలలో 33.43 బిలియన్ డాలర్లతోపోలిస్తే కొంతమేర పెరిగాయి. ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి ఇంజినీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, సేంద్రీయ,రసాయనాలు టెక్స్‌టైల్స్ వంటి వాటిలో వృద్ధినమోదయింది. దీనితో భారత్‌లోని ఉత్పత్తిరంగానికి మరింతగా వెన్నుదన్ను లభించినట్లయింది. ఇక భారత్ అక్టోబరు నెల మొత్తం ఎగుమతులను పరిశీలిస్తే 73.21 బిలియన్‌డాలర్లుగా ఉంది. 19.08శాతంగా వృద్ధి ఉంది. మొత్తం దిగుమతులు అంటే వాణిజ్య దిగుమతులు, సేవలరంగం దిగుమతులు చూస్తే అక్టోబరులో 83.33 బిలియన్ డాలర్లుగా ఉంటాయి. అదే గతఏడాదిఅక్టోబరుతో పోలిస్తే 7.77 శాతంవృద్ధి నమోదు చేసినట్లు క్రిసిల్ అంచనా వేసింది.

## 'ఆత్మాహుతి' ఆయుధాలను భారీగా ఉత్పత్తి చేయండి

### ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఆదేశం

**ప్యాంగ్‌యాంగ్, నవంబరు 15:** భారీ మొత్తంలో ఆత్మాహుతి డ్రోన్లను తయారుచేయాలని ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రష్యా సేనలతో కలిసి ఉక్రెయిన్ సరిహద్దుల్లోకి ప్యాంగ్‌యాంగ్ సేనలు చేరిన సమయంలో ఆయన ఆదేశాలు మరింత ఆందోళనకరంగా మారాయి. కిమ్ గురువారం ఓ ఆత్మాహుతి డ్రోన్ పరీక్షలో నేరుగా పాల్గొన్నారు. భూఉపరితలంపై, సముద్రంలోని లక్ష్యాలను ఆ డ్రోన్ ఛేదించింది. ఆ మర్నాడే సూసైడ్ డ్రోన్లను భారీ మొత్తంలో ఉత్పత్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. 'వీలైనంత వేగంగా డ్రోన్ల ఉత్పత్తిని మొదలు పెట్టాలని ఆయన నొక్కి చెప్పారు' అని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ కథనంలో పేర్కొంది. అత్యంత తేలిగ్గా వినియోగించే శక్తిమంతమైన ఆయుధంగా దీనిని కిమ్ అభివర్ణించారని తెలిపింది. ఈ యేడాది ఆగస్టులో ఉత్తరకొరియా తొలిసారి ఆత్మాహుతి డ్రోన్లను ప్రదర్శించింది. రష్యా దోస్తీతో సంపాదించిన టెక్నాలజీతో వాటిని ఉత్తరకొరియా నిర్మించినట్లు నాడు పలువురు నిపుణులు పేర్కొన్నారు. 2022లో కూడా కిమ్ సేనలు చిన్నచిన్న డ్రోన్ల దండును



దక్షిణ కొరియా సరిహద్దులకు తరలించాయి. నాడు వాటిని కూల్చలేక సియోల్ సేనలు అవస్థలు పడ్డాయి. ఆ తర్వాత ఆ దేశం డ్రోన్ ఆపరేషన్స్ కమాండ్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది.

**ఇజ్రాయెల్ నుంచి దొంగిలించిన టెక్నాలజీనా..?**

ఉత్తరకొరియా ఈ యేడాది ఆగస్టులో పరీక్షించిన డ్రోన్లు ఇజ్రాయెల్‌కు చెందిన హారోప్, హీరో-30, రష్యాలోని లాన్సెట్-3లను పోలి ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్‌లో ఇరాన్ హ్యాకింగ్‌కు పాల్పడి ఈ సాంకేతికతను దొంగిలించి మాస్కో చేతికి అప్పజెప్పి ఉండొచ్చని.. కిమ్ సేనలు ఈ టెక్నాలజీ రష్యా నుంచి సంపాదించి ఉండొచ్చని భావిస్తున్నారు.

## ఆదివాసి బిడ్డను రాష్ట్రపతిని చేయడం ఎన్డీయే అదృష్టం

### పాట్నాలో ప్రధాని నరేంద్ర మోడీ

**పాట్నా, నవంబరు 15:** దేశ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా ఓ ఆదివాసి మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఆదివాసి బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిపదవిలో కూర్చోబెట్టడం ఎన్డీయే అదృష్టంగా భావించిందన్నారు. మొదట్లో ఆపదవికి ఆమెపేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజార్టీతో గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్‌కుమార్ దేశం మొత్తం పిలుపునిచ్చారని ప్రధాని గుర్తు చేసారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపది ముర్ముదేనని కొనియాడారు. ఆదివాసీల కష్టాలు తీర్చేందుకు ఈపథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని ప్రధాని అన్నారు. బీహార్‌లోనిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# శ్రీలంకలో అధికార కూటమికే అత్యధిక స్థానాలు

**కొలంబో, నవంబరు 15:** శ్రీలంక పార్లమెంటుకు నిర్వహించిన ఎన్నికల్లో అధికార నేషనల్ పీపుల్స్ పవర్ పార్టీ మెజార్టీ సాధించింది. శ్రీలంక ఎన్నికల కమిషన్‌ప్రకారం ఎన్పీపీ సారథ్యంలోని కూటమి 107 సీట్లను గెలిచింది. సుమారు 62 శాతం అంటే 6.8 మిలియన్ ఓట్లు కూటమి వచ్చాయని శ్రీలంక ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దీనితో మూడింట రెండొంతుల మెజార్టీకి కూటమి చేరువైంది. రాజధాని కొలంబో శివార్లలో ఎన్‌పిపి మద్దతుదారులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్నారు. విపక్ష నేత సజిత్‌నరపేమదాస నేతృత్వంలోని సమగి జన బలవేగయ పార్టీ 28 సీట్లు గెలిచింది. పోల్ అయిన ఓట్లలో ఆపార్టీకి సుమారుగా 18శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఇక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే మద్దతున్న న్యూడెమొక్రటిక్‌ఫ్రంట్‌కేవలం మూడు సీట్లు మాత్రమే గెలిచింది. శ్రీలంక పార్లమెంటులో మొత్తం 225 స్థానాలున్నాయి. దామాషా ప్రాతినిధ్య విధానంప్రకారం 196 మంది సభ్యులను ఓటర్లు నేరుగా పార్లమెంటుకు ఎన్నుకుంటారు. ఇక మిగిలిన 29 స్థానాలను దామాషా ఓటు ప్రకారం భర్తీ చేస్తారు. పార్టీలకు వచ్చిన ఓటుశాతం ప్రకారం సీట్లు కేటాయిస్తారు. శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే దశాబ్దాలుగా పార్లమెంటులో ఆధిపత్యం చెలాయిస్తున్న కుటుంబ పార్టీలను విపక్షాలకే పరిమితం చేసారు. తాజా ఎన్నికల ఓటింగ్‌సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది శ్రీలంకకు ముఖ్యమైన మలుపు అన్నారు. బలమైన ప్రభుత్వం ఏర్పాటుకు ఈ తీర్పు దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు. ప్రజలు మాకు అనుకూలంగానే తీర్పు ఇచ్చారన్నారు.

## రాకెట్ లాంచర్ 'పినాకా' ప్రయోగం సక్సెస్

**న్యూఢిల్లీ, నవంబరు 15:** పినాకా రాకెట్ లాంచర్‌ను శుక్రవారం డిఆర్డీఓ విజయవంతంగా పరీక్షలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యవస్థకు డిమాండ్ ఉన్న క్రమంలో అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్‌సిస్టమ్‌ను రక్షణరంగ పరిశోధన అభివృద్ధిసంస్థ డిఆర్‌డిఓ రూపొందించింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజి, ఖచ్చితత్వాన్ని స్థిరత్వాన్ని ఫైరింగ్‌రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ అవసరాలను పరిగణనలోనికి తీసుకుని పినాకా క్షిపణి వ్యవస్థను సిద్ధంచేసారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లు ఫైర్‌చేసారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణశాఖ ఊతం ఇస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వ్యవస్థపై ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్‌పై ఫ్రాన్స్ ఆసక్తితో ఉంది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్‌సిస్టమ్ పనిచేస్తుందని చెపుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో ఇపుడు పినాకా ఎగుమతుల రికార్డు నమోదుచేస్తుందనిడిఆర్‌డిఓ అధికారులు చెపుతున్నారు. ఆర్మేనియా తొలుత వీటికోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు



ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మరికొన్ని వారాల్లో ఆసిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్లు ఫ్రాన్స్ తెలిపింది. శివుడి విల్లును పినాకం అని పిలుస్తారు. వీటిలో ఆరేసి రాకెట్లను అమరుస్తారు. ఆ తర్వాత కేవలం 44 సెకన్లలోనే ఆ 12 రాకెట్లను ఫైర్ చేస్తారు.

## మహారాష్ట్ర ఎన్నికల్లో 6382 ఫిర్యాదులు

### రూ.537 కోట్ల నగదు, వివిధ వస్తువులు స్వాధీనం

**ముంబయి, నవంబరు 15:** మహారాష్ట్ర ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమించారంటూ రాజకీయ పార్టీలనుంచి అభ్యర్థులనుంచి మొత్తం 6382 ఫిర్యాదులు అందినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. గడచిన నెలరోజుల్లోనే భారీ ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, అన్నింటిని పరిషనకరించామని, అలాగేఏజెన్సీలు ఇప్పటివరూ నగదు, వివిధ వస్తురకూపేణా మొత్తం 536 కోట్లు విలువైన వాటిని స్వాధీనంచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సివిజిల్ యాప్‌లో ఈ ఫిర్యాదులన్నీ వచ్చాయి. అక్టోబరు 15నుంచి నవంబరు 14వ తేదీవరకూ వచ్చిన ఫిర్యాదుల్లో ఎక్కువగా ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లు చేసిన ఫిర్యాదులే ఎక్కువ ఉన్నట్లు రాష్ట్ర సిఇఓ తెలిపారు. మొత్తం 6381 ఫిర్యాదులను పరిషనకరించినట్లు వెల్లడి అయింది. ఒకసారి



ఫిర్యాదు చేయగానే సంబంధించిన టీమ్ దర్యాప్తుచేసి తక్షణ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇక నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుంచి 536.45 కోట్లు విలువైన వస్తు, నగదును స్వాధీనం చేసుకుంది. వీటిలో నగదు తోపాటు మద్యం, డ్రగ్స్, విలువైన ఆభరణాలు కూడా ఉన్నాయని సిఇఓ తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి నిబంధరనలు ఉల్లంఘించినా కేంద్ర ఎన్నికల సంఘం కఠినమైన చర్యలు చేపట్టే విధంగా నియమాలను రూపొందించింది. అభ్యర్థుల ప్రచారంనుంచి నేతల ర్యాలీల వరకూ అన్నింటినీ కూడా ఎన్నికల నియమావళి పరిధిలోనే చేర్చింది.

## ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన



**ఆనందపురం, నవంబర్, 15, ప్రభాతవార్త**

ఆనందపురం శాఖా గ్రంధాలయంలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు సందర్భముగా శుక్రవారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సర్పంచ్ చందక లక్ష్మి సూరిబాబు, ఎంపీటీసీ సభ్యురాలు కొట్యాడ రమాదేవి రెడ్డిబాబులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం వలన విషయ పరి జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చుని చెప్పారు. పుస్తక ప్రదర్శనలో భాగంగా రామాయణ, భారతం వంటి పురాణ ఇతిహాసములతో పాటు పలు ఆధ్యాత్మిక గ్రంధాలు, జనరల్ నాలడ్జ్, తత్వ శాస్త్రం, సాంఘిక శాస్త్రం, వివిధ భాషలు వ్యాకరణం, సాహిత్యం, కళలు, ప్రముఖుల జీవిత చరిత్రల పుస్తక్షాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ బీవీఎస్ అప్పారావు, వార్డు సభ్యుడు కొట్యాడ లక్ష్మణ మూర్తి, ఆనంద పురం బీసీ హాస్టల్ విద్యార్థులు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూములను కబ్జాచేస్తే కఠిన చర్యలు

### అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ హెచ్చరిక

### కోర్టు తీర్పుతో గుడిలోవలో భూములు స్వాధీనం



**ఆనందపురం, నవంబర్, 15, ప్రభాతవార్త**

దేవాలయ భూములను అక్రమించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.అన్నపూర్ణ హెచ్చరించారు. మండలంలోని గుడిలోవలో రంగనాథ స్వామి దేవస్థానం పేరిట సర్వే నంబరు 69 లో ఉన్న 26.25 ఎకరాల భూములు తమవే అంటూ కొంతమంది ఉన్నత న్యాయస్థానంలో కేసు వేశారు. కేసు విచారణ అనంతరం ఆ భూములు రంగనాథ స్వామి దేవస్థానానికే చెందుతాయని ఇటీవల ఉన్నత న్యాయ స్థానం తీర్పుని వెలువరించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.అన్నపూర్ణ ఉన్నత న్యాయ స్థానం వారి ఉత్తర్వులు ప్రకారము భూములను స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ మాట్లాడుతూ దేవాలయాలకు సంభందించిన భూములు రికార్డులు పక్కాగా ఉన్నాయని వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. వాటిని ఎవరైనా ఆక్రమించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూమి విలువ సుమారు రూ.60 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎన్ వి ఎస్ ప్రసాద్ వర్మ, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఎం.శ్రీధర్, దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎస్.నానాజీ బాబు, పాల్గొన్నారు.

## 24న ఆర్యవైశ్య యువజన సంఘం పిక్నిక్



**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

ఆర్యవైశ్య యువజన సంఘం విశాఖపట్నం వారు ఈనెల 24వ తేదీ నాడు పోతినమల్లయ్యపాలెం ప్రాంతంలో సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజి మైదాన ప్రాంగణంలో కార్తీక వనసమారాధన ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షులు శ్రీ దుర్గా సోమేశ్వరరావు, కార్యదర్శి కె. ఎస్. రామారావు (రాంబాబు) ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల వాసవి భవన్ లో జరిగిన సమావేశంలో కార్తీక వనసమారాధనకు సంబంధించిన కరపత్రములు, ప్రవేశిక (బ్యాడ్జ్) లను కార్తీక వనసమారాధన కార్యక్రమం చైర్ పర్సన్స్ శ్రీయుతులు పాలూరి వరప్రసాద్, కంకటాల సతీష్, బోనగిరి రమేష్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్తీక వన సమారాధనలో పిల్లలకు ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు, మహిళలు పురుషులను ఉత్సాహపరిచే వివిధ రకాల గేమ్స్, తంబోలా, లక్కీ డ్రా లు మరియు పెద్దలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఆర్యవైశ్యుల ఆత్మీయ కలయిక (కార్తీక వన సమారాధన) లో విశాఖపట్నంలో నివసిస్తున్న ఆర్యవైశ్యులందరూ కుటుంబాలతో సహా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్తీక వన సమారాధనలో పాల్గొనదలచిన ఆర్యవైశ్యులు ముందుగా నామమాత్రపు రుసుము చెల్లించి ప్రవేశిక (బ్యాడ్జి) లను పొందాలని చెప్పారు. మరిన్ని వివరాలకు ఆర్యవైశ్య యువజన సంఘంలో స్వయంగాను, దూరవాణి 0891-2569410 లేదా చరవాణి 9246800766 లో సంప్రదించి పేరు నమోదు చేసుకోవలసి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి డా. పి.వి.ఎస్.ఎన్.వి. సాంబమూర్తి వివిధ విభాగాల ఉపాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారిని ఈతలపాక సుజాతకు అభినందనలు

**జగదాంబ, నవంబర్, 15, ప్రభాతవార్త**



విదసం సహాయ కన్వీనర్ ఈతలపాక సుజాతను కూటమి ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపిక చేయడం అభినందనీయమని విదసం కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు ఒక ప్రకటనలో తెలిపారు... నిన్న ప్రభుత్వం విడుదల చేసిన నామినేషన్ జాబితాలో విదసం నాయకురాలు సుజాత కు చోటు లభించడం సంతోసమని గత ప్రభుత్వ ధమన నీతికి, అవినీతికి వ్యతిరేకంగా విదసం జరిపిన పోరాట ఉద్యమాలలో సుజాత ముందజు లో ఉందని ఆమె పోరాటానికి ఆ పార్టీలో తగిన గుర్తింపు వచ్చిందనీ సోడా దాసి సుధాకర్, జాజీ ఓంకార్ , బూల భాస్కర్ , బంటు కృష్ణారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# విశాఖలో ఏఐ ఎక్స్‌పో-2024 ప్రారంభం

### విశాఖ అబివృద్ధికి నూతన సాంకేతికతతో కూడిన నిర్మాణాలు అవసరం

### 3 రోజుల పాటు ఇంటీరియర్ డిజైన్స్ ఆర్కిటెక్చర్ వస్తు ప్రదర్శన - విశాఖ ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్స్ విశాఖ సెంటర్ ఆధ్వర్యంలో విశాఖ వేదికగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఏఐ ఎక్స్‌పో 2024ను శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డు లోని ప్రముఖ హెూటల్ నందు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీభరత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్డాడుతూ మునుపటి తరంలో ప్రజలు ఎక్కువగా పోలాలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారని మారుతున్న కాలానుగుణంగా ఎక్కువ మంది గదులకే పరిమితమై 6-8 గంటలు ఒకే ప్రదేశంలో కూర్చుని ఉద్యోగం చేస్తున్నారని ఇటువంటి వారికి ఇంటీరియర్ డిజైన్స్ ఎంతో ఉపయెఆగకరమని ఆయన అన్నారు. ఇంటీరియర్ డిజైన్స ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి నూతన ఉత్తేజం వస్తుందని అన్నారు. పాత రకం నిర్మాణాలతో పోలిస్తే ఇప్పుడు వస్తున్న నూతన టెక్నాలజీ తో నిర్మిస్తున్న ఇంటిరియర్ డిజైన్లను ఎప్పటికప్పుడు మారుస్తూ ఉంటామని అన్నారు. మార్కెట్‌లో వస్తున్న నూతన టెక్నాలజీ వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని వారి వారి ఆర్థిక స్తోమతను బట్టి వీటిని అప్ గ్రేడే చేసుకోవచ్చునని అన్నారు. రానున్న రోజుల్లో విశాఖ నగరంలో ఏర్పడనున్న ఐటీ కంపెనీలో టిసిఎస్ ఇన్ఫోసిస్ వంటి సంస్థల ఉద్యోగులు తో పాటు పెట్టిబడులు పెటెట్ట వారిని ఆకర్షించాలని అన్నారు. ఇండియన్ ఇన్నిటిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్స్ విశాఖ సెంటర్ ఛైర్మన్ రాజేష్ నాగుల కార్యదర్శి రాంజీ ఏ ఉత్తాడ మాట్లాడుతూ ఎక్స్ పో మూడు రోజుల పాటు నవంబర్ 15, 16, 17 తేదీల్లో విశాఖ వేదిక నిర్వహిస్తున్నామని దీంతోపాటు గా ఫుట్ ప్రింట్ పేరుతో ఇండిరియర్ డిజైన్స్ ఎలా ఉపయెఆగపడుతుందో అనే అంశంపై ప్రత్యేక సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రస్తుత తరం చేపడుతున్న నిర్మాణాల్లో ఆధునికతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎక్స్ పో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సుమారు 6నుంచి 8వేల మంది డిజైనర్స్ ఆర్కిటెక్ కు , హెూం ఓనర్స్ బిల్డర్స్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు సందర్శిస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు. ఇంటీరియల్స్ అందుబాటులో ఉంచామని ఆయన అన్నారు. ఈ ఎక్స్‌పోలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 100సంస్థలు ఇందులో పాల్గొంటున్నాయి. దీనికి ఉచిత ప్రవేశం అని తెలిపారు.




## ఏ నోట విన్నా నారాయణ నామస్మరణమే..

**జగదాంబ, నవంబర్, 15, ప్రభాతవార్త**



ఇసుక కొండ బాబాజీ కొండ పై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుక మంగళ ధ్వని వేద మంత్రములతో అంగరంగ వైభవంగా జరిగింది . శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు ఫణిహారం నరసింహచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు , అర్చనలు , కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు . ఇటు ఘాట్ రోడ్ నుండి అటు కేజీహెచ్ నుండి వేలాది సంఖ్యలో భక్తుల తరలివచ్చి క్యూ లైన్ల ద్వారా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు . వెయ్యి మందికి పైగా దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని నిర్వహించుకుని స్వామివారి సేవలో పాల్గొన్నారు . వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు . కార్యక్రమంలో ఆలయ ఈవో టి రాజగోపాల్ రెడ్డి , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వివిధ దేవాలయాల సిబ్బంది దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు . శ్రీమన్నారాయణ నామస్మరణలతో ఆలయ ప్రాగణం మారు మ్రోగింది .

## ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు



**గాజువాక, నవంబర్, 15, ప్రభాతవార్త**

ముసలినాయుడుపాలెం శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కిలాని ముసలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు. బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు పాల్గొన్నారు. జ్వాలా తోరణం ,ఐస్ తో శివలింగం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజు నిండు వెన్నెలలో పాలు కాచి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆ పాలు త్రాగడం వలన ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందన్నారు. అనారోగ్యం దరి చేరకుండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కిలాని నాయుడు ,రమణ ,అప్పలరాజు అప్పలనాయుడు ,ఉరుకూటి వెంకటరావు ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పుతో కాశీ విశ్వేశ్వర స్వామి భూములకు విముక్తి

### సుమారురూ.500 కోట్ల భూమి దేవస్థానం పరం

### స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన దేవాదాయశాఖ అధికారులు



**ఆనందపురం, నవంబర్, 15, ప్రభాతవార్త**

వందలాది కోట్ల విలువ చేసే సింహాచలం కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ భూములకు కోర్టు తీర్పుతో విముక్తి కలిగింది. కొంతమంది ప్రైవేటు వ్యక్తులు ఆ భూములను కాజేయడానికి చూడగా ఆ భూముల పూర్వాపరాలను పరిశీలించిన కోర్టు అవి సింహాచలంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి చెందినవేనని తుది తీర్పు ఇచ్చింది. శుక్రవారం దేవాదాయ శాఖ అధికారులు ఆ భూములను స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. 15 ఏళ్లుగా కోర్టులో నడుస్తున్న ఆ భూమి వివాదానికి తెర పడింది. ఆ భూమి విలువ సుమారు రూ.500 కోట్లు ఉండొచ్చని అంచనా వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సింహాచలం దేవస్థానానికి అనుబంధ ఆలయంగా శతాబ్దాల కాలం నుంచి పూజలు అందుకుంటున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ నిర్వహణకు, ధూప, దీప నైవేద్యాల సమర్పణకు కొంతమంది దాతలు పూర్వకాలంలో ఆనందపురం మండలంలోని గంగసాని అగ్రహారం సర్వే నంబరు 3-1, 3 -4 లలో గల 99.20 ఎకరాల భూమిని దానంగా అందజేశారు. పంటల ఫలసాయంతో దేవాలయ నిర్వహణను చేపడుతున్నారు. ఆ దేవాలయం సింహాచలం దేవస్థానం పరిధిలో ఉండడంతో అక్కడ అధికారులు దేవాలయ బాగోగులను చూస్తున్నారు. ఆ భూములు పెందుర్తి ఆనందపురం జాతీయ రహదారికి ఆనుకొని ఉండడంతో విపరీత మైన గిరాకీ ఉంది. కాగా అప్పట్లో ఆ భూముల పరిరక్షణను దేవాలయంలో పనిచేసే అర్చక వంశీయులకు అప్పగించారు. రాను రాను ఆ భూములను పట్టించుకునే వారు లేకపోవడంతో ఖాళీగా పడి ఉండడంతో కొంతమంది కళ్ళు ఆ భూములపై పడ్డాయి. దీంతో పాత రికార్డులను తిరగదోడి ఆ భూములను చేజిక్కించుకోవడానికి పన్నాగం పన్నారు. అర్చక వంశీయుల వారసులను తెరపైకి తెచ్చి వారి ద్వారా లబ్ధి పొందడానికి చూశారు. దీంతో భూమి వ్యవహారం వివాస్పదంగా మారడంతో కోర్టు వరకు వెళ్ళింది. ఈలోగా దేవాలయ అధికారులు సూచనల మేరకు ఆ భూములపై ఎటువంటి లావాదేవీలు జరగకుండా రెవెన్యూ అధికారులు జాగ్రత్తపడి 2017లో రెవెన్యూ భూముల వివాదాలు రికార్డులలో ఆ భూములను వివాదాస్పద భూములుగా నమోదు చేశారు. ఇదిలా ఉండగా దేవాదాయ శాఖ అధికారులు భూముల సంబంధించిన పూర్తి రికార్డులను కోర్టు ముందు ఉంచడంతో పరిశీలించిన కోర్టు ఆ భూములు కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయానికి చెందినవిగా భావించి తుది తీర్పు ఇచ్చారు. వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకోవచ్చుని ఆ తీర్పులో పేర్కొన్నారు. దీంతో 15 ఏళ్ల అనంతరం కోట్లాది రూపాయల దేవాలయ భూములకు విముక్తి కలిగినట్లయింది. ఈ మేరకు శుక్రవారం దేవాదాయ శాఖ సంయుక్త కమిషనర్, దేవస్థానం ఈవో వి.త్రినాధ రావు, భూ పరిరక్షణ అధికారి గీతాంజలి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ, దేవస్థానం ఏఈఓ లు విబివి రమణమూర్తి, ఆనంద్ కుమార్, ఈఈ శ్రీనివాసరావు భూములను స్వాధీనం చేసుకొని అక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# నామినేటెడ్ పదవులలో ఉత్తర నియోజకవర్గం సీనియర్లకు నిరాశే!!

### ఆశించిన స్థాయిలో లేని నామినేటెడ్ పదవుల భర్తీ - కష్టపడిన రాని గుర్తింపుతో అయోమయంలో టీడీపీ నేతలు

**మాధవదార, నవంబర్, 15, ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిన రెండు విడతల నామినేటెడ్ పదవులలో కూడా ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన వారికీ అవకాశం కల్పించకపోవడంతో పార్టీ నేతలు అయోమయంలో ఉన్నారు.తెలుగు దేశం పార్టీ సుదీర్ఘ కాలం పాటు కష్టపడి సేవలందించిన వారికి ఈసారి పెద్ద నిరాశ ఎదురైంది అని తెలుగు దేశం పార్టీ 50వ వార్డు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు పైడి.పుణ్యవతి అభిప్రాయపడ్డారు.రెండవ విడత నామినేటెడ్ పదవులలో కూడా పార్టీలోని సీనియర్ అభ్యర్థులకు అవకాశం అందకపోవడం,30 ఏళ్లకు పైగా పార్టీకి తమ కుటుంబం అంతా సేవలందించింది అని తీవ్రంగా నిరాశకు



గురయ్యారు.తెలుగు దేశం పార్టీలో ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితుల్లో సీనియర్ నాయకులకు అవకాశం లేకుండా పోవడం పార్టీకి రానున్న రోజులలో నష్టం కలిగి స్తుందని అన్నారు.పార్టీ కోసం సీనియర్ నాయకుల కృషి, త్యాగాలు గుర్తింపు పొందకపోవడం చాలా బాధాకరం అని అన్నారు.నామినేటెడ్ పదవులను ఆశించిన మేరకు దక్కకపోవడంతో సీనియర్ నాయకులకు మోసం జరిగినట్టు భావిస్తున్నామని అన్నారు.పార్టీ జిల్లా నేతలు మరొక్కసారి ఆలోచన చేసి పార్టీ అధిష్టానంతో చర్చించి నామినేటెడ్ పోస్టులలో సీనియర్ లకు అవకాశం కల్పించాలని 50వ వార్డు టీడీపీ మహిళా విభాగం అధ్యక్షులు పైడి.పుణ్యవతి అన్నారు.

## రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఈతలపాక సుజాత

**జగదాంబ, నవంబర్, 15, ప్రభాతవార్త**



రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నన్ను ఎన్నుకున్న, ఘణత వహించిన టిడిపి జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి పూజ్యనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , యువ నాయకులు నారా లోకేష్ బాబుకి, వర్ల రామయ్యకి, వంగలపూడి అనిత, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనుకి, విశాఖ ఎంపి ఎమ్.శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గండి బాబ్జికి ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుకి నా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

## పాండురంగస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

విశాఖపట్నం బీచ్ రోడ్డు పాండురంగపురంలోని శ్రీ ప్రసన్న పాండురంగ స్వామి వారి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి.సందర్భంగా పెద్ద ఎత్తున శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించారు.భక్తులు పెద్దసంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.శుక్రవారం సాయంత్రం జరిగిన దీపోత్సవంలో మహిళలు పాల్గొని కార్తీక దీపాలు, ఆకాశదీపం వెలిగించారు.ఆలయ మేనేజర్ అడపా దేవుళ్ళు పర్యవేక్షణలో కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.



## డాక్టర్ కర్రిసుధకు ప్రిన్సిపాల్‌గా పదోన్నతి

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

విశాఖపట్నానికి చెందిన డాక్టర్ కర్రిసుధకు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మర్రిపాలెం ప్రిన్సిపాల్ గా పదోన్నతి లభించింది. 2008 నుండి చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,యలమంచిలి ప్రభుత్వ డీగ్రీ కళాశాలలలో లెక్చరర్‌గా 16 సంవత్సరాలు సేవలను అందించారు. స్టేట్ బెస్ట్ లెక్చరర్ అవార్డు 2014,స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు 2019,హాబీహార్ హిందీహా సాహిత్య సమ్మేళన్, పాట్నాశతాబ్దిసమ్మాన్ 'ఈ అవార్డు హిందీ భాష సాహిత్యాలకు ఆమె చేస్తున్నసేవకు గుర్తింపుగా లభించింది .అనేక జాతీయ ,అంతర్జాతీయ సదస్సులను నిర్వహించడం, ద్వారా గుర్తింపు పొందారు గిరిజన బాలికల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని వారిలో ఉన్న ప్రతిభను గుర్తించే విధంగా నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థులు నిలబడేలా కృషి చేస్తాననిహా సుధ తెలిపారు.

## మాధవధారలో "ఎస్ వి ఆర్" మద్యం దుకాణం చట్టబద్ధమా.. విరుద్ధమా..!



### గ్రామస్తుల మనోభావాలను పక్కనపెట్టి కాసులకోసం ఎగబాకిన క్రీడాకారుల సంఘం నాయకుడు

**మాధవదార, నవంబర్, 15, ప్రభాతవార్త**

మాధవధారలో ఎస్ వి ఆర్ పేరుతో మద్యం దుకాణం చట్టబద్ధమా!!!...విరుద్ధమా!!! అని పలువురు ప్రశ్నిస్తున్నారు.జనావాసాల మధ్యలో వైన్ షాప్ ను తక్షణమే తరలించాలని వామపక్ష నేతలు డిమాండ్ చేసారు.మాధవధార ప్రధాన రహదారిలో మద్యం దుకాణాన్ని తరలించాలని అన్నారు.సీపీఎం మహిళ నేత శ్రీదేవి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే హర్షిస్తామని లేకుంటే తిరగబడతామని అన్నారు.అసలు కళ్యాణ మండపంలో సెల్లార్ లేని కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టి రాత్రి రాత్రికి మద్యం దుకాణం ఏలా పుట్టుకొచ్చిందని మండిపడ్డారు.అంతే కాకుండా మద్యం దుకాణం ఏర్పాటు కొరకు కనక దుర్గ కళ్యాణ మండపం యాజమానికి నగరంలో ప్రముఖ హాస్పిటల్ యజమాని నుంచి ఒత్తిడి వచ్చిందని వినికిడి వినిపిస్తుందని మండిపడ్డారు.ఎస్ వి ఆర్ వైన్ షాప్ మేడ మీద కళ్యాణ మండపంలో రూమ్స్ అద్దెకు ఇచ్చి మరి కొద్దీ రోజులలో పర్మిట్ రూమ్ కూడా పెట్టుకోని ఇక్కడ మద్యం ఎరులై పారుతుందని అన్నారు.ఊరి మధ్యలో రామాలయం,పాఠశాల,హాస్పిటల్ పక్కన ఉంచుకొని మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయడం ఏంటని ప్రశ్నించారు.మద్యం ప్రియులతో మహిళలు, గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు.మహిళల మనోభావాలు దెబ్బతీస్తు ఒలంపిక్ క్రీడా సంఘం నాయకుడుగా ఉన్న కళ్యాణ మండపం యజమాని తక్షణమే క్రీడా సంఘానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.క్రీడా సంఘం నాయకులగా గ్రామస్తులకు ఏమి సమాధానం ఇస్తారని అన్నారు.తక్షణమే వైన్ షాప్ ను తరలించాలని లేకుంటే ఉద్యమం ఉద్రితం చేస్తామని అన్నారు.కార్యక్రమం డివైఎఫ్ఐ నాయకులు శ్రావణ్,పప్పల రామచంద్ర రావు,కూన సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల పనితీరుపై అవగాహన కల్పించడమే 'వరల్డ్ సీఓపీడి డే 2024'

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

వరల్డ్ సీఓపీడి డే 2024 సందర్భంగా ఆరోగ్య నిపుణులు లంగ్ హెల్త్ గురించి "మీ ఊపిరితిత్తుల పనితీరుని తెలుసుకోండి" అనే అంశంతో అవగాహన కల్పించారు. క్రోనిక్ రెస్పిరేటరీ డిసీసెస్ (సిఆర్డి)తో సహా నాన్-కమ్యూనికబుల్ డిసీసెస్ (ఎన్సిడి) ప్రపంచవ్యాప్తంగా 74 శాతం మరణాలకు కారణం అవుతుందన్నారు. ఊపిరితిత్తుల పనితీరు టెస్ట్ చేయించుకునే ప్రాముఖ్యత గురించి విశాఖపట్నం కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్, డాక్టర్ కె.ఎస్. ఫణీంద్ర కుమార్ వివరించారు. " సిఓపీడి లాంటి దీర్ఘకాలిక శ్వాసకోశ రోగాన్ని ముందుగానే గుర్తించడం, చికిత్స ఇవ్వడం వల్ల ముందుముందు మరిన్ని సమస్యలు రాకుండా నివారించొచ్చన్నారు. విశాఖపట్నానికి చెందిన పల్మోనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ టేల్ సిఒపిడి గురించి అవగాహన పెంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను


vsp vaarttha edition 16.11.2024_vsp vaarttha edition 16.11.2024.qxd 11/15/2024 11:30 PM Page 2



## గీతం డే కేర్ సెంటర్ ప్రారంభం

వివరాలు 8లో..







## ఘనంగా కార్తీక పౌర్ణమి

8లో..

## సింహాచలంలో కార్తీక శోభ

- మిగతా 8లో..



# డామిడ్.. కథ.. అడ్డం తిరిగింది..?

అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు బదిలీల కుదుపు

విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు

ఉక్కిరిబిక్కిరి అవుతున్న " పచ్చ నాయకులు "




8లో..



## నగరానికి నేడు నారా లోకేష్ రాక

వివరాలు 8లో..



- మిగతా 8లో..

## ఆరోగ్య బీమా పథకం సర్వేను విడుదల చేసిన మణిపాల్ సిగ్నా



## గీతం దంత వైద్య విద్యార్థులకు అవగాహన

8లో..



## ఆరు నెలల్లో.. సింహాచలం గురుకుల పాఠశాల భవనాలను పూర్తి చేస్తాం..

అసెంబ్లీలో గంటాకు నారా లోకేష్ హామీ

- మిగతా 8లో..

## నైతికతే నూతన విద్యావ్యవస్థకు మూల స్తంభాలు



వివరాలు 8లో..



## రక్తదానానికి యువత ముందుకు రావాలి

వివరాలు 8లో..

## కోలాహలంగా ధర్మ లింగేశ్వర స్వామి గిరి ప్రదర్శన..



మొదటిసారి విజయవంతంగా గిరి ప్రదర్శన,

పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



vsp vaarttha edition 16.11.2024_vsp vaarttha edition 16.11.2024.qxd 11/15/2024 11:30 PM Page 3



# రక్తదానానికి యువత ముందుకు రావాలి

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుభంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. దాదాపు 200మందికి పైగా విద్యార్ధిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎన్టిఆర్ బ్లెడ్ బ్యాంక్ , జిమ్సర్ బ్లెడ్ బ్యాంక్ నిపుణులు హాజరై విద్యార్ధుల నుంచి రక్తాన్ని సేకరించారు. కార్యక్రమానికి గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్తం అందించడం ద్వారా ప్రాణాలు నిలుస్తాయని ప్రస్తుతం అవసరాలను గుర్తించి యువత స్వచ్ఛంగ రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. రక్తదాన కార్యక్రమంలో జిమ్సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు, జిమ్సర్ ఆసుపత్రి మెడికల్ సూపరెంటెండెట్ డాక్టర్ వసంత కుమార్ జిమ్సర్ ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# డామిడ్.. కథ అడ్డం తిరిగింది..?

**అనకాపల్లి, నవంబర్, 15, ప్రభాతవార్త**

అనకాపల్లి, అల్లూరి జిల్లాల పంచాయతీ కార్యాలయంలో ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీ ల బదిలీల విషయం ఈ రెండు జిల్లాల యంత్రాంగాన్ని ఒక కుదుపు కుదిపేసింది. ఈ బదిలీలలో కొందరుహూహూహూహూహూహూ " పచ్చ" నాయకులు జోక్యం చేసుకోవడంతో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. స్వయంగా విశాఖ జిల్లా కలెక్టర్ కు అనకాపల్లి, అల్లూరి జిల్లాల డీపీఓ లపై ఫిర్యాదులు అందాయి. దీనిపై విశాఖ జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తిని విచారణ అధికారిగా నియమించారు. అయితే ఈ రెండు జిల్లాల డీపీవోలు విచారణకు హాజరు కావడం కాని, సంబంధిత సమాచారం అందించకుండా ఆయనకు సహకరించలేనట్లు భోగట్టా. దీంతో విశాఖ జిల్లాలో మాత్రమే విచారణ జరిగింది. పై నుంచి వచ్చిన ఆదేశాల ప్రభావం కావచ్చు అనకాపల్లి జిల్లాలో కూడా ప్రత్యేక ఉప కలెక్టర్ సుబ్బలక్ష్మి ని జిల్లా కలెక్టర్ నియమించారు. ఈమె ఈవోఆర్డీ లు, కార్యదర్శులకు నోటీసులు పంపడం, విచారణ చేయడం జరిగింది. కాగా మూడు జిల్లాల్లో విచారణ పూర్తి చేసాక నివేదికలు పరిశీలించి చర్యలు చేపడతామన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పడం పచ్చ నాయకులలో గుబులు రేపుతోంది. వాస్త వానికి గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లుగా ఇపుడు కూడా జరిగిపోతుందని పంచాయతీ రాజ్ అధికారులు భావించారు. కాని అడ్డగోలుగా జరిగిన బదిలీల వ్యవహారం ఎట్టకేలకు వెలుగులోకి వచ్చి మెడకు చుట్టుకుంది.

**పచ్చ నాయకులలో గుబులు...**

పంచాయతీ కార్యదర్శులు, ఈవోఆర్డీ ల బదిలీల వ్యవహారం రచ్చకెక్కడంతో అవకతవకలకు పాల్పడిన ఆ ఇద్దరు పచ్చ నాయకులలో గుబులు కనిపిస్తుంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చిన ఈ ఘటనపై నిష్పాక్షిక విచారణ జరపాలని కూటమి నాయకులు కోరుతున్నారు. ఇద్దరు నాయకులు చేసిన కక్కుర్తి పనికిహూ మొత్తం పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భీమిలి కి చెందిన పచ్చ నాయకుడే పాత్రధారి, సూత్రధారి గా తెలుస్తోంది. వాస్తవానికి అనకాపల్లి, అల్లూరి జిల్లాల బదిలీలలో ఎటువంటి అక్రమాలు జరగకపోతే విచారణ అధికారిగా వచ్చిన జిల్లా పరిషత్ సీఈఓ కు వీరెందుకు సహకరించలేదు ? తమ జిల్లాలలో తామె విచారణ అధికారులను ఎందుకు నియమించుకున్నారు ? ఏ తప్పు జరగకుండా ఉంటే భయమెందుకు ? తప్పు జరుగకుంటే ఏ విచారణ అధికారి అయినా ఒకటే కదా ? జరిగిన పరిణామాలు చూస్తుంటే విచారణ సక్రమంగా జరుగుతుందన్న నమ్మకంహూ కలగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక నాయకుల ద్వారా కార్యదర్శులు, ఈవోఆర్డీ ల పై వత్తిడి తీసుకు వస్తున్నారన్న ఆరోపణలు నిజమా ? కొంతమంది కార్యదర్శులు, ఈవోఆర్డీ లు తమకు అన్యాయం జరిగిందని మీడియా ముందు చెప్పినట్లు తెలిసింది. మీడియా కు ఒకలాగ, విచారణ అధికారి ముందు మరొకలా చెబుతారా ? మీ విచారణ మీరు కానీయండి...మా చక్రం మేం తిప్పుతాం అంటూ ఆ ఇద్దరు పచ్చ నాయకుల చేస్తున్న వ్యాఖ్యల్లో వాస్తవం ఎంత ? బదిలీలలో అక్రమాలు జరిగాయన్నది బాహాటం అయినపుడు ఈ కధను కూటమి నాయకులు

# పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం



**గాజువాక, నవంబర్, 15, ప్రభాతవార్త**

పుస్తకాలను చదవడం ద్వారా వ్యక్తిత్వం వికసిస్తుందని, క్రమశిక్షణ అలవడుతుందని, నేను అనే స్థాయి నుండి మనం అనే స్థాయికి వ్యక్తి ఎదుగుతాడని, సమస్యలను పరిష్కరించగలుగుతాడని ములగాడ మండల విద్యాధికారి వెంకట్రావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభిస్తూ- తరగతి గదిలో చదివే అంశాలకు మార్కులు వస్తాయని కానీ గ్రంథాలయంలో చదివే అనేక రకాల పుస్తకాల వల్ల సామాజిక మార్పుకు ఎలా ఉపయోగపడాలో తెలుస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి నైపుణ్యాలను పెంచుకొని ఆత్మవిశ్వాసంతో సంపదను సృష్టించాలని అన్నారు. అనంతరం వెంకట్రావు ను గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్, ప్రముఖ రచయిత సత్తిరాజు భాగ్యలక్ష్మి సన్మానించారు. అంతకుముందు స్వచ్ఛభారత్ అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. సెయింట్ ఆన్స కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం కార్యకర్తలు పోటీలో పాల్గొని అద్భుత చిత్రాలను ఆవిష్కరించారు.ఈ మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ పర్యవేక్షించారు.

# నగరానికి నేడు నారా లోకేష్ రాక

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం సాయంత్రం నగరానికి రానున్నారు. ఉండవల్లిలో గల నివాసం నుండి ఉదయం 9 గంటలకు బయలుదేరి అమరావతి లో గల అసెంబ్లీకి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు అసెంబ్లీ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి ఐదు గంటలకు విజయవాడ ఎయిర్పోర్ట్ కు చేరుకొని అక్కడనుండి విశాఖ బయలుదేరుతారు. 5.50 విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు అక్కడనుండి రోడ్డు మార్గాన ఎం జి ఎం గార్డెన్స్ కు చేరుకుంటారు. తిరిగి రాత్రి 9 గంటలకు ఎం జి ఎం పార్కు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. 9.50 గంటలకు విమానంలో బయలుదేరి బేగంపేట ఎయిర్పోర్ట్ కు చేరుకొని అక్కడనుండి ఆయననివాసానికి బయలుదేరి వెళ్తారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి భక్తులు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే శివాలయా లలో స్వామివారి దర్శనం కోసం భక్తులు బార్లు తీరారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి సాయంత్రం ఆలయాల్లో దీపాలు వెలిగించారు. మరోవైపు ఉసిరి చెట్టు వద్ద కూడా పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి నోములు చేసి ధాన్యం కంకెలకు కూడా పూజలు చేశారు. ప్రముఖ ఆలయాల్లో జ్వాలా తోరణాలు కూడా వెలిగించారు.

**జ్వాలా తోరణాలు....**

మహత్తర విశేషమున్న జ్వాలా తోరణం ఆలయాల ముందు వెలిగిస్తారు. దీనినుంచి వచ్చిన బస్మాన్ని భక్తులు నుద్ది తన బొట్టుల పెట్టుకుంటారు. జ్వాలా తోరణాలను రెండు కర్రలు నిలువుగా పాతి దానికి అడ్డగా ఒక కర్రపాతి వాటికి గడ్డి కడతారు. దీనిని యమద్వారం అని అంటారు వీటిపై నెయ్యివేసి వాటికి మంట పెడతారు. ఈ మంట కింద నుండి దేవుడను ఊరేగిస్తారు దీనిని అగ్నితోరణం అని కూడా అంటారు. ఇది పూర్వకాలం నుండి ఆచారంగా కొనసాగుతూ వస్తుంది. భక్తులు కూడా ఈ తోరణం కింద నుండి మూడుసార్లు అటు ఇటు తిరుగుతారు ఇలా చేయడం వెనకాల ఒక కథ ప్రచారంలో ఉంది.. ప్రతి మానవుడు మరణం తర్వాత పాప పుణ్యాలకు అనుగుణంగా యమద్వారం కూడా వెళ్లవలసి ఉంటుందంట. ఎవరైతే జ్వాలా తోరణం దర్శించుకుంటారో వారికి యమలోకంలో శిక్షలు తప్పుతాయని ఒక కథ ప్రచారంలో ఉంది. జ్వాలా తోరణం వెలిగిన తర్వాత ఆ భస్మం ఎంతో శక్తివంతమైనదని దానిని ధరిస్తే భూత ప్రేతలు దగ్గరకు చేరవని అంటారు. దీనిని అనుసరించి ప్రతి ఏడాది వచ్చిన కార్తీక పౌర్ణమి నాడు ఈ జ్వాలా తోరణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటారు.

# నైతికతే నూతన విద్యావ్యవస్థకు మూల స్తంభాలు

## ఎంపీ శ్రీభరత్

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

శుక్రవారం హెూటల్ మారియట్ లో జరిగిన విద్యా వ్యవస్థ పై జరిగిన సదస్సులో ఎంపీ శ్రీభరత్ గారు పాల్గోన్నారు . "నూతన విద్యా వ్యవస్థ" అనే అంశంపై జరిగిన సదస్సులో ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. ఈ సదస్సులో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, లింక్డిన్ ఇండియా పబ్లిక్ సెక్టార్ హెడ్ సబా కరీమ్, కాలారెక్స్ గ్రూప్ సీఈఓ మంజుల పూజ శ్రాఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. "విద్య అనేది కేవలం విజయం కోసం కాదుబీ అది నైతికతను అలవర్చే మార్గం కావాలి," అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. సమాజంలో 'ఏదైనా సాధించడం' అనే ధోరణి పెరుగుతుండడంతో, పాఠశాలలు మరియు తల్లిదండ్రులు పిల్లలలో నైతికతను పెంపొందించడంలో కీలక పాత్ర వహించాలన్నారు.

**సాంకేతికత - సమతౌల్యం అవసరం**

సాంకేతికతపై మాట్లాడుతూ, శ్రీభరత్ గారు "సాంకేతికత ఒక శక్తివంతమైన సాధనం, కానీ అది డిజిటల్ వైషమ్యాన్ని పెంచకుండా అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలి," అన్నారు. ఈ ఏడాది బడ్జెట్లో ?29,000 కోట్ల నిధులు కేటాయించబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ నిధులను ఉపాధి మరియు సాంకేతిక వనరుల సమకూర్పులో ఉపయోగించాలని సూచించారు.

**జెన్లో - సరికొత్త సవాళ్లు**

జెన్ - యువత పనిలోకి వస్తున్న నేపథ్యంలో, వారి కోసం విద్యా వ్యవస్థలు కొత్త విధానాలను అనుసరించాలని శ్రీభరత్ పిలుపునిచ్చారు. "పరిశ్రమలు ఇప్పుడు అనువైన నైపుణ్యాలు మరియు వేగంగా నేర్చుకునే సామర్థ్యాలను కోరుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యా విధానాలను రూపొందించాలి," అని వివరించారు.

**సామాజిక మాధ్యమాలపై నియంత్రణ**

ఆస్ట్రేలియా 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించిన విషయంపై చర్చిస్తూ, "సమాజిక మాధ్యమాల ప్రభావం పిల్లల ఆత్మవిశ్వాసం మరియు మానసిక ఆరోగ్యంపై గణనీయంగా ఉంటుంది. దీనిపై తల్లిదండ్రులు మరియు పాఠశాలలు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి," అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

# గీతం డే కేర్ సెంటర్ ప్రారంభం

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బోధన బోధనేతర సిబ్బంది పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటైన డే కేర్ సెంటర్ ను శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అజితా వాజండ్ల విశాఖ పార్లమెంట్ సభ్యుడు , గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ తో కలిసి ప్రారంభించారు. దాదాపు 55 మంది చిన్నారులను సంరక్షించేలా వివిద సౌకర్యాలతో ఈ డేకేర్ సెంటర్ ను తీర్చిదిద్దారు. బాలల సంరక్షణతో పాటు వారి మానసిక శారీరక ప్రగతికి ఉపయెఆగపడేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గౌతమ్రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్నెలల్లో సింహాచలం గురుకుల పాఠశాల

# భవనాలు పూర్తి చేస్తాం

## అసెంబ్లీలో గంటాకు నారా లోకేష్ హామీ

**సింహాచలం, నవంబర్, 15, ప్రభాతవార్త**

సింహాచలం మహాత్మ జ్యోతి బా పూలే బీసీ రెసిడెన్షియల్ కాలేజీలో అసంపూర్తిగా ఉన్న డార్మెటరీ సహా ఇతర భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో భీమిలి నియోజకవర్గంలోని కాలేజీలు, వాటిలో మౌలిక సదుపాయాలపై గంటా అడిగిన ప్రశ్నకు లోకేష్ బదులిస్తూ "6 నెలల్లో పూర్తి చేసి మీతోనే ప్రారంభోత్సవం చేయిస్తాం" అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కల్పించుకుంటూ మీ తాతగారు (ఎన్టీఆర్) ప్రారంభించిన విద్యాలయం అది అని గుర్తు చేశారు. తగరపువలస డిగ్రీ కాలేజీకి భవనం లేకపోవడంతో కె.జి.బి.వి. హాస్టల్ లోని నాలుగు గదుల్లో డిగ్రీ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారని, వచ్చే మార్చి నుంచి హాస్టల్ అవసరాల కోసం ఆ గదులు కూడా ఖాళీ చేయాలని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కు కె.జి.బి.వి. అధికారులు ఆదేశాలు జారీ చేశారని లోకేష్ దృషికి గంటా తీసుకు వెళ్లారు. తగరపువలస డిగ్రీ కాలేజీకి వసతి సమస్య లేకుండా చూడాలని అధికారులను అదేశిస్తామని లోకేష్ తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో భవనాలు, వాటిని నిర్మించడానికి స్థలాలు, టీచింగ్ ఫ్యాకల్టీ వంటి సమస్యలను కాలేజీల వారీగా గుర్తించి పరిష్కరించాలని గంటా కోరారు.

## కోలాహలంగా ధర్మ లింగేశ్వర స్వామి

# గిరి ప్రదర్శన...

### మొదటిసారి విజయవంతంగా గిరి ప్రదర్శన

### పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

### రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు....

**ఎలమంచిలి, నవంబర్, 15, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలంలో అతి పురాతనమైన శైవ క్షేత్రం పంచదారల శ్రీ ధర్మలింగేశ్వర స్వామి కార్తీక మాస మహెూత్సవంలో భాగంగా కార్తీక పౌర్ణమి శుక్రవారం నాడు పనిగిరి గిరి ప్రదర్శన మొదటిసారిగా స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాండవులు వనవాసం చేసే సమయంలో ధర్మరాజు చేతుల మీదుగా ప్రతిష్ఠించిన ఈ ధర్మ లింగేశ్వర స్వామి ఆలయం అతి ప్రాచీనమైన విశిష్టమైనదని భక్తులు ఏది కోరుకుంటే అది నెరవేరుతుందని నమ్మకంతో ఇక్కడ దార వద్ద స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు ఆచరిస్తారని, గిరి ప్రదర్శన మొదటిసారిగా తన చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిమాన్వితం గల పంచదారల ధర్మలింగేశ్వర స్వామి గిరి ప్రదర్శన సంవత్సరానికి ఒకసారి చేయటం ద్వారా భక్తులు మంచి ఫలితాలు ఆశించవచ్చు అని, ఆ ధర్మం లింగేశ్వర స్వామి అండదండలు ప్రతి ఒక్కరికి ఉంటాయని అన్నారు. మొదటిసారి సోషల్ మీడియాతో ద్వారా ప్రచారం బాగా చేయడంతో వేల కొలది భక్తులు ఈ గిరి ప్రదర్శనకు పోటెత్తారు. కార్తీకమాసం అంటే జిల్లాలోనే దారపాలెం గుర్తుకొస్తుంది. విశేషంగా ఐదు దారులు వద్ద పుణ్య స్థానం ఆచరించి ధర్మ లింగేశ్వర స్వామి దర్శించుకోవటం పుణ్యదాయకంగా భావించి భక్తులు అంతా కార్తీక మాసంలో ప్రతి ఇంటి నుండి దర్శించుకోవడం ఆనవాయితీ అదే భక్తులు స్వామి వారి గిరి ప్రదర్శన అంటే తగ్గేదే లేదని తండోపతండాలుగా బయలుదేరారు పంచదారల ధర్మ లింగేశ్వర స్వామి దేవాలయం మొదలుకొని కొత్తూరు, గోకివాడ, చెర్లోపాలెం, ఎం జగన్నాధపురం, మల్లవరం, కొండకర్ల అచ్యుతాపురం మీదుగా వెంకటాపురం జంక్షన్ నుండి పంచదారల చేరుకునేసరికి 24 కిలోమీటర్లు తిరిగి ప్రదర్శన దీనికి భక్తులు భక్తిశ్రద్ధలతో వేల సంఖ్యలో పాల్గొనడం విశేషం. భక్తులకు అవసరమైన మంచినీరు, ప్రసాద వితరణ ప్రతి గ్రామ కూడలిలోనూ ఆయా గ్రామస్తులు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సహా కార్యదర్శి ధూళి రంగనాయకులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దినుబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్న దొర,ఆలయ కమిటీ చైర్మన్ సుందరపు లోవరాజు, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అయ్యప్ప స్వాములు, భవాని మాలదారులు, భజన బృందాలు, కోలాటం బృందాలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# రక్తదానానికి యువత ముందుకు రావాలి

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుభంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. దాదాపు 200మందికి పైగా విద్యార్ధిని విద్యార్ధులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎన్టిఆర్ బ్లెడ్ బ్యాంక్ , జిమ్సర్ బ్లెడ్ బ్యాంక్ నిపుణులు హాజరై విద్యార్ధుల నుంచి రక్తాన్ని సేకరించారు. కార్యక్రమానికి గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్తం అందించడం ద్వారా ప్రాణాలు నిలుస్తాయని ప్రస్తుతం అవసరాలను గుర్తించి యువత స్వచ్ఛంగ రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. రక్తదాన కార్యక్రమంలో జిమ్సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు, జిమ్సర్ ఆసుపత్రి మెడికల్ సూపరెంటెండెట్ డాక్టర్ వసంత కుమార్ జిమ్సర్ ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.


# గీతం దంత వైద్య విద్యార్థులకు అవగాహన

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

గీతం దంత వైద్య కళాశాల, ఆసుపత్రిలో 2024%×%25 విద్యాసంవత్సరానికి బిడిఎస్ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్ధులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి వి నరసింహారావు సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ మనిష్కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగజ ప్రియ హజరై విద్యార్ధులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. దంత వైద్యంలో ఉన్న వివిధ విభాగాలను వాటి ప్రాధాన్యతను వివరించారు. దంత వైద్య వృత్తిలో రాణించాలంటే అంకితభావంతో పాటు సామాజిక బాధ్యతతో ఎదగాలని స్వీయ ప్రతిభను పెంచుకోవాలని నైపుణ్యాలను సాధించాలని వారు సూచించారు. గీతం దంత వైద్య కళాశాలలో సౌకర్యాలను వివరించారు. విద్యార్ధులు సందేహాలను నివృత్తిచేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవే పరమావధి..దాతృత్వమే పెన్నిధి

## ఘనంగా పిఎన్బి కన్స్ట్రక్షన్స్ అధినేత పోతిన నగేష్ జన్మదిన వేడుకలు

**మధురవాడ, నవంబర్, 15, ప్రభాతవార్త**



సమాజ సేవే లక్ష్యంగా పిఎన్ బి కన్స్ట్రక్షన్స్ అధినేత పోతిన నగేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పోతిన నగేష్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని ఆంధుల పాఠశాల వృద్ధాశ్రమం ఆరోగ్య బాలల సంరోణ కేంద్రాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు ఎండాడ , లా కళాశాల దగ్గర ఉన్న విశాఖ అంధుల పాఠశాల మధురవాడ ద్రోణంరాజు కళ్యాణ మండపం సమీపంలో గల వైజాగ్ఓల్డేజ్ హెూమ్ , అనాద పిల్లల ఆశ్రమాలలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. వృద్దులు బాలలు, దివ్యాంగులకు ప్రత్యేక వంటకాలతో కూడిన బోజనాలను పంపిణీ చేశారు. ముందుగా పిఎన్బి కన్స్ట్రక్షన్స్ అధినేత పోతిన నగేష్ అతని సతీమణి హాసినితో కలిసి ఆందుల పాఠశాలలో దివ్యంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వారిలో సంతోషం నింపారు. అనంతరం ఆయా సంస్థల ప్రతినిదులు ప్రత్యేక ప్రార్ధనలు పూజలను నిర్వహించి సేవా కార్యక్రమాలు నిర్వహించిన నగేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవా పరమావది పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. తన తండ్రి పోతిన నాయుడుబాబు సేవలను ఆదర్శనంగా తీసుకొని భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని బాలల దినోత్సవం రోజున వారి మధ్యలో పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మాన్యసూక్త హోమం

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**



విశాఖ నగర మెయిన్ రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి మాన్యసూక్త హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియెఆగం చేసుకున్నారు. ప్రతి నెల పౌర్ణమి రోజు ఈ మాన్యసూక్తహెూమం నిర్వహించనున్నామని తెలిపారు. ఈపూజా రుసుము516- సదరు హెూమం ప్రతినెల జరుగునని ఈ హెూమం ఫలితం నరగోషా, శుత్రుగోషా బుణబాధ గ్రహదోషా నివారణ కార్యసిద్ధి కలుగును అని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నదరావు తెలిపారు.

# ప్రసాద్ గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డా.జగదీశ్వరరావు

**మధురవాడ, నవంబర్, 15, ప్రభాతవార్త**



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ప్రసాద్ గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడ జరుగుతున్న ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో పాల్గొని చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలతో ఇంటి వద్ద డొమెస్టిక్ బ్రీడిరగ్ ఏరియాలు లేకుండా చూసుకోవాలని నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని వీటి వలన దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని తెలియజేశారు. మిగతా వైద్య ఆరోగ్య క్షేత్ర సిబ్బంది అందరూ కూడా తమ తమ ప్రాంతాలలో ఫ్రై డే డ్రై డే పాటించాలని జిల్లా వైద్య అధికారి వారిని ఆదేశిస్తు తమ సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా మలేరియా, డెంగ్యూ కేసులుదోమలు కుట్టకుండా చూసుకోవాలని లార్వా అభివృద్ధి చెందకుండా ఉండాలంటే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కలుగచేసారు. తదుపరి ప్రసాద్ గార్డెన్స్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాదికారి వారిని ఆరోగ్య సిబ్బందిని హాజరు పరిశీలించారు. ముఖ హాజరు విదిగా సమయపాలన పాటించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో డా. బి ఉమావతి, డిపిఎంఓ జిల్లా మలేరియా సిబ్బంది పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య బీమా పథకం సర్వ:ను విడుదల చేసిన మణిపాల్ సిగ్నా

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త**

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వతంత్ర ఆరోగ్య భీమా కంపెనీలో ఒకట్కెన మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ తన కొత్త ఆరోగ్య బీమా పదకం మణిపాల్ సిగ్న సర్వ: ను విదుల చేసినట్లు ప్రకటించారు. భారతలో భీమా పాలసీ తీసుకొని లేదంటే సరి అయిన కవరేజి లేని వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించింది. మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్నస మేనేజింగ్ డ్కెరెక్టర్ సిఈఓ ప్రసూన సిక్దర్ మాట్లాడుతూ మణిపాల్ సిగ్నా వద్ద మా నిబద్ధత కేవలం ఆరోగ్య బీమాను అందించడం కంటే ఎక్కువ గా ఉంది. మణిపాల్సిగ్నా సర్వ: విడుదల తో మేము పూర్తి ఆరోగ్య బీమా పరిష్కారాన్ని పరిచయం చేస్తున్నాము. ఇది విభిన్న కస్టమర్ విభాగాలను మాత్రమే కాకుండా ప్రభుత్వం రెగ్యులేటర్ ఇన్సూరెన్స్ లక్ష్యం చేరుకోవటంలో తోడ్పాడుతున్నాము. అని అన్నారు. సిక్దర్ ఇంకా మాట్లాడుతూ మణిపాల్సిగ్నా సర్వ:ట్రినిటీ ప్రతి ఆఫర్ సరైన స్దాయి కవరేజీని అందించడానికి అందరికీ అవసరమైన బీమా అందించడానికి తగిన ప్రయెఆజనాలతో రూపొందించబడిరది ఇతర ఆకర్షణీయమైన లక్ష్యణలతో పాటు ప్రజలు వారినిర్దిష్ట ఆరోగ్య అవసరాలకు సరైన స్దాయి కవరేజిని పొందడంలో సహాయపడడంలో అర్థవంతమైన మార్పును ఇవి చూపుతాయి అని అన్నారు.

# సింహాచలంలో కార్తీక శోభ

**విశాఖపట్నం, నవంబర్, 15, ప్రభాతవార్త** కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ నృసింహ స్వామి కొండపై నుండి క్రిందకు వచ్చారు. కొండ దిగున గల పుష్కరణ నదికి చేరుకున్న స్వామి వారికి భక్తులు భక్తిశ్రద్ధలతో స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా నాదస్వర వేద మంత్రాలతో స్వామి వారు పుణ్య నదీ హారతులు ఆలయ అర్చకులు ఇచ్చారు.

## భోగలింగేశ్వర ఆలయ చైర్మన్‌గా కాండ్రేగుల



అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

ప్రతిష్ఠాత్మకమైన పురాతన శివాలయాల్లో ఒకటైన శ్రీ భోగలింగేశ్వర ఆలయ చైర్మన్‌గా టిడిపి సీనియర్ నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ ఎఫ్ఐ) నియమితులయ్యారు. ధర్మకర్తలుగా మల్ల సూరిబాబు, పెంట కోట గణేష్ కుమార్, మద్దాల నారాయణరావు, దూలం సత్యవతి, రాపేటి నాగ సంతోష్‌లను నియమించారు. కాండ్రేగుల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. మంచి వక్తగా పార్టీలోనే కాకుండా పట్టణంలో ఆయన సుపరిచితులు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇచ్చిన పనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయనకు ఆయనే సాటి. ఇటీవల శాసనమండలి పట్ట భద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపునకు విశేష కృషి చేశారు. గత సాధారణ ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు అభ్యర్థులు సీఎం రమేష్ విజయానికి విశేష కృషి చేశారు. అనకాపల్లి వర్తక సంఘం ప్రతినిధులైన బొద్దేడ రాము, కర్రి సన్యాసినాయుడు, టీం లీడర్లుగా ఉన్న బృందానికి ప్రధాన నాయకత్వం వహించి పట్టణంలో ఉన్న కూటమి నాయకుల సహకారంతో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివ రిస్తూ పార్టీకి మద్దతు కూడగట్టారు. పట్టణంలో సుమారు 24 పాత మున్సిపల్ వార్డులు ఉండగా అన్ని ప్రాంతాల్లో శ్రమించి రామకృష్ణ, సీఎం రమేష్ విజయానికి ప్రధాన సూత్రధారి అయ్యారు. రామకృష్ణ కూడా సత్యనారాయణను స్టార్ క్యాంపెయినర్‌గా అభివర్ణించారు. ఆయన నియా మకం అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలను నింపింది. భోగలింగేశ్వర ఆలయ పరిసర ప్రాంతాలకు చెందిన సత్యనారాయణకు ఆల యంపై సంపూర్ణ అవగాహన ఉండటం కలిసి వచ్చే అంశం. ఎర్ర చంద్రకళ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మున్సిపల్ కోఆప్షన్ సభ్యునిగా పనిచేశారు. తనను నియామకం చేయడం ద్వారా రామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నాగభూషణం

అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా డొక్కా నాగభూషణం నియమితులయ్యారు. మునగపాకకు చెందిన నాగభూషణం తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి అంకితభావంతో పని చేస్తున్నారు. ఎంతోమంది దళితులను పార్టీ వైపు మళ్లించి అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్నారు. గతంలో తోళ్ల పరిశ్రమల సంస్థ రాష్ట్ర డైరెక్టర్‌గా చంద్రబాబు నియమించారు. మళ్లీ తనకు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవిని అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, ప్రగడ నాగేశ్వరరావు, ఎలమంచిలి నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నాగభూషణంకు పదవి దక్కడం పట్ల నాగులాపల్లిలో డొక్కా శివకుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్లు పంచారు. సమర్ధుడైన నాయకులు డొక్కా నాగభూషణం కు పదవి దక్కడం ఆనందంగా ఉందని, దళితులకు మేలు జరుగుతుందని శివకుమార్ అన్నారు.

## నేడు భారీ అంబళం పూజ

అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



శబరిమల అయ్యప్పస్వామి పుణ్య క్షేత్రం ఆచారం ప్రకారం మున గపాకలో శనివారం భారీ స్థాయిలో స్వామి వారికి అంబళం పూజ జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. రాత్రి 7 గంటలకు ప్రారంభం కానున్న పూజకు అయ్యప్ప మాల ధారణ చేసిన పరిసర ప్రాంతాల భక్తులు పాల్గోవాలని కోరారు.

## నాగ జగదీష్ సహకారం మరువలేనిది

అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



పార్టీలో తన ఎదుగుదలకు బుద్ద నాగ జగదీశ్ అందించిన సహకారం మరువలేనిదని రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ను కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ప్రగడ సత్కరించారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వంపై అనేక పోరాట ఉద్యమాలు మా ఎలమంచిలి నియోజక వర్గంలో నిర్వహించి సహకరించి అన్ని విధాల నన్ను ప్రోత్సహించారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ పదవి రావడానికి సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

## దర్యాప్తు కేసులను సమీక్షించిన జిల్లా ఎస్పీ


అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, పోక్సో కేసులు, మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధికా రులతో సమీక్ష జరిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికా రులతో సమీక్షించి కేసులను త్వరితగతిన ఛేదించాలని అన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఇప్పటి వరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న కేసుల గురించి వాటి స్థాయిల గురించి తెలుసుకున్నారు. మహిళలు /బాలికల మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఆచూకీ తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ నేతృత్వంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పర్యవేక్షణలో సంబంధిత కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను సూచనలు ఇచ్చారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసులను సాంకేతిక, ఆధునిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేసి పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అనుసంధానంతో కోర్టులలో నేరాభియోగ పత్రాలను త్వరితగతిన సమర్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ మూర్తి, జిల్లాలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుమ్మడమ్మల పండగ

ఎలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కుటుంబ ఇలవేల్పు ఆయన శ్రీ శ్రీ గుమ్మడమ్మల అమ్మవారి పండుగ శుక్రవారం ఉపవాస దీక్షలతో ఊరేగింపుతో ముగిసింది. ఈ దీక్షలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తో పాటు తండ్రి సత్యనారాయణ సోదరులు సతీష్ కుమార్ రవి కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో జిల్లా స్థాయి, కోలాటం పోటీలు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కోలాటం పోటీలు చూసేందుకు చుట్టుపక్క గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఊరేగింపులో చిటికెల భజనలు, తీన్మార్, తప్పిడి గుళ్ళు, గరిడీలు, కేరళ కుట్టి మేళాలు, పురవీధుల్లో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరపు కుటుంబ సభ్యులతో పాటు నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా..

### ప్రతిరోజు తాగునీటిలో క్లోరినేషన్ తనిఖీ : ఏఈ గణపతి సుబ్బారావు



ఎలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు మున్సిపాలిటీ వాటర్ వర్క్స్ ఏఈ గణపతి సుబ్బారావు తెలిపారు పట్టణంలో రంగా వీధిలో తాగునీటిలో క్లోరినేషన్ తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వాటర్ ట్యాంకులో క్లోరినేషన్ కలిపారో లేదో తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. తరచూ వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా అమ్మవారి శత జయంతి ఉత్సవాలు



అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు కార్తీకపౌర్ణమి సందర్భంగా ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహంతో నగర సంకీర్తన జరిగింది. అమ్మవారి నామ సంకీర్తనలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. మూల విరాట్‌కు పంచామృత అభిషేకం, నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించారు. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి అష్టోత్తర149 కలశములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్ర హెూమం అష్టలక్ష్మి మూలమంత్రం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు కటకం లక్ష్మణరావు గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆసక్తికరంగా చిన్నారుల ప్రశ్నావినోదం

పాయకరావుపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



ఈనెల 14న పాయకరావుపేట శాఖాగ్రంధాలయంలో అట్టహాసంగా ప్రారంభమైన 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు అనూహ్యమైన స్పందన నడుమ రెండురోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం గ్రంధాలయ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో వివిధ పాఠ శాలల విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగంలో ప్రశ్నావినోదం (క్విజ్) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలుగు ఉపాధ్యా యుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులకు అభ్యసనంపై ఆసక్తి పెరగడానికి ఇవి దోహద పడతాయన్నారు. పురాణ, ఇతిహాసాలులో అంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్, గణితం వంటి వాటిపై క్విజ్ నిర్వహించారు. పాయకరావుపేట శాఖా గ్రంధాలయంలో విద్యార్థుల జ్ఞానానికి దోహద పడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రంధాలయాధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ మధ్యాహ్నం వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించడమైనది. విజేతలకు ఈనెల 20న ప్రముఖులు చేతులమీదుగా బహుమతులు, ప్రశంసా పత్రములు అందజేయబడునని తెలియజేశారు. విశ్రాంత అధ్యాపకులు సీతారామయ్య, అచ్యుత రావు, సీతారామ మూర్తి, తేజోమూర్తుల వేంకటేశ్వర రావు, వాసుదేవరావు, యోగా గురువు ప్రసాద్ పాల్గొన్నారు.

## గెడ్డపాలెంలో చోరీ..

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం కర్రి శాంతి కుమార్ ఇంట్లో శుక్రవారం చోరీ జరిగింది. ఈ నెల 9న శాంతి కుమార్ బంధువు ఒకరు చనిపోవడంతో, కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లకుండా బయటే ఉంటున్నారు. ఆచారం ప్రకారం అనుకున్న రోజులు పూర్తికావడంతో శుక్రవారం ఉదయం ఇంటిని శుభ్రం చేయడానికి శాంతి కుమార్ మేనకోడలు వెంకట నవ దుర్గ కి చెప్పారు. ఆమె శుభ్రం చేయడానికి ఇంట్లో కి వెళ్ళగా వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో కుటుంబ సభ్యులకు చెప్పగా, వారు ఇంట్లో పూర్తిగా పరిశీలించారు. బీరువాలో ఉన్న బంగారాన్ని తనిఖీ చేయమని చెప్పడంతో బీరువా, మంచం పరుపు కింద పరిశీలించగా బంగారం వస్తువులు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. లోబో దిబోమంటూ స్థానిక పోలీసులను సంప్రదించారు విషయం తెలుసుకున్న సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావులు కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విభీషణరావు తెలిపారు

## చిల్లిపల్లిని సత్కరించిన “బోడపాటి”

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ని విజయవాడలోని మర్యాదపూర్వకంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం బోడపాటి శివదత్ ఆయనను ఘనంగా సత్కరించారు.

## ఘనంగా గిరిజన దినోత్సవం

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా మండలంలోని చీడిక గ్రామంలో శుక్రవారం ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నిర్వహించారు. గిరిజన గౌరవ దినోత్సవం గ్రామసభ కార్యక్రమం ఎంపిడిఓ దెందుకూరు సీతారామ రాజు ఆధ్వర్యంలో ముందుగా ప్రభుత్వం గిరిజనుల కోసం ఎటువంటి సం క్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతుంది అనేది వివరిస్తూ భగవాన్ బిర్స ముండా చేపట్టిన అనేకమైన కార్యక్రమా లపై కట్టు బడిన విధానం పైన ప్రతిజ్ఞ నిర్వ హించారు అనంతరం ప్రభుత్వం చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్య క్రమాలను వివరించారు. గిరిజన నాయకులతో పాటు కార్యదర్శి నరసిం హారాజు సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు..

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని ఉపమాకతో పాటు పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో మారు మ్రోగాయి. దీపారాధన చేసి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉపమాక శివాలయంలో వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో క్యూలైన్లో స్వామివారి దర్శించుకుని పూజా కార్యక్రమంలో నిర్వహించారు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి ఆరాధన నిర్వహించారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన జూనియర్ లెక్చరర్

### పరిష్కారాన్ని కృషి చేస్తా: మంత్రి హామీ

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



డిపిసి ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘము ఆధ్వర్యంలో జూనియర్ లెక్చరర్ల సమస్యలపై శుక్రవారం సచివాలయం లో రాష్ట్ర పౌర సరఫరాల డైరెక్టర్ బోడపాటి శివదత్ అద్వర్యంలో మంత్రి సంఘ నాయకులు మురళీధర్, నాగ సురేష్, సతీష్, రామేశ్వరరావులు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కలిసి సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో ఎన్నికల కోడ్‌కు ఒక రోజు ముందు సీనియారిటీని పక్కన పెట్టి 197 జూనియర్స్ లెక్చరర్లుకు ప్రిన్సిపాల్స్‌గా అక్రమ ప్రొమోషన్స్ కల్పించి అన్యాయం చేశారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 24 సంవత్సరాల నుండి ఒకే క్యాడర్‌లో ఎలాంటి ప్రమోషన్ లేదని, ఇంటిగ్రేటెడ్ సీనియారిటీలో ఉన్న తమకు ప్రమోషన్ విషయంలో జరిగిన అన్యాయం జరిగిందని మంత్రికి వివరించగా స్పందించిన మంత్రి మనోహర్ సమస్య పరిష్కారం కోసం హెచ్ఆర్‌డిఏ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బోడపాటి శివదత్తు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్‌కు సంబంధించిన పలు విషయాలు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌తో మాట్లాడారు. డీలర్ల సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు నాదెండ్ల మనోహర్ శివ దత్తును అభినందించారు.






## టీడీపీలో పలువురు చేరిక.. ఆహ్వానించిన హెూంమంత్రి “అనిత”

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



కోటఉరట్ల మండలం సుంకపూరు గ్రామా నికి చెందిన పలువురు వైసీపి నేతలు, కార్యకర్తలు విజయవాడలో హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి అనిత వారికి పసుపు కండువాలు వేసి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. సుంకపూరు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎం.పి.పి బాపన్ననాయుడు, మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ, వార్డు మెంబరు దేవుడు,మాజీ విద్యాకమీటి చైర్మన్ జోగేశ్వరరావు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టిడీపిలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో కోటఉరట్ల టిడిపి మండల అధ్యక్షులు జానకి శ్రీను, సీనియర్ నాయకుడు బాస్కరరావు ఉన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు మొదటి స్థానం

ఎలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ గుమ్మడమ్మలు తల్లి అమ్మవారి పండుగ మహెూత్సవ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలు హెూరా హెూరీగా జరిగాయి. మొదటి స్థానం ప్రకాశం జిల్లా, రెండో స్థానం ఈస్ట్ గోదావరి, మూడో స్థానం విశాఖపట్నం.. జిల్లాస్థాయి కోలాట పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొనగా ఫైనల్ గా మొదటి బహుమతి శ్రీ లలితా మాత కోలాట సంఘం దిమిలి రాంబిల్లి మండలం, రెండవ బహుమతి నూకాంబిక జంట కోలాటం బుచ్చయ్యపేట, మూడో బహుమతి జై సీతారాం కోలాట బృందం, నాలుగో బహుమతి గంగాలమ్మ తల్లి కోలాట బృందం అనకాపల్లి. గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే సుందర విజయకుమార్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినవారు మంచి ప్రతిభ కనబరిచారని ఓడినవారు తిరిగి గెలుపుకు కృషి చేయాలని మంచిగా సాధన చేయాలని అమ్మవారు ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుందరపు సత్యనారాయణ, సుందరపు రవికుమార్, కుటుంబ సభ్యులు, జనసేన, టిడిపి, బిజెపి, నాయకులు పాల్గొన్నారు

## శ్రీ కోదండరామ ఆలయంలో దే దివ్యమైన జ్వాలాతోరణం

గొలుగొండ నవంబర్ 15, ప్రభాతవార్త



కార్తీక పౌర్ణమి సందర్భంగా జానకిరాంపురం శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో జ్వాలా తోరణం దేదివ్యమానంగా వెలిగించారు. గత నాలుగేళ్లుగా కొనసాగుతూ వస్తున్న జ్వాలా దీపం.. జ్వాలా తోరణం లో కోదండ రాముడు ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎంతో వైభవంగా జరిగిన పల్లకి ఊరేగింపులో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా భారీగా తరలివచ్చి జోల తోరణం ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొని పరమేశ్వరుడు నామ జపంతో మారుమోగారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కోదండరామ ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్వాలాతోరణం, ఆకాశదీపం, 365 వత్తుల వెలిగించడం భక్తులు పాల్గొని తరించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా జరుగుతున్న జ్వాలాతోరణం కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు యువకులు, ఇతర గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన : గ్రంథాలయాధికారి కె.జనార్ధన్

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలో నక్కపల్లి, చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయాలలో 57వ జాతీయ గ్రంధా లయ వారోత్సవాలలో భాగంగా నిర్వహిం చిన పుస్తక ప్రదర్శన పలువురునాకట్టుకుంది. చిన దొడ్డిగల్లులో గ్రంధాలయ అధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో ప్రతీ ఒక్కరూ గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికి కావల సిన పుస్తకాలు గ్రంధాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. జాతీయ నాయకుల చరిత్ర పుస్తకాలతో పాటు, వేమన, సుమతి శతకాలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సభ్యులు ఎ.అప్పారావు, సిబ్బంది రమణమ్మ, పాఠకులు పాల్గొన్నారు. నక్కపల్లి శాఖాగ్రంధాలయంలో లైబ్రేరియన్ గోవిందేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన లో పలువురు పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణకు ఘన సత్కారం

అనకాపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త



గవరపాలెం గౌరీ సంఘ అయ్యప్ప దేవాలయం, గౌరీ రైతు సంఘం ఆశ్రమంలో విల్లూరి హరి కృష్ణకు ఘన సత్కా రం ఏర్పాటు చేశారు. గురుస్వాములు మల్ల నరసింగరావు, కాండ్రే గుల సీతారాం బాబ్జి దాసు, మల్ల సురేంద్ర గురుస్వాముల ఆధ్వర్యంలో రైతు సంఘం ఆశ్రమం అయ్యప్ప స్వామి భక్తులు సమక్షంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణను ఘనంగా సత్కారించారు. 100 పైగా అయ్యప్ప మాలధారణ భక్తులు, ఇతర ఆత్మీయ మిత్రులు హరికృష్ణ ను అభినందించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన నాయకుడుగా గుర్తింపు ఉండడంతో ఈ అవకాశం లభించిందని హరికృష్ణ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలతో పార్టీకి పనిచేస్తున్న నన్ను గుర్తించి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, భీమరశెట్టి రాంకీలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగిం చారని దీనిని నిలబెట్టుకుంటాను అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను కూటమి నాయకులను కలుపుకొని పనిచేస్తానన్నారు. కొణతాల శివకుమార్ (రాజా), శంకర్ బాబు మాస్టర్, ఆడారి శంకర్, కొణతాల అప్పలనాయుడు, మద్దాల బోగ లింగేశ్వరరావు, మల్ల సంతోష్, బుద్ధ శ్రీనివాసరావు, కడిమిశెట్టి గణేష్, కాండ్రేగుల నాగప్రసాద్, యల్లపు చక్రవర్తి, అధిక స్థాయిలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెంలో బిర్స ముండా జయంతోత్సవాలు



కొయ్యూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

బిర్సముండా జయంతి ఉత్సవాలను శుక్రవారం రాజేంద్రపాలెం గ్రామ పంచాయితీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసాచట్టం ఉద్దేశాలు, ఎఫ్ఆర్ఎ అటవీ హక్కుల చట్టం గూర్చి, గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక గూర్చి, అలాగే పంచాయితీ దెవలప్మెంట్ ఇండెక్స్ గూర్చి, చెట్టుకి అమ్మ పేరు పెట్టి సంరక్షించు కోవడం వంటి విషయాలు గురించి వక్తలు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబాటి నూకాలమ్మ, పీసా కమిటీ కార్యదర్శి కాకర స్వామినాయుడు, పంచాయితీ కార్యదర్శి మౌనికా కమల, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి, వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బెల్ట్ జోరు



ఎటపాక, నవంబర్ 15, ప్రభాతవార్త

గ్రామాల్లో బెల్ట్ షాపుల పోరు జోరుగా సాగుతుంది. నెల్లిపాక, ఎటపాక మధ్య గ్రామాల్లో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా దర్జాగా వర్ధిల్లుతుంది. దాడులు జరిగిన ఆగదు మా ఈ బెల్ట్ దందా అంటున్న అక్రమ బెల్ట్ నిర్వాహకులు. మద్యం దుకాణదారులు అక్రమ బెల్ట్ షాప్‌లను ప్రోత్సహిస్తున్నారా అన్నదానికి అవుననే అనిపిస్తుంది. మద్యం షాపులు నుంచి బెల్ట్ షాపులకు మద్యం అమ్మకాలు జరగడం లేదు అని షాప్ నిర్వాహకులు తెలిపినప్పుడు బెల్ట్ షాపు ల్లోకి ఎలా మద్యం వస్తుంది అన్నది ప్రశ్నగా మిగిలిపోయింది.మద్యం షాప్‌లో సిట్టింగ్ అనుమతి లేనప్పుడు నిబంధనలకు విరుద్ధంగా ఎలా సిట్టింగ్ ఏర్పాటుకు చేశారు పలువురు విమర్శిస్తున్నారు. ఈ అక్రమ బెల్ట్ షాప్‌ల వల్లన మందు బాబులు మద్యానికి బానిసలు గా మారి వారి జీవితాలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మద్యం షాప్ గుత్తే దారులకు బెల్ట్ షాప్ నిర్వాహకులకు మధ్య సమావేశాలు కూడా నడిచాయని విశ్వసనీయ సమాచారం. సిఎం ఆదేశాలను కూడా అధికారులు బేఖాతరు చేస్తూ బెల్ట్ నిర్వాహకులకు అండదండలుగా ఉన్నారు అన్న విమర్శలు కూడా లేకపోలేదు. అధికారులు ముడుపులు మత్తులో ఉన్నారా అన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు బెల్ట్ దందా పై దృష్టి పెట్టాలి అని అక్రమ మద్యం షాప్‌ల నియంత్రణతో పాటు నాటు సారా అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రత్నంపేటలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి



కొయ్యూరు, నవంబరు15, ప్రభాతవార్త

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని రత్నంపేట పంచాయితీ కేంద్రంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రీమల చందరరావు ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గిరిజన చైతన్య స్పూర్తి భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ-బిర్సా ముండా జయంతి దినాన్ని జాతీయ గౌరవ దివస్‌గా జరుపుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోడీజీ పిలుపిచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద దూరి నూకరాజు, దూరి భవాని, అరిమెల ఈశ్వరరావు, తౌడమ్మ, పప్పుల వెంకటేష్, చిన్నారులు పాల్గొన్నారు.

## డాక్టర్ అర్జునరావు నేతృత్వంలో శిశు మరణాల సమీక్ష



మోతుగూడెం, నవంబరు 15, ప్రభాతవార్త

రాష్ట్ర శిశు ఆరోగ్య సంచాలకులు డా.అర్జునరావు శుక్రవారం మోతుగూడెం ఎస్టీ కాలనీ మరియు పొల్లూరు గ్రామాల్లో శిశు మరణాల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేస్తూ వివిధ కుటుంబాలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం హోమ్ బేస్ట్ న్యూబార్న్ కేర్, హోమ్ బేస్డ్ యంగ్ చైల్డ్ కేర్ (హెచ్ బిఎన్ సి) సందర్శనల నివేదికలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాలు పకడ్బందీగా అమలవుతున్నాయా అని తనిఖీ చేశారు.అలాగే ఆంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార పంపిణీ ప్రాముఖ్యతను వివరించి, పిల్లల పౌష్టిక స్థితి మరియు రొటీన్ టీకాకరణపై అవగాహన కల్పించారు. డాక్టర్ అర్జునరావు మాట్లాడుతూ శిశువులకు సకాలంలో పోషకాహారం రొటీన్ టీకాలు అందించడం ద్వారా మరణాలు తగ్గించవచ్చు. ఎవరైనా పిల్లల ఆరోగ్య సమస్యలు గమనిస్తే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలి అని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్యాధికారి డా. పి. పుల్లయ్య, జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం, వైద్యులు డాక్టర్ ప్రజ్ఞా డాక్టర్ నఫియా పర్యవేక్షకులు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండ 150వ జయంతి



రంపచోడవరం, నవంబర్ 15, ప్రభాతవార్త


అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం రంపచోడవరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలు ఉన్నత పాఠశాల నందు శ్రీ భగవాన్ భిషముండ జయంతి ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ముందుగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి.బుల్లయ్య ఉపాధ్యాయ సిబ్బంది చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారి కాలంలో గిరిజనులకు జరుగుతున్న టువంటి అన్యాయాల పైన మోసాల పైన అతి చిన్న వయసులోనే బ్రిటీష్ వారిపై పోరాటాలు చేసి గిరిజన హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని తెలియజేశారు ఇప్పటికీ చదువు లేకపోవడం గిరిజనులు అనేక మోసాలకు గురవుతున్నారని చదువు లేకనే మన గిరిజనులు మోసపోతున్నారు. విద్యార్థులుగా మీరం దరూ మంచిగా చదువుకొని తమ గ్రామంలో జరిగేటువంటి మోసాలను అరికట్టాలని తెలియజేశారు. ఆదివాసులుగా మనము మన పోరాట వీరులను గౌరవించే సంస్కృతిని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడబాల రాంబాబు, ఉలుగుల సుగంధర్ రెడ్డి, జి.ధరినిధర్ శివకుమార్ పిడి సత్యవేణి, ప్రభాకర్ రెడ్డి, ధనుష్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవన్ బిర్సా ముండా జయంతి



డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వా పంచాయితీ గ్రామ సచివాలయం పరిధిలో దేవుడివలస రచ్చబండ వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పి.సోయిత మాట్లాడుతూ ఈ జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా అభినందనీయమని ఆమె అన్నారు. పంచాయితీ కార్యదర్శి యల్ల సుధా, వైసీపీ సీనియర్ నాయకుడు అశోక్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది నంద, రవి, రత్నకుమారి, రాములమ్మ, సంజీవ్, సీతమ్మ, మాజీ ఎంపీటీసీ దేవిడ్ రాజు, ఆశ కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## శాఖ గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన

డుంబ్రిగుడ రూరల్, నవంబర్15, ప్రభాతవార్త

మండలంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శాఖ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహిస్తున్నామని ఇందులో పాల్గొని వారి వారి నైపుణ్యతను చాటుకోవాలని ఆమె అన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం



డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అడపవలస జిపిఎస్ పాఠశాలలో ఐసిఆర్ స్పోర్ట్స్ జోనల్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 14 వరకు ఆటల పోటీలను నిర్వహించి శుక్రవారం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఐసిఆర్ స్పోర్ట్స్ జోనల్ కమిటీ కన్వీనర్ బి.అనిల్ కుమార్ విద్యార్థులకు ప్రైజ్ మనీతో పాటు మెమొంటోలను అందజేశారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించి రాణించాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసానికి ఎంతో దోహదపడతాయని

## పీహెచ్‌సీని సందర్శించిన ఐక్యూ ఏఎస్ వైద్య బృందం



డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఢిల్లీ నుంచి ఐక్యుఏఎస్ వైద్య బృందం డాక్టర్ రాజేష్ కన్నా, డాక్టర్ సుశీల శుక్రవారం పర్యటించి సందర్శించారు. వారికి స్థానిక వైద్య అధికారి పి.రాంబాబు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గిరిజన సంప్రదాయమైన దింసా నృత్యం ప్రదర్శిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల సౌకర్యాలుపై, మందుల గదులు, ఓపి తో పాటు గర్భిణీ ప్రసవాలుపై అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ముజీబ్, అంబిక, ఎంపి హెచ్ ఈవో శౌరి, వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున పది మొక్కలు నాటుదాం..



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవ పథకం ఆధ్వర్యం లో పుట్టిన రోజున పది మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ నేతృత్వంలో నిర్వహించారు. జాతీయ సేవా పథకం యూనిట్ 2 ప్రోగ్రాం అధికారి వై.విజయలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) అందించిన పది పారిజాతం మొక్కలను కళాశాలలో నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ వైవిజయలక్ష్మి మాట్లాడుతూ తన ప్రతి పుట్టినరోజున మొక్కలు నాటే కార్యక్రమం చేస్తూ ఉంటారని, విద్యార్థులు అందరూ కూడా తమ పుట్టిన రోజున 10 మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి అన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ పి.నాగబాబు మాట్లాడుతూ గ్రామాల్లో సైతం వాలంటీర్లు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగిస్తూ శుభకార్యాల్లో మొక్కలు నాటడం సాంప్రదాయంగా అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ ఎం అనిత కుమారి, అధ్యాపకులు బి .లచ్చన్న, వి కామేశ్వరరావు, ఎస్.అప్పారావు ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి..



రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త

సోషల్ మీడియా పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని జడ్డంగి ఎస్.ఐ చిన్న బాబు సూచించారు. శుక్రవారం అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహనను కల్పించారు. సైబర్ నేరాలు, ఆన్ లైన్ అప్పులు, ఆన్‌లైన్ మోసాలు, ఆన్ లైన్ గేమ్స్ పట్ల వివరించారు. ర్యాగింగ్ జోలికి పోరాదని తెలిపారు.ఎస్.ఐ చిన్నబాబు, హెడ్ కానిస్టేబుల్ శాస్త్రి, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ వార్డెన్ జె. వెంకట లక్ష్మి, ఉపాధ్యాయులు జె. డి.ఎస్ విజయకుమారి, జె. వీరలక్ష్మి, కె. ఆశ, కె.కుమారి, పాల్గొన్నారు.

## చిత్ర, విచిత్ర లేఖనంలో 'దిట్ట'...!

### జిల్లాస్థాయి ప్రథమ బహుమతి అందుకున్న గిరిసూర్యప్రకాష్



కొయ్యూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

అరుదైన, ఆకర్షణీయమైన చిత్రాలను గీస్తూ, చూపరులను విచిత్రానికి గురి చేసే ఆ కుర్రాడు చిత్రలేఖన పోటీల్లో ప్రథమ బహుమతి అందుకున్నాడు. కొయ్యూరు గ్రామానికి చెందిన వాసా సురేష్, సింధు దంపతుల కుమారుడైన వాసా గిరి సూర్యప్రకాష్ అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, కృష్ణదేవిపేట సెంటెన్స్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నాడు. పిఆర్టియు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న గిరి సూర్యప్రకాష్, ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. దీనితో పిఆర్‌టియు నాయకులు విద్యార్థి గిరి సూర్యప్రకాష్ ను అభినందించారు. కాగా ఇటీవల స్వగ్రామం కొయ్యూరులో జరిగిన దసరా ఉత్సవాల్లో భాగంగా కొయ్యూరు కనకదుర్గమ్మ ఆలయంలో తొమ్మిది రోజులు అమ్మవారి అవతారాలను చిత్రరూపాలలో గీసి గిరి సూర్యప్రకాష్ భక్తుల మన్ననలను అందుకున్నాడు. చిత్రలేఖనంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి గిరి సూర్య ప్రకాష్‌ను, కుటుంబీకులతోపాటు గ్రామ పెద్దలు ఎంవివి ప్రసాద్, మేడిబోయిన చక్రరావు, సర్పంచ్ మాకాడ బాలరాజు, తదితరులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## అడవుల్లో పులుల వల్లే మానవుని మనుగడ..అటవీశాఖాధికారిణి జి.ఉషారాణి



రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త

అడవుల్లో పులులు వలనే మానవుని మనుగడ అని రాజవొమ్మంగి అటవీశాఖాధికారిణి జి.ఉషారాణి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి అటవీశాఖ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అడవులు పరిరక్షణలో పులులు కీలకమని వాటిని పరిరక్షణ బాధ్యత మన అందరి పైనా ఉందన్నారు. అడవుల వల్ల పర్యావరణ పరిరక్షణ, ప్రాణవాయువు కు దోహదపడతాయన్నారు. రాజవొమ్మంగి అటవీ ప్రాంతం 35వేల800 హెక్టార్లలో విస్తరించి ఉండగా వాటిలో 16 వందల హెక్టార్లలో టేకు వనాలు ఉన్నాయని అన్నారు. 1963 సం.లో 55.5 హెక్టార్ల విస్తీర్ణంలో నాటిన టేకు వనాలు పక్వదశకు వచ్చాయన్నారు. వయ్యాడ, గొంటువానిపాలెం, వీరభద్రపురం అటవీప్రాంతంలో గల 11, 400 టేకు వనాలు నరికి వేలం కేంద్రాలకు తరలించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. వన్యప్రాణులు వేటాడితే అటవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్స్ రాము, సుబ్బయ్యమ్మ, అర్జున్, బాలాజీ పాల్గొన్నారు.

## భవానీ మండల దీక్షలు ప్రారంభం : గురుభవాని టి.సూరిబాబు



రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త

జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం భవానీల మండల దీక్షలకు ఎర్రటి వస్త్రాలను ధరించి మాలధారణ చేపట్టారు. 100 మందికి భవానీ మాలలను వేసి దీక్షా నియమాలను గురుభవాని తోట సూరిబాబు వివరించారు. డిసెంబరు 25 తేదీ వరకూ 41 రోజులు పాటు మండల దీక్షలను చేయాలన్నారు. డిసెంబరు ఒకటో తేదీ నుండి అర్ధమండలి దీక్షలు ప్రారంభమవుతాయని సూరిబాబు వివరించారు. మానవ ప్రశాంత జీవనానికి దీక్షలు చాలా ఉపయోగకరమని సూరి బాబు అన్నారు. దీక్ష పూర్తి అయ్యే వరకూ రోజు కు రెండుసార్లు చన్నీటి స్నానం చేసి అమ్మవారికి పూజను చేయాలన్నారు. అసత్య మాడరాదని, మద్యం, మాంసం, ఉల్లి, మసాలాలు లేని ఒక పూట భోజనం, బ్రహ్మ చర్యం, చాపపై నిద్ర చేయాలని గురుభవాని సూరిబాబు వివరించారు. లబ్బర్తి దుర్గాదేవి ఆలయంలో భవానీలు గురుభవాని మాడెం కళ్యాణం 60 మందికి భవానీలు మాలలను వేసి దీక్ష నియమాలను వివరించారు. భవానీ నామస్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈకార్యక్రమంలో గురుభవానీలు తోట సూరిబాబు, విజయలక్ష్మి దంపతులు, మాడెం కళ్యాణం, భవానీలు పాల్గొన్నారు.

## అదనపుభవనం రోగులకెంతో సౌకర్యవంతం

### పీహెచ్‌సీ ఆవరణలో భవననిర్మాణానికి ఎంపీపీ బడుగు రమేష్ శంకుస్థాపన



కొయ్యూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో అదనపు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ఎంతో శుభ పరిణామమని, ఈ భవన నిర్మాణంతో రోగులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఎంపీపీ బడుగు రమేష్‌బాబు అన్నారు. మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.50లక్షల నిధులతో నూతనంగా మంజూరైన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (బీపీహెచ్‌యూ) భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన స్థానిక పంచాయతీ సర్పంచ్ పీటా సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సంపత్ బాబు, డీఈ రామారావు, సీహెచ్‌వో ప్రశాంత్ కుమార్, జేఈ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబరానంటిన అయ్యప్ప స్వాముల అంబలం పూజ



గూడెంకొత్తవీధి, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలో ఆర్‌వి నగర్ గ్రామంలో స్థానిక అయ్యప్ప భక్తుడు ఆంజనేయులు (అంజి)ఏర్పాటు చేసిన అంబలం పూజ ప్రత్యేక శోభ సంతరించుకుంది.రెండు మండలాల నుంచి భక్తులు భారీగా చేరడంతో అయ్యప్ప నామస్మరణతో దీప కాంతుల నడుమ భక్తుల ఆటపాటలతో అద్భుతమనిపించింది. గురుస్వాములు గంట మురళి, ముక్కలి కామేశ్వరరావు,పైల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక పౌర్ణమి కావడంతో అంబలం పూజకి మరింత వన్నె తెచ్చింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది.




## జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర సహకారంతో సంగంవలసలలో అన్న సమారాధన



ముంచంగిపుట్టు, నవంబర్ 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పనసపుట్టు పంచాయితీ సంగంవలస గ్రామంలో శుక్రవారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ లిశ్రీమతి జల్లిపల్లి. సుభద్ర ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారుగా 800 మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు జల్లిపల్లి మూర్తి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రతి కార్తీక పౌర్ణమి నాడు సంగంవలస గ్రామంలో వెలసిన దేవాలయాల సమూహంలో అన్న సమారాధన ఏర్పాటు చేసి ఇక్కడికి వచ్చే భక్తులకు ప్రసాదంగా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్తీక పౌర్ణమి నాడు సంగంవలసకు ఆంధ్ర, ఒడిస్సా రాష్ట్రాల ప్రజలు అత్యధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని పూజా కార్యక్రమాలకు హాజరయ్యే భక్తుల కోసం ప్రతి ఏటా అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 800 మంది పైగా భక్తులకు అన్న ప్రసాదం అందించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నొయిన, వైయస్సార్సిపి జేసీఎస్ జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పద్మారావు, ఏనుగురాయి సర్పంచ్ నరసింగరావు, జోలాపుట్టు సర్పంచ్ నీలకంఠం, కరిముఖి సర్పంచ్ అర్జున్, వైఎస్ఆర్సిపి నాయకులు జనం తిరుపతిరావు, అప్పారావు, భగత్ రాం, జయదేవ్ దేవా, రాంప్రసాద్, సాధురం, జగన్నాథం, దోడుపుట్టు ఎంపీటీసీ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన అభ్యున్నతే భగవాన్ బిర్సా ముండా లక్ష్యం



కొయ్యూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

గిరిజన అభ్యున్నతే భగవాన్ బిర్సా ముండా ప్రధాన లక్ష్యమని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అన్నారు. బిర్సముండా 150వ జయంతి ఉత్సవాలను శుక్రవారం రేవళ్ల గ్రామ పంచాయితీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసాచట్టం యొక్క ఉద్దేశాలు, ఎఫ్ఆర్ఎ అటవీ హక్కుల చట్టం గూర్చి, గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక గూర్చి, అలాగే పంచాయితీ డెవలప్మెంట్ ఇండెక్స్ గూర్చి, మరియు చెట్టుకి అమ్మ పేరు పెట్టి సంరక్షించుకోవడం వంటి విషయాలు గురించి వక్తలు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, సచివాలయం, అంగన్వాడి, వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుక



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో మాడగడ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా మాడగడ పంచాయతీ పరిధిలోని వంతమూరు గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో సమావేశం మందిరం నిర్మించగా, ఆదివాసి ప్రజా నాయకుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా సర్పంచ్ జ్యోతి మందిరమును ప్రారంభోత్సవం చేసి బిర్సా ముండా మందిరంగా నామకరణం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యంగా ఆదివాసి హక్కులు, చట్టాల కోసం బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాటం చేసి కారాగారంలో కేవలం 25 ఏళ్ల వయసులోనే వీరమరణం పొంది ఆదివాసి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అనంతరం జిపిడిపి 2025-2026 ప్రణాళిక పంచాయతీ పరిధిలో చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ద్వారా స్వీకరించి, వాటిపై చర్చించి ప్రజా ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వైసిపి నాయకులు బాలరాజు వైస్ ప్రెసిడెంట్ కిల్లో గాసి, వార్డు సభ్యులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారులు, వెలుగు అధికారులు, గ్రామ సచివాలయ అధికారులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి



పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త

పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక పౌర్ణమి శుక్రవారం ఘనంగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, దా.తమర్బ నర్సింగరావు, ఆలయ ధర్మకర్త కోట్టగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి దంపతులు కార్తీక పౌర్ణమి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే ఆలయ ఆధ్యాత్మిక సేవా సంఘం సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం జ్వాలతోరణం స్వామివారి పల్లకి సేవ చిన్నారుల చేత సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన నాయకుడు బిర్సా ముండ

### జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,నవంబర్ 15,ప్రభాతవార్త

బ్రిటిష్ వలస పాలనను వ్యతిరేకిస్తూ గిరిజనులకు నాయకత్వం వహించి గిరిజనుల తరుపున పోరాడిన మహా నేత భగవాన్ బిర్సా ముండ గిరిజనులకు ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ ఎఎస్ దినేష్ కుమార్ కొనియాడారు. శుక్రవారం బిర్సా ముండ 150వ జన్మదినోత్సవం పురస్కరించుకుని ఐటిడిఎ ప్రాంగణంలో ఉన్న బిర్సా ముండ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన హక్కులు, అటవీ హక్కులపై గిరిజనులను చైతన్య పరిచారని తెలిపారు. ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాష, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్. సూర్యలక్ష్మి, ఐటిడిఎ ఎపిఓ వెంకటేశ్వర రావు, ఎఓ హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉపసంచాలకులు ఎల్.రజని, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామ సభల ద్వారా గ్రామాభివృద్ధి : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త

భగవాన్ బిర్సా ముండ 150వ జయంతిని పురష్కరిం చుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జన జాతీయ గౌరవ దివస్ క్రింద శుక్రవారం పాడేరు మండలం కిండంగి గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది నవంబర్ 15న జన జాతీయ గౌరవ దివస్ నిర్వహించాలని గుర్తు చేసారు. అందు లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలలో ఆయా గ్రామాలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన వనరులు గుర్తించి అభివృద్ధి చేయడానికి ప్రణాలికాయుతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాల ప్రజలకు పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, 2005 కు ముందునుంచి స్వాధీనంలో ఉన్న భూమికి అటవీ హక్కుల చట్టం కింద హక్కులు కల్పించడం జరుగుతుందని వివరించారు. యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో స్వచ్ఛత మరియు డ్రగ్స్ ఫ్రీ ఇండియా పై ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా బిర్సా ముండ జయంతిని పురష్కరించుకుని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతి అధికారి లవరాజు, డివిజినల్ పంచాయతి అధికారి పి.ఎస్ కుమార్, పిరమాల్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ రెడ్డి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎం పీ పీ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మీకోసంలో 87 ఫిర్యాదులు స్వీకరణ

పాడేరు, నవంబరు15, ,ప్రభాతవార్త



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేధికకు 87 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ సంయుక్తంగా అర్జీదారుల నుండి 87 వినతులను స్వకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, సెరీ కల్చర్ ఎడి అప్పారావు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు జి.డేవిడ్ రాజు, కె.వేణు గోపాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీ, ఎల్ డి ఎం మాతు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, ఐసి డి ఎస్ పి.డి. సూర్య లక్ష్మి, ఏ పి ఓ పి టి జి వెంకటేశ్వర రావు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేల కోట్లతో మారు మూల గ్రామాలకు రహదారులు : కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు, నవంబర్ 15: ప్రభాతవార్త



జిల్లాలోని రహదారి సౌకర్యం లేని మారు మూల గ్రామాలకు రహదారుల నిర్మాణానికి రూ.రెండు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అడుగుతున్నామని, ఏయే గ్రామాలకు ఏవిధమైన రహదారులు కావాలనే దానిపై స్పష్టత ఉండాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంజినీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖల, వివిధ పథకాల ద్వారా నిర్మించనున్న రహదారులు డూప్లికేట్ కాకుండా చూడాలన్నారు. వివిధ ఇంజినీరింగ్ విభాగాల వారు డిపిఆర్, టెండర్ ప్రక్రియ, చెల్లింపులకు అనుసరిస్తున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. పిఎం జన్మన్ కింద పివిటిజి గ్రామాలకు మంజూరైన 185పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జన్మన్ లో కవర్ కానివి ఎన్ఆర్ఇజిఎస్ కింద చేపట్టడానికి ప్రతిపాదిన్చాలన్నారు. కవర్డ్, అన్ కవర్డ్ తో పాటు ఆ రహదారి పరిసరాలలో ప్రభుత్వ భవనాల అవసరాలు, బ్రిడ్జ్, కల్వర్టుల అవసరాలను గుర్తించాలని సూచించారు. ఎంపిడిఓలు గ్రామ సభలు నిర్వహించి డేటా సేకరించాలని, గ్రామ తీర్మానాలు పొందాలని ఆదేశించారు. ఇతర రహదారులకు కలపడానికి వీలు కాని కొన్ని రహదారులను మోటారబుల్ రోడ్లుగా నిర్మించాలని సూచించారు. ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు ఇంజినీరింగ్ పనులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ఇంజినీరింగ్ అధికారులు ప్రతి 15 రోజులకు నిర్మాణ ప్రగతి తెలుసుకునే విధంగా ఫొటోలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాధాన కేంద్రం నుండి ఆర్ అండ్ బి, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ సింహాచలం, అపూర్వ భరత్, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

## కాఫీ మార్కెటింగ్ కు ముందుకు వచ్చిన టాటా సంస్థ: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు, నవంబర్ 15,ప్రభాతవార్త



జిల్లాలోని అరకు కాఫీ ప్రాధాన్యతను పురస్కరించు కుని ప్రముఖ వాణిజ్య సంస్థ అయిన టాటా సంస్థ మార్కెటింగ్ చేయడానికి ముందుకు రావడం హర్షనీ యమని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐటిడిఎలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో టాటా సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంస్థకు కావలసినంత మేర కాఫీ గింజలు అందించడం జరుగుతుందని, సంస్థ ఆశించిన స్థాయిలో గ్రేడింగ్ చేయిస్తామని తెలిపారు. అదేవిధంగా ఆర్గానిక్, ఇనార్గానిక్ వేరు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం సరైన మార్కెటింగ్ లేక గిరిజన రైతులు దళారులను నమ్మి మోషపోతున్నందున నూతన మార్కెటింగ్ విధానాలను అన్వేషిస్తున్నామని ఇటువంటి సమయంలో టాటా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. సంస్థ ప్రతినిధులు కాఫీ లోగో గురించి ఆరా తీయగా కలెక్టర్ స్పందిస్తూ లోగో రూపొందించి కాఫీ రైట్స్ తీసుకుంటామని హామీ ఇచ్చారు. టాటా గ్రూప్ ఎక్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ అమిత్ పంత్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా పాడేరు ఏజన్సీ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ పండుతున్న కాఫీ నాణ్యతలను పరిశీలించామని కాఫీ పంట బాగుండడమే కాకుండా ఆర్గానిక్ విధానంలో పండిస్తున్నారని తెలిపారు. ఐటిడిఎ, జిసిసి తరుపున కాఫీ కొనుగోలు, బ్రాండింగ్ కు సిద్ధంగా ఉన్నామని, రైతులకు అవసరమైన శిక్షణలు అందించి కాఫీ పంటకు అదనపు విలువలు జోడించే విధంగా ఐటిడిఎ, జిసిసి, కాఫీ బోర్డు, రైతులకు అన్నివిధాల సహకరిస్తామని వివరించారు. అరకు కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న విషయాన్ని గుర్తించామని తెలిపారు. భీసుపురం, సుంకర మెట్ట కాఫీ తోటలను పరిశీలించి సంతృప్తి పోదామని వెల్లడించారు. టాటా గ్రూప్ మార్కెటింగ్ లీడ్ మేనేజర్ వెంకటేష్ బాబు, ఐటిడిఎ ఎపిఓ (పిటిజి) ఎం. వెంకటేశ్వర రావు, కాఫీ బోర్డ్ సీనియర్ లైజన్ అధికారి రమేష్, కాఫీ ఎడి అశోక్, జిసిసి పాడేరు, చింతపల్లి డిఎంలు సింహాచలం, దేవరాజు, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు ఎస్బిఎన్ నంద్, రమేష్ కుమార్ రావు పాల్గొన్నారు.

## పాదచారులు బాటపై ఆక్రమణలు తొలగించాలి : తహశీల్దారు అల్లు సత్యనారాయణ

రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తయిన గ్రామాల్లో రహదారికి ఇరుప్రక్కల పాదచారులు నడవడానికి ఏర్పాటు చేసిన (ఫుట్ పాత్)లపై ఏవిధమైన ఆక్రమణలు ఉన్నా వాటిని తొలగించాలని రాజవొమ్మంగి తహ సీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. తహసీల్దారు ఆదేశాలతో రహదారికి చేరి ఉన్న దుకాణాలు, నివాస ప్రాంతాలను ఫుట్ పాత్ లను ఖాళీ చేయాలని రాజవొమ్మంగి, దూసరపాము, జడ్డంగి గ్రామా ల్లో ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వోలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ చెల్లయ్యమ్మ, వీఆర్వోలు సూర్యాకాంతం భారతి, నానాజీ పాల్గొన్నారు.

## రూ.4.50 కోట్లతో ఈ.కొత్తవురు నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన


పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త



పాడేరు మండలం ఇరాడపల్లి పంచాయతి ఈ.కొత్త వురు నూతన బ్రిడ్జి కోసం రూ. 4.50కోట్లతో బ్రిడ్జి నిర్మాణనికి శంకుస్థాపన చేస్తున్న ఇరడాపల్లి పంచాయతీ సర్పంచ్ గల్లెలి ఆశ్వీజ, ఎంపీటీసీ ముదిలి సుబ్బమ్మ, జేఇ సంతోష్, మాజీ పీఈసీఎస్ చైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు గల్లెలి లింగమూర్తి, ముదిలి సత్యనారాయణ, వార్డ్ నంబర్స్ రామలింగం,సురేష్, అర్జున్,సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సమస్య పరిష్కారం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయా గ్రామాల చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కించుర్, గొండెలి పంచాయతి ప్రజలకు మరింత సౌకంగా ఉంటుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులకు సమ్మె నోటీసులు ఇచ్చిన 108 సిబ్బంది

రాజవొమ్మంగి, నవంబర్ 15, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈనెల 25 నుండి సమ్మెలో పాల్గొంటున్నట్లు రాజవొమ్మంగి అంబులెన్స్‌లలో పనిచేస్తున్న 108 సిబ్బంది తెలిపారు. 14న రాజవొమ్మంగి ఎంపీడీఓ ఎల్. యాదగిరేశ్వరరావు, రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు షేక్ కరీముల్లా కు సమ్మె నోటీసులను రాజవొమ్మంగి 108 సిబ్బంది అందజేశారు. నిర్వహణ సంస్థలను మార్పు చేసిన ప్రతిసారి గ్రాడ్యూటీ, ఈఎల్, వార్షిక ఇంక్రిమెంట్లు కోల్పోతున్నామని అన్నారు. నేరుగా ప్రభుత్వమే 108 అంబులెన్స్ లను నిర్వహిస్తే ఇంకా మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తమ సమస్యలను పలుమార్లు యాజమాన్యం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించకపోవడంతో సమ్మెకు వెళుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఇ.యం.టి.లు చిట్టిబాబు, అర్జున్, అశోక్, పైలట్ లు బాపూజీ, మరిడిరాజు, గవ్రరాజు పాల్గొన్నారు.

## పోసాని కృష్ణా మురళిపై కేసు నమోదు చేయాలి

పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త



సినీ నటుడు వైసీపీ నాయకులు పోసాని కృష్ణా మురళి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పోసాని కృష్ణ మురళి 2021 ఏడాది సెప్టెంబర్ 28 వ తేదీన, హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని గత ఏడాది ఫిబ్రవరి 20 వ తేదీన నాటి మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై అసభ్యకర అనుచిత వ్యాఖ్యలు చేశారని అలాగే ఏప్రిల్ 10 వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత విద్యా శాఖ మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోసాని కృష్ణ మురళి పై చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య దేశంలో అప్రజాస్వామిక వ్యాఖ్యలు సరికాదని ఒక్కొక్క వర్గానికి రెచ్చబెట్టే విధంగా అసభ్య పదజాలంతో పోసాని కృష్ణ మురళి వ్యవహరిస్తున్నారని ఇది ప్రజాస్వామ్య దేశంలో మంచిది కాదని నాడు అధికారం అహంకారంతో అధికార దాహంతో ఇష్ట రాజ్యాంగ వ్యవహరించేవారని పోసాని కృష్ణ మురళి వ్యవహారం చూస్తుంటే ఒక రౌడీ ఒక గూండా వ్యవహరించినట్టు ఉందని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి అమరావతి రాజధానిని అభివృద్ధి చేయాలని చూస్తున్న చంద్రబాబుపై పోసాని కృష్ణ మురళి అసభ్య పదజాలాలు వాడటం చాలా బాధాకరమని పోసానిపై తక్షణమే కేసు నమోదు చేయాలని టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అండిభ సర్పంచ్ టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ, ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, ఎస్‌టి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు శోభకోట సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, జనసేన మహిళ నాయకురాలు దివ్య, పాతకోట మాజీ సర్పంచ్ రామలింగం, బిజెపి హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి గంజాయి గంగరాజు, లక్ష్మీపేట మాజీ సర్పంచ్ ప్రసాద్, టిడిపి నాయకురాలు బేబీ, మురళి, తిరుపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు మండలాన్ని సుందరంగా తీర్చిదిద్దుదాం..

చింతూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



చింతూరు మండలాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ కోరారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆయన చట్టి జంక్షన్ లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుండి నేరుగా చింతూరు కస్తూరిబా పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటర్ విద్యార్థులకు సివిక్స్ పాఠాలను బోధించారు. ఐటీడీఏ సమావేశం మందిరంలో చింతూరు పట్టణంలో ఉన్న వ్యాపారులతో సమావేశం నిర్వహించిన ఆయన చింతూరు మండల కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దటానికి అందరూ సహకరించాలని కోరారు. రోడ్ల వెంట చెత్త పడవేయడం, డ్రైనేజీలో చెత్త వేయడం, ప్లాస్టిక్ వ్యర్థం ఎక్కడ పడితే అక్కడ పడవేకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. పిఓ వెంట ఈ వోఆర్ డి మోహన్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 22 తేదీ వరకూ ఉద్యాన పంటల బీమా చెల్లింపు గడువు

రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త



ఈనెల 22 తేదీ వరకూ ఉద్యానవన పంటల భీమా ప్రీమి యంనకు చెల్లింపుకు అవకాశం ఉందని రాజవొమ్మంగి మండల ఉద్యానవన శాఖాధికారి కోలా ముత్తయ్య, ఉద్యానవన సహాయకులు రామరాజు రైతులకు తెలియజేసారు. శుక్రవారం కింద్ర పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ బూసరి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రైతులు సమావేశంలో ముత్తయ్య మాట్లాడుతూ మామిడి, జీడిమామిడి, కూరగాయల పంటలకు ఒక్కో పంటకు రూ. 1,540లు ఎకరానికి ఆన్‌లైన్‌లో జమచేయాల న్నారు. పంటలకు ప్రకృతి వలన నష్టం ఏర్పడినప్పుడు అధికారులు పరిశీలన నివేదికతో పంట నష్ట పరి హారాన్ని పొందవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9493640520కు సంప్రదించాలని రైతులకు రామరాజు తెలియజేస్తున్నారు. ఈసమావేశంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ, ముత్తయ్య, రామరాజు, రైతులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతికి గ్రామ సభలే కీలకం

గూడెంకొత్తవీధి,నవంబర్ 15, ప్రభాతవార్త



మండలంలో స్థానిక పంచాయతీలో కార్యాలయంలో బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలవేసి పుష్పాంజలి ఘటించారు. దేశ స్వాతంత్రంలో పోరాటంలో ఆదివాసీలకు తగిన శిక్ష అందించి బ్రిటిష్ వారిపై పోరాటం చేసే యోధులుగా తయారు చేసినా ఘనత కలిగిన స్వాతంత్ర్య యోధుడు బిర్సా ముండా మాత్రమేనని కొనియడారు. గ్రామసభల ఏర్పాటుతో పల్లెల ప్రగతి సాధ్యపడుతుందని గ్రామసభల నిర్వచనాన్ని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు ఏ విధంగా పొందాలని అంశాలపై అవగాహన కల్పించారు. కూటమి నాయకులు మరియు ఎంపీటీసీలు వివిధ శాఖల సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బి డబల్ ప్లస్ గ్రేడ్ గుర్తింపు

పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో ఇటీవల జరిగిన మూల్యాంకనము, గుర్తింపు ఎస్సెస్మెంట్, అక్రిడిటేషన్‌లో కళాశాల బి ప్లస్ ప్లస్ గ్రేడు సాధించింది. ఈ మేరకు నాక్ నుండి కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టబ్బాయికి సమాచారం ఇచ్చారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలను సి గ్రేడ్ నుండి బి ప్లస్ ప్లస్ గ్రేడ్ వరకు తీసుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రెండు సంవత్సరాలు తీవ్ర శ్రమచేసి 4000 మర్బ్‌కు గాను కళాశాల కు 2893 మార్కులు 2.89 తీసుకు రావడంతో బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అధ్యాపక అధ్యాపకేతల సిబ్బందితోపాటు ఐక్యూఎసి కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు కూడా ముఖ్యపాత్ర వహించి రాని ఏజెన్సీ ప్రాంతంలోని కళాశాల ఇటువంటి గ్రేడ్ సాధించాడము కళాశాల సాధించిన అతి పెద్ద విజయము అని అయన తెలియ చేసారు. ఈబి ప్లస్ ప్లస్ గ్రేడ్‌ను 5 ఇయర్స్ కాల పరిమితి ఇచ్చి నట్టులు ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాలలో పని చేసిన క్రెటిరియా ఇంచార్జిలను, టీచింగ్ సిబ్బందిని నాక్‌కు సహకరించిన వారి అందరూ అభినందిచారు.

## ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 13 దరఖాస్తులు

పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త



శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరమలో నిర్వహించిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కు 13 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులు పరిశీలించిన కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ ఆయా ఫిర్యాదులపై వారంలోగా తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ముందుగా సంయుక్త కలెక్టర్ డా.ఎం.జే అభిషేక్ ఫిర్యాదులు స్వీకరించారు. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి నాలుగు, వైద్య ఆరోగ్య శాఖకు మూడు, విద్యా, పంచాయతి శాఖలకు రెండేసి, రెవెన్యు, విధ్యుత్ శాఖలకు ఒక్కొక్క దరఖాస్తులు అందాయి.



## మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కిల్లు కోటిబాబు

పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విజయ వాడలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర ఎస్టీస్సెల్ సంయుక్త కార్యదర్శి కిల్లు కోటు బాబు కలిసారు. ఈ సందర్భంగా నియోజక వర్గం సమస్యలపై జగన్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు కోటిబాబు తెలిపారు.

## బిర్సాముండా జయంతి కార్యక్రమం

రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త



శుక్రవారం రాజవొమ్మంగి ఏ. పి.గిరి జన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో బిర్సా ముండ 150 జయంతి వేడుకలను ప్రిన్సిపాల్ సుబ్ర మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. బిర్సాముండ చిత్రపటానికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పూల మాలలను వేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1875 సం. నవంబరు 15 తేదీన బిర్సాముండ జన్మించారని, 22 సం. అతి చిన్న వయస్సులో బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటం చేయడం జరిగిందని చరిత్రను విద్యార్థినులకు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం, కె.రమణ, వీరబాబు, సింహాచలం, రమేష్, సురేష్, రవి, బాపన్నదొర, అరుణ క్రాంతి, లోవకుమారి, అచ్చియ్యమ్మ, సత్తిబాబు, రాజేష్, పాపాయ్యమ్మ, విజయదుర్గ, విజయ్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఆయ్

ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం టాలివుడ్ యంగ్ హీరో నార్నె నితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సినిమాని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. థియేటర్లో సూపర్హిట్గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తోందని రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఆయ్ ఈ ఆదివారం 3 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఈ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్గా రిలీజై ప్రేక్షకులను బాగా ఆకట్టుకుందని, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో ఆద్యంతం అలరించి, ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మెప్పించిదన్నారు.

## ఇండియన్ ఒలంపిక్ మెడలిస్ట్స్‌కు సత్కారం

ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త

ఒలంపిక్స్ 2024లో భారత క్రీడాకారుల గొప్ప సామర్థ్యాన్ని ప్రదర్శించి గౌరవనీయమైన స్థానం పొంది ఇతర భవిష్య అథ్లెట్స్‌కు ఆదర్శంగా నిలిచారు. వారి కఠోర శ్రమ, శ్రేష్టత కోస ం వారి నిరంతర కృషికి గుర్తింపుగా, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా వారి భారతదేశపు ఇంటిలిజెంట్ సియువి, ఇండియన్ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ కార్ మార్కెట్‌లో సంచలనం కలిగించిన కొత్త ఎంజి విండ్సర్‌తో ఈ క్రీడాకారులను గౌరవించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. భారతదేశం నుండి ఒలింపిక్ మెడలిస్ట్‌లు పాల్గొని, జావ్‌లిన్ త్రో, పిస్టల్ అండ రైఫిల్ షూటింగ్, రెస్లింగ్, హాకీ వంటి వివిధ క్రీడా కార్యక్రమాలలో పతకాలు గెలిచారు. ఈ గౌరవనీయులైన ఒలంపియన్స్ ఛండీఘర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో కంపెనీ వారి ప్రతినిధుల నుండి తమ కొత్త ఎంజి విండ్సర్స్ తాళం చెవులను అందుకున్నారన్నారు.

## నేటి వేగవంతమైన జీవనశైలి కోసం స్ట్రీక్స్

ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త

స్ట్రీక్స్, హైజీనిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ నుండి ఒక హెయిర్ కలర్ బ్రాండ్, దాని ఆవిష్కరము, సమకాలీన స్టైలింగ్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. ఈ ఆవిష్కరణతో స్ట్రీక్స్ నేటి వేగవంతమైన జీవనశైలి కోస ం ప్రావృత చేయగల, సులభమైన పరిష్కారాన్ని అందిస్తుంది. కేవలం ఐదు నిమిషాల్లో 100% గ్రే రంగు కవరేజిని అందిస్తుంది. సంస్థ ఎండి ధీరజ్ అరోరా మాట్లాడుతూ హెయిర్ కలర్ సెగ్మెంట్‌లో వృద్ధికి దక్షిణ భారతదేశం కీలకమైన డ్రైవర్‌గా ఎదుగుతోందని, ఎస్‌హెచ్‌సి ఆకట్టుకునే వృద్ధితో ఈ కేటగిరిలో అగ్రగామిగా ఉందని, కేవలం రూ.10కి వినియోగదారులకు అనుకూలమైన, సహేతుకమైన ధరకే హెయిర్ కలర్ సొల్యూషన్‌ను అందించడం ద్వారా మార్కెట్‌ను మెరుగుపరిచేందుకు సంతోషిస్తున్నామన్నారు.

## పెదగదిలి శివాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినం పురష్కరించుకొని కార్తీక పౌర్ణమి వేడుకలు ఆలయ అధ్యక్షులు కోల బంగారయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేకువ జాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు .సాయంత్రం ఆలయం వద్ద నిర్వహించిన దీపారాధన, జ్వాలా తోరణంలో భక్తులు అధిక సంఖ్యలో మహాశివున్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార , విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం... సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఓ.ఎ. నెం.2018 యొక్క 1233 లోని ఆర్.పి.నెం.2023 యొక్క 166

బ్యాంక్ ఆఫ్ బరోడా (పూర్వపు విజయా బ్యాంక్), ద్వారకా నగర్, విశాఖపట్నం
వర్సస్
చక్రాల అశ్వనీ కుమార్ & వేరొకరు

టు
(సిడి-1) చక్రాల అశ్వనీ కుమార్, డి.నెం.8-157/12, వేపగుంట, విశాఖపట్నం - 530047.
(సిడి-2) సిహెచ్. ప్రదీప్ కుమార్ రాజు, డి.నెం.8-157/12, వేపగుంట, విశాఖపట్నం - 530047.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం. 1233/2018లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.10,54,767.35 పై (అక్షరాల పది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల అరవై ఏడు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 12.65% చొప్పున నెలవారీ వడ్డీతో మరియు ఖర్చులతో కలిపి తేది:16-11-2018 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 16-12-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 15వ రోజు జూన్ 2024న జారీచేయబడినది).

సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

## వేడుకగా పాలకావిడ్లతో అయ్యప్ప తిరువీధి ఊరేగింపు



**సాలూరు, నవంబరు 15 ప్రభాతవార్త**

సాలూరు పట్టణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీ అయ్యప్పస్వామి కోవెలలో కన్నుల వైభవంగా క్షీరాభిషేకం చేశారు. అందులో భాగంగా పట్టణ ఇంకా సమీప గ్రామాల్లో సన్నిదానంలో ఉనన మాలదారణ చేసిన స్వాములు అత్యంత భక్తి శ్రద్దలతో పాలకావిడ్లతో తిరువీధి ఊరేగింపు నిర్వహించారు. అలాగే మెయిన్ రోడ్డు గుండా అయ్యప్ప స్వామి నామస్మరణ చేస్తూ ఆలయానికి చేరుకున్నారు. ప్రదాన అర్చకులు నారాయణస్వామి చేతుల మీదుగా అయ్యప్పస్వామి విగ్రహానికి క్షీరాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అంతేకాకుండా కేరళ నుంచి వచ్చిన వాయిద్యకారులు తిరువీధి ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## దురిబిలి గిరిజన గ్రామాన్ని సందర్శించిన ఎస్.టి కమిషన్

**కురుపాం, నవంబరు 15 ప్రభాతవార్త**



మండలంలో దురిబిలి గిరిజన గ్రామాన్ని ఎస్.టి కమిషన్ చైర్మన్ డి.వి.జి శంకరరావు శు క్రవారం సందర్శించారు. గిరిజన ప్రజలతో మమేకమై గ్రామంలో ఉన్న గ్రంథాలయంను సందర్శించారు. వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఆదర్శ గ్రామం ఉండటం చాలా సంతోషకరమని గ్రంథాలయంను యువత సద్వినియోగం చేసుకోని పోటీ పరీక్షల్లోకి పెద్దవేయాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ మంచికి వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి, గ్రామ పెద్దలు, ఎస్.సొసైటీ అధ్యక్షుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## బడితోటల పెంపకం ద్వారా పిల్లలకు ప్రకృతికి అనుబంధం

**గరుగుబిల్లి, నవంబరు 14 ప్రభతవార్త**



బడితోటల పెంపకం ద్వారా పిల్లలకూ ప్రకృతికి మద్య అనుబంధం ఏర్పడానికి సరైన పునాది వేయగలుతామని రైతు సాధికార సంస్థ సీనియర్ కన్సల్టెంట్ డి. పారినాయుడు అన్నారు. గరుగుబిల్లిలో పాఠశాల విద్యాశాఖ, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మనబడి మన తోట అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలు నేటి ప్రపంచంలో తక్షణ అవసరాలని, పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థి దశలోనే తగిన అవగాహన కల్పించాల్సి న అవసరముందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు బడితోట, పర్యావరణం అంశాలపై వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులు ఎస్.ఎల్.పాత్రుడు అద్యక్షత వహించిన ఈ సమావేశంలో రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ తుంబలి శివాజి, గరుగుబిల్లి సర్పంచ్, మండల విద్యాశాఖాధికారులు దత్తి అప్పలనాయుడు, కొండలరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పుస్కార గ్రహీత టి.శివకేశవరావు, మర్రాపు మహేష్, పక్కి రవీంద్రనాద్, బొత్స రవికుమార్, మండల రీసోర్స్ పర్సన్ పాల్గొన్నారు.

## ఎర్ర సామంతవలసలో పల్లెనిద్ర





**మక్కువ, నవంబరు 15 ప్రభాతవార్త :**

మండలంలోని పనసభద్ర పంచాయతీ ఎర్ర సామంత వలస ఆశ్రమ పాఠశాలలో పల్లెనిద్రను మండల తహశీల్దార్ షేక్ ఇబ్రహీం నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం ఆయన చేశారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నివసిస్తున్నటువంటి వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులు డైనింగ్ హాలు కింద కూర్చొని భోజనం చేయాల్సిన పరిస్థితి ఉందని, నిద్రించే మంచాలుపైన కింద ఉండటం వలన పైన ఉండే విద్యార్థులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆయన ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి గ్రామానికి సంబందించి కొన్ని సమస్యలను గ్రామస్తులు తహాశీల్దార్ పట్ల ప్రస్తావించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. మళ్ళీ నిద్ర కార్యక్రమంలో తహాశీల్దార్‌తో పాటు ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ పుష్పనాదం పాల్గొన్నారు.

## కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుంది

**చీపురుపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త**



కష్టపడిన వారిని జనసేన పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని చీపురుపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి విసనగిరి శ్రీనివాస రావు అన్నారు. రాష్ట్ర తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవపల్‌మెంటు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన తొలిసారి విజయనగరం జిల్లాకు విచ్చేసిన జనసేనపార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పాలవలస యశస్విని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఎచ్చెర్ల లక్ష్మినాయుడు, చందక బాలు, కనకం నాయుడు, జనసేన శంకర్, కింతలవాసు, సబ్బి సింహచలం, సత్యజి తదితరులు పాల్గొన్నారు.

## మంచి పుస్తకాలు తోడు ఉంటే అపజయాలు ఉండవు

**గుర్ల, నవంబరు 15 ప్రభాతవార్త**



మంచి పుస్తకాలు తోడు ఉంటే అపజయాలు ఉండవని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. వారోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అందరూ సెల్‌పోన్లకి టీవీలకు అలవాటు పడి పుస్తక పఠనం దూరమవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన మంచి కంటే చెడు ఎక్కువగా జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాల్లో మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పుస్తకాలులో నీతి, మంచి, చెడు పత్రిక విలువలు జ్ఞానం, ప్రాచీన కాలంలో చరిత్ర సంఘటనలు తదితర అంశాలు పొందుపరిచి ఉంటాయని చెప్పారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా గ్రంథలయానికి వచ్చి పుస్తకాలు, పేపర్లు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత, బాలలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి ఖాళీ సమయాల్లో గ్రంథాలయంలో గల పుస్తకాలను చదువుకోవాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం రక్త నిల్వలు కొరత ఎక్కువగా ఉందని ఈ నేపథ్యంలో రక్తదానం చేసిన 30 మంది యువతకు ఆయన అభినందించారు. లైబ్రరియన్ రామారావు, ఉపాధ్యాయులు చిన్నాదేవి, గ్రామ సర్పంచ్ ఇజ్జిరోతు ప్రసాద్, ఎంపిటిసి సీతారాం, మాజీ ఎంపిటిసి సూర్యనారాయణ, రిటైర్డ్ ఏపిజీవి మేనేజర్ జగన్నాథరాజు, పద్మలత పాల్గొన్నారు.

## పంచాయతీలు అభివృద్ధిపై వార్షిక ప్రణాళిక

**దత్తిరాజేరు, నవంబరు 15 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీల అభివృద్ధి పరిచేందుకు 2024-25 వార్షిక ప్రణాళికలు తయారు చేయడానికి శిక్షణ తరగుతులు నిర్వహించామని డిప్యూటీ సీఈవో వెంకటరమణ అనానరు. ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో వివిధశాఖాధికారులు, పంచాయతీ క్యాదర్శులు వెల్ఫేర్ అండ్ డిజిటల్ అసిస్టెంట్‌లకు పంచాయతీ అభివృద్ధి పనులపై శుక్రవారం శిక్షణ తరగుతులను డిప్యూటీ సీఈఓ నెహ్రూ చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబందించి ప్రణాళికలు తయారు చేసి యాప్‌లో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన విధులను వివిధశాఖాధికారులతో సమన్వయం చేసుకుని గ్రామాలను అభివృద్ధి చేయాలని ముఖ్యంగా తాగునీరు పారిశుద్ధ్యం మౌలిక సదుపాయాలు కల్పించి ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ సుబ్బరాజు, ఈవోపిఆర్‌డి వాణిశ్రీ, ఎంఓటిఎస్ జగన్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

## క్రీడల్లో కేజీబీవీ విద్యార్థినిలు ప్రతిభ



**మెరకముడిదాం, నవంబరు 15 ప్రభాతవార్త**

ఈ నెల 8,9 తేదీల్లో బీమవరంలో జరిగిన స్కిప్పింగ్ డబుల్ టచ్, మల్కంచ్ క్రీడల నందు స్థానిక కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఎ.సరస్వతి, ఎస్.తేజ బ్రాంజ్ మెడల్ సాధించారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తెచ్చినందులకు ప్రిన్సిపాల్ ఎస్.క.గౌస్య బేగం, పిఈటి బెల్లాన రామలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె నోటీసు

**రామభద్రపురం, నవంబరు 15 ప్రభాతవార్త :**



ప్రభుత్వం 108 ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం తహశీల్దార్‌కు ఆకుల సులోచరాణి సమ్మె నోటీసు అందజేశారు. తమ డిమాండ్ నెరవేర్చకపోతే ఈ నెల 25 నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తమను నేరుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే కాకుండా సర్వీస్‌ను ప్రొవైజెన్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా తమకు జీతాలు చెలి ంచడం బావ్యం కాదని 108 ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఏన్నో ఏళ్ళ నుంచి 108లో పని చేయడమే కాకుండా ఎంతో మంది ప్రాణాపాయ స్థితి నుంచి తప్పిస్తున్నారు. తమకు కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.ప్రభాకరరావు, బండారు సింహచలం, జై శంకర్ తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖండ జ్యోతి ప్రజ్వలన



**శృంగవరపుకోట, నవంబరు 15 ప్రభాతవార్త**

అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ రాజీపేట శ్రీ గాయత్రి తపశ్వి శంబలనగర (నాన్నగారి) ఆశ్రమంలో శుక్రవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించారు. 300 కేజీల ఆవునెయ్యి, 300 మీటర్ల పత్తి, తొమ్మిది కేజీల కర్పూరంతో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఋషి చైతన్యంతో అఖండి జ్యోతి కార ్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఉదయం మూడు గంటల నుంచి మద్యాహ ్నం 12 గంటల వరకు గాయత్రి మాత హోమంతో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రాత్రి ఆరు గంటల ప్రాంతంలో మళ్లీ గాయత్రి మాత అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండి జ్యోతి ప్రజ్వలన కార ్యక్రమం నిర్వహించారు. అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎస్.కోట మండలంతో పాటు విజయనగరం, విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఇక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న శంబలనగరి నాన్నగారి శిష్యులు కూడా హాజరయ్యారు. శంబలనగరి అమ్మవారి ఆధ్వర్యంలో శిష్యులు అఖండ జ్యోతి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. శంబలనగరికి వచ్చిన భక్తుల కోసం మద్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. మొత్తం మీద అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అత ్యంత ఘనంగా జరిగింది.

## ఏనుగువలసలో వరి పంట కోతపై ప్రయోగం

**గరివిడి, నవంబరు 15 ప్రభాతవార్త**



మండలంలోని ఏనుగువలస గ్రామంలో వరి పంట కోతకు సంబందించి వ్యవసాయ అధికారులు ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. పంట కోత ప్రయోగం నిర్వమణ అప్రమత్తంగా నిర్వహించాలని, ఎటువంటి అలసత్వం వహించకూడదని అధికారులు తెలిపారు. 5.5 మీటర్ల విస్తీర్ణంలో 17.965 కిలోలు దిగుబడి వచ్చింది. కాగా ఎకరాకు 20 క్వింటాళ్ల పండే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు, సహయ సంచాలకులు ఎస్.కోటీశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి వి.శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**చీపురుపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త :**

ప్రభుత్వ నిబందనలను అదగమించి ఏ ఒక్కరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్ చక్రవర్తి అన్నారు. శు క్రవారం నాడు చీపురుపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రత్యేకించి ఏ ఒక్కరు బయట షాపులు ద్వారా మద్యం అమ్మకాలు జరిపిన తమకు సమాచారం అందించాలని సందర్భంగా సిఐ కోరారు. బెల్ట్‌షాపుల ద్వారా మద్యం అమ్మకాలు నిషేధం ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన ఏ ఒక్కరూ బయటషాపులు నిర్వహించిన వారిపైన చర ్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో బెల్ట్‌షాపుల నిర్వహణ కోసం వేలం పాటలు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. అటువంటి చర్యలకు ఏ ఒక్కరూ పాల్పడిన చీపురుపల్లి ఎక్సై జ్ సర్కిల్ కార్యాలయానికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా సిఐ కోరారు.

## ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు వేడుకలు

**శృంగవరపుకోట, నవంబరు 15 ప్రభాతవార్త**



బాలల హక్కుల వారోత్స వాల వేడుకలను మండలంలోని భవానీనగర్ శ్రీగౌరీ విద్యానికేతన్ స్కూల్లో ఎస్.కోట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు ఎస్.నాగరత్నం, పి.సుశీల పాల్గొని బాల్య వివాహాలు నిర్మూలన తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు ఎ.బారతి, కె.చంద్రకళ, పి.పద్మావతి పాల్గొనా ్నరు.

## ఆదివాసి యోధుడు బిర్సాముండా : మాజీ డిసిఎం



**సాలూరు, నవంబరు 15 ప్రభాతవార్త :**

బ్రిటీష్ అరాచకాలను ఎదురించిన ఆదివాసీ యోధుడు అడవి బిడ్డల అరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా అని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. శుక్రవారం బిర్సా ముండా 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన గిరిజన నాయకుడు బిర్సా ముండా అని పేర్కొన్నారు. అంతేకాకుండా చిన్నవయస్సులో ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమర ఆదివాసీ యోధుడని ఆయన జయంత్రిని పురస్కరించుకుని నవంబర్ 15 దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ్ దివాస్ జరుపకుంటుందని తెలియజేశారు. వైస్ చైర్మన్ అప్పలనాయుడు, మోహన్, యశోధ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెదఘూశిల రెవెన్యూ పరిధిలో భూ వివాదం

**మక్కువ, నవంబరు 15 ప్రభాతవార్త :**





మార్కొండపుట్టి పంచాయతీ పెదఘూశీల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 80-1లో రెండు ఎకరాల జిరాయితీ భూమి రైతు భాగవతుల నరసింహులు సాగు చేసుకుంటున్నారు. ఈ భూమికి ఆనుకుని ఉన్న భూమి తమదేనని మార్కొండ పుట్టి గ్రామానికి చెందిన కన్నపుదొర సాంబయ్య తదితరులు మద్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం రైతు పంను నాశనం చేస్తున్నారు అన్నందుకు రైతు నరసింహులపై వర్గం దాడి చేసింది. రైతు దాడిలో గాయపడి సాలూరు సి.హెచ్‌సిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తహాశీల్దార్ సంబందిత భూమిని శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. వివాదం సర్దుమనకు పోవడంతో మంగళవారానికి ఇరువర్గాలకు ఆధారాలతో రమ్మని వాయిదా వేశారు. ఈ దాడిపై పోలీసులు కూడా రైతు నరసింహులు ఫిర్యాదు చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## పాల ఉత్పాదకతను 15 శాతం పెంచాలి

**పార్వతీపురం, నవంబరు 15 ప్రభాతవార్త**

జిల్లాలో పాల ఉత్పాదకతను 15శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. ప్రాథమిక రంగాల శాఖలతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పాదకత పెంపు చేయుటకు పశు సంవర్ధకశాఖ అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. అధిక పాల ఉత్పత్తికి జిల్లాకు అనువైన రకాల గోవులను ప్రోత్స హించడం వంటి ప్రక్రియ ద్వారా పాల ఉత్పాదకత అవకాశాలు పెంచాలని ఆయన సూచించారు.

## పేకాటలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

**విజయనగరం, నవంబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి**



పట్టణంలోని ఎస్.వి.ఎన్ నగర్‌లోని సుజాత పంక్షన్ హాల్ నందు నవంబర్ 14న పేకాట ఆడుతున్న వారిపై విజయనగరం డిఎస్పీ ఆధ్వర్యంలో రైడ్ నిర్వహించి పేకాట నిర్వాహకులతో పాటు పేకాట ఆడుతున్న 42 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.17,34,190 నగదు, 49 సెల్‌ఫోన్లు, రెండు కార్లు, రెండు మోటారు సైకిళ్ళు గదులను అద్దెకు తీసుకున్నట్లుగా అగ్రిమెంటు కాపీని సీజ్ చేశామని జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా అర్గనైజ్డ్‌గా పేకాట జరగకూడదని, ఎవరైనా పేకాట నిర్వహిస్తూ, పట్టుబడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. విజయనగరం పట్టణం ఎస్.వి.ఎన్.నగర్ లోని సుజాత పంక్షన్ హాల్‌లో కొంతమంది వ్యక్తులు గదులను అద్దెకు తీసుకుని, పేకాట నిర్వహిస్తున్నట్లుగా గురువారం పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండవ పట్టణ సి.ఐ శ్రీనివాసరావు, ఎస్.ఐ కృష్ణమూర్తి ఇతర పోలీసు బృందంతో రైడ్ చేసి పేకాట ఆడుతున్న మరో 41 మందిని అరెస్టు చేశామన్నారు. పేకాటలో పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.17,34,190లు నగదు 49 సెల్‌ఫోన్లు, రెండు కార్లు, రెండు మోటారు సైకిళ్ళను పంక్షన్ హాలలో గదులను అద్దెకు తీసుకున్నట్లుగా అగ్రిమెంటు కాపీని సీజ్ చేశామన్నారు. పేకాటలో పట్టుబడిన వారిలో విజయనగరం జిల్లాకు చంఎదిన వారు 15 మంది, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆరుగ, విశాఖపట్నంకు చెందిన వారు తొమ్మిది మంది అనకాపల్లి జిల్లాకు చెందిన వారు 11 మంది పార్వతీపురం మన్యం జల్లాకు చెందిన వారు ఒకరు ఉన్నారన్నారు. వీరిలో 14 మంది ఇప్పటికే వివిద పోలీస్టేషన్ పరిధిలో పేకాట ఆడుతూ పలుమార్లు పట్టుబడినట్లుగా కేసులు ఉన్నాయన్నారు. తరుచూ పేకాట ఆడుతున్న వారిపై షీట్లు తెరుస్తామన్నారు. పేకాట నిర్వహించలో పంక్షన్ హాల్ నిర్వాకుల పాత్రపై కూడా విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సిఐలు టి.శ్రీనివాసరావు, ఎ.వి లీలారావు, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధులను సత్వరమే గుర్తించాలి

**గరుగుబిల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త**



వ్యాధులను సత్వరమే గుర్తించాలనే ధ్యేయంగా ఆరోగ్య సర్వేలు వైద్యారోగ్యశాఖ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఎస్ఆర్‌పేట గ్రామ శుక్రవారం ఆకస్మికంతఆ సందర్శించి వైద్య సిబ్బంది చేపడుతున్న ఎన్సిడి2 సర్వేతో పాటుగా ఇతర ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించారు. పూర్తిస్థాయిలో సర్వే చేపడుతున్నారా లేదా సర్వే చేపడుతున్న ఇళ్ల వద్ద ఆయన సందర్శించి వైద్య పరీక్షల నిర్వహణ తీరున పరిశీలించారు. గృహస్తులతో మాట్లాడి ఏవైనా ఆరోగ్య సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంతకముందు చికిత్స పొందుతున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం ఏ మేరకు మెరుగుపడిందో ఆరోగ్య తనిఖీల నివేదికల్లో పరిశీలించారు. ప్రతి రాట్యగ కార్యక్రమాల వివరాలను వెంటనే సంబందిత యాప్ పోర్టల్‌లో ఆన్‌లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడిమిక్ ఈవో సత్తిబాబు,వైద్య సిబ్బంది ఎస్.వి.రమణమ్మ ఎం.ఇంద్రాణి, అంగన్వాడీ సిబ్బంది ఎ.శ్రీలత, ఎం.హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## టిడ్ కో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన కమీషనర్ అప్పలరాజు

**నెల్లిమర్ల,నవంబరు 15 ప్రభాతవార్త**



నెల్లిమర్లలోని నిర్మాణ దశలో ఉన్న టిడ్‌కో ఇళ్ల కాలనీని నగర పంచాయితీ కమీషనర్ కె.అప్పలరాజు శుక్రవారం పరిశీలించారు. ఏ మేరకు నిర్మాణం జరిగింది.మిగిలిన నిర్మానం పూర్తిచేసేందుకు ఇంకాఎంత కాలం పడుతుంది? మౌలిక సదుపాయాలు ఎంత వరకు వచ్చాయి. విద్యుత్ సరఫరా, తాగునీటి పైప్‌లైన్ పనులు ఎలా జరుగుతున్నాయనే అంశాలకు సంబంధించి టిడ్‌కో అధికారి సంచాన వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేసి లబ్దిదారులకు అప్పగించేలా చర్యలుచేపట్టాలని ఆదేశించారు. అలాగే సారిపల్లి గ్రామానికి సమీపంలో విజయనగరానికి చెందిన 2656 లబ్దిదారులకు నిర్మించి అప్పగించిన టిడ్ కో ఇళ్లను కూడా ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆ కాలనీలో మౌలిక సదుపాయాల పరిస్థితి ఎలా ఉందన ్న విషయంపై ఆరా తీశారు. అన్ని ఇళ్లకు ఇంటి పన్నులు వేసేందుకు కూడా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారుఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడ్‌కో అధికారి సంచాన వెంకటరమణ, శానిటరీ ఇనస్పెక్టర ఉమాభాస్కర్,అనిల్ సురేష్ తదితరులు పాల్గొ ్నారు



## గోవింద్‌కు డైరెక్టర్ పదవి పట్ల హర్షం

**గజపతినగరం, నవంబరు 15 ప్రభాతవార్త**

టిడిపి సీనియర్ నాయకుడు , తుమి ్మకాపల్లి మాజీ సర్పంచ్ గుండ్రోతు గోవింద్‌కు రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి వరించడం పట్ల బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గోవింద్‌ను అభినందించారు.

## ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు ముందుకు రావాలి

**గజపతినగరం, నవంబరు 15 ప్రభాతవార్త**



గజపతినగరంలో కార్పస్ జురీస్ లా ప్యానల్ ఉపకార్యాలయం శుక్రవారం ప్రారంభమయింది. ప్రజలకు న్యాయం పట్ల గౌరవం పెరిగేటట్లు , ఆస్థి తగాదాలు , సమాజంలో అసమానతలకు గురవుతున్న కొన్ని సమస్యలు, నేర ప్రవృతి , ఆస్తికి సంబంధించిన విషయాలు తదితర అంశాల బాధితులకు న్యాయ సహాయం అందించడమే దీని ఉద్దేశమని సీనియర్ న్యాయవాది డాక్టర్ ఎంవి రాజారామ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు ప్రతి ఒక ్కరు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్య క్రమంలో మధురిమ,ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయవాది దేవర ఈశ్వరరావు, సునీత, మీనాక్షిరావు, నమ్మి లక్ష్మణకుమార్, ఆదారి సత్యనారాయణ, ఎన్ని కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## 56 మందికి కంటి పరీక్షలు

**చీపురుపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త**



చీపురుపల్లికి చెందిన మానవీయ స్వచ ంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామలింగాపురం గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విజయ నగరానికి చెందిన పుష్పగిరి ఆసుపత్రి సిబ్బంది సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 56 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 22 మందికి కళ్లకు సంబదించిన శస్త్ర చికత్సలు అవసరమని వైద్యులు గుర్తించగా సంస్థ ఆధ్వర ్యంలో ఉచిత శస్త్ర చికిత్స కోసం వారిని తరలించారు. ఈ కార ్యక్రమంలో మానవీతా స్వచ్ఛంద సేవా సంస ్థ అద్యక్షుడు బి.వి.గోవివరాజులు, గ్రామానికి చెందిన పెద్దలు ఇప్పిలి నీలకంతం మాస్టారు, ఇప్పిలి రాము ఉపాల్గొన్నారు.

## నేటి యువతకు స్ఫూర్తి శిఖరం.. బిర్సా ముండా

### వాబ యోగి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



జలుమూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

ఎస్టిమాకివలస గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా బిర్సా ముండా చిత్ర పటానికి పూలమాలవేసి జలుమూరు తహశీల్దార్ జన్ని రామారావు వాబ యోగి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతరానికి, నేటి ఆదివాసి ఉద్యమానికి స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా అని, వాబ యోగి అన్నారు. బిర్సా ముండా 1875 సంవత్సరంలో నవంబర్ 15 జన్మించారు. 1894 అక్టోబర్ 1న బిర్సా ముండా ఆదివాసీ ప్రజలని సమీకరించి బ్రిటిష్ సామ్రాజ్యవాదం దోపిడికి వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడే గొప్ప కథనాయకుడు అయ్యారు బ్రిటిష్ పాలకులు స్థానిక భూస్వాములు గిరిజనుల భూముల ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో బిర్సా ముండా వాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారు ప్రజల హక్కుల కోసం పోరాడారు. బిర్సా ముండ 1890 దేశకం చివరలో ఉల్గాన్ పేరిట బ్రిటిష్ అరాచక శక్తులపై జరిగిన ఒక గొప్ప తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. ఉద్యమానికి నాయకత్వం వహించినప్పుడు ఆయన వయస్సు 19 ఏళ్ల మాత్రమే.. బిర్సా ముండాపై బ్రిటిష్ పాలకులు ఎదిరించి పోరాటం చేయలేక విషప్రయోగం చేసారు. బిర్సా ముండా 9 జూన్ 1900 అమరులైనారు. ఇలాంటి పోరాటయోధుడు జయంతి వేడుకలు ఈ ఎస్టీ మకివలసలో ఆదివాసుల మధ్య జరగడం. ఇక్కడ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం దోహదపడుతుంది. బిర్సా ముండా ఉద్యమాన్ని గుర్తించి ఆయన చిత్రపటం పార్లమెంట్ ఆవరణలో అలాగే రాంచీ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం ఆదివాసి ఉద్యమాన్ని గుర్తించడమే నేటి యువత కూడా ఆయన స్ఫూర్తిదాయకం తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతని కోరారు. పాపారావు, సూర్యనారాయుడు, హరీష్, రెవిన్యూస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ఐ కిరణ్, మండల సర్వేరు తగ్ర నాగేశ్వరరావు, వీఆర్ఓ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారి వేషధారణలు..



శ్రీకాకుళం, నవంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్లో నవంబర్ 14 చిల్డ్రన్ డే సందర్భంగా పలువురు చిన్నారులు చేసిన వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. చిన్నారి చాచర్ల వైష్ణవి గాంధీ తాత వేషధారణను అందరూ మెచ్చుకున్నారు. చిన్నారికి వైస్ ఎంఈఓ బాబూరావు బహుమతి ప్రధానం చేశారు.

## టీడీపీ సభ్యత్వం నమోదుకు సంతకవిటి శ్రేణులు విముఖత!

శ్రీకాకుళం, నవంబర్ 15, ప్రభాతవార్త

కొల్లాకు సముచిత స్థానం రాలేదు అనే వేదనే కారణమా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సంతకవిటి మండలంలో మందకొడిగా కొనసాగుతుంది తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా ఉన్న ఎప్పుడు లేని విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నత్తనడకన సాగుతుంది. గత 37 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి ఈ మండలంలో నియోజకవర్గంలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ కాల్ అప్పలనాయుడు కోళ్ల అప్పలనాయుడు గత కొన్ని నెళ్ల గా రాష్ట్ర, జిల్లాస్థాయిలో కూడా సముచిత స్థానం లభించకపోవడమే కారణమని పార్టీ శ్రేణులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు ఒకసారి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి మరోసారి ఎమ్మెల్యే పదవి ఇచ్చినట్లే ఇచ్చి చేజార్చుకున్నారా దీంతో కొల్లా వర్గీల అప్పటినుంచి నేటి వరకు తీవ్ర అసంతృప్తి ఆవేదనతో కొట్టుమిట్టాడుతున్నారు ఇంతలో మళ్ళీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా లామినేటెడ్ పదవులు పంపిణీ సమయంలో కూడా అన్యాయం జరగడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. గత 37 ఏళ్లుగా శ్రీ పార్టీలో సీనియర్ నాయకుడిగా పార్టీని అంకితభావంతో నమ్ముకున్న వ్యక్తి కళ్లు అప్పలనాయుడుకు పార్టీ పరంగా జరుగుతున్న అన్యాయాన్ని జీర్ణించుకోలేని పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదుకు విముఖత ప్రదర్శిస్తున్నట్లు పార్టీ శ్రేణుల్లో తీవ్రంగా చర్చ జరుగుతుంది ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గంలో ప్రతిసారి సంతకవిటి మండలం చేరిపోవడం పల్లకి మోసే బోయిలా తమ నాయకుడి పరిస్థితి నెలకొందని పార్టీ శ్రేణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పార్టీ అధినేత తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుకలో మనుషుల పేరు ఉంది అని కోళ్ల అప్పల నాయుడుకు ప్రతిసారి అన్యాయం చేస్తుండడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎస్సీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎస్సీ కులానికి చెందిన వారు ఉండగా మళ్లీ అదే కులానికి చెందిన వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వడం బీసీలను విస్మరించడం ఏంటని రగిలిపోతున్నారు ఇప్పటికైనా పార్టీ అధిష్టానం కొల్లా సేవలను పార్టీ కోసం చేసిన అంకితభావం గుర్తించి సంతకవిటి మండలం సముచిత స్థానం కల్పించాలని అప్పటివరకు సభ్యత్వ నమోదుకు దూరంగా ఉండాలని ఆలోచనతో మండల టిడిపి శ్రేణులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.

## జిసిసి సొసైటీ ఎన్నికల సందడి

### నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

సీతంపేట, నవంబర్15, ప్రభాతవార్త

ఏడు సంవత్సరాల తర్వాత సీతంపేట జిసిసి సొసైటీ ఎన్నికలు నిర్వహిస్తుండడంతో సందడి నెలకొంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతంపేట జిసిసి సొసైటీ ఎన్నికలు నిర్వహిస్తుండడం సందడి మొదలైంది ఈనెల 16న ఎన్నికల నామినేషన్ స్వీకరణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు జిసిసి సొసైటీ పరిధిలో 650 మంది సభ్యులు కలిగి ఉన్న సొసైటీ ఎన్నికలు జరుగుతుండడంతో సభ్యులు ఆసక్తి నెలకొంది ఈనెల 18వ తేదీ వరకు నామినేషన్లు వేసుకునే అవకాశం ఉంది 19వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ 25వ తేదీన సొసైటీ డైరెక్టర్ బోర్డు మెంబర్లు సంబంధించి ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లయితే 19వ తేదీనే రిజల్ట్ ప్రకటించే అవకాశం ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు ఏది ఏమైనప్పటికీ జిసిసి ఎన్నికలు కూటమి ప్రభుత్వం వైయస్సార్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉండడంతో ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మేనేజర్ దాసరి కృష్ణ స్పష్టం చేశారు.

## జనవాణి కార్యక్రమంలో సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ వెల్లడి

సీతంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త



జనవాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే వినతుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత కలుగుతుందని పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు గురువారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమం లో రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చినవారు తమ సమస్యలు విన్నవించుకున్నారు తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

## సీతంపేటలో జన జాతీయ దివాస్ క్రీడలు

సీతంపేట నవంబర్15 ప్రభాతవార్త

జన జాతీయ గౌరవ దివాస్ జయంతి సందర్భంగా స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. సీతంపేట క్లస్టర్ పరిధిలో 23 ఆశ్రమ పాఠశాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్, ఆర్చరీ, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.చందర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ వెంకటరావు,భాస్కర్,జగదీష్,రవి, జనార్దన్, రమణ, ఈశ్వర్, కామేశ్వరి, తెలజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి



సీతంపేట నవంబర్15 ప్రభాతవార్త:

సీతంపేట ఐటిడిఏ ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన స్వాతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏవో సునీల్, ఏఏవో విజయారాణి, డిడి సెక్షన్ సూపరిండెంట్ దేశ్, ఇతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రక తీసుకేళ్లెందుకు దారేది

కోటబొమ్మాళి, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలో గల కన్నేవలస గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లడానికి దారిలేకపోవడంతో గ్రామస్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తి శుక్రవారం చనిపోవడంతో స్మశాన వాటికకు వేళ్ళేందుకు దారిలేకపోవడంతో పచ్చని వరి పంటపొలాల మధ్య నుంచి మృతదేహాన్ని తీసుకొని వెళ్ళారు. అనంతరం దహన సంస్కరణలు చేశారు. మృతదేహాన్ని తీసుకొని వెళ్ళడానికి కూడా దారి లేకపోవడంతో గ్రామస్థులు అసహనం వ్యక్తం చేశారు. ఎండా కాలం అయితే ఎలాగో ఓలాగ స్మశాన వాటికకు మృతదేహాన్ని తీసుకువెళుతున్నాం కానీ వర్షకాలం, పంటలు సాగుచేసే సమయంలో మాత్రం నరకం అనుభవిస్తున్నామని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలని ఎన్ని సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపిన పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని ఈ గ్రామం స్మశాన వాటికకు రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## 'సిరిపురం' ఆధ్వర్యంలో భాజపా తీర్ధం పుచ్చుకున్న 50 గిరిజన కుటుంబాలు



కొత్తూరు, నవంబర్ 15,ప్రభాతవార్త:

పాతపట్నం నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ విద్యా పారిశ్రామిక వేత్త సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తూరు మండలం గొట్టిపల్లి పంచాయతీ పరిసర గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలు శుక్రవారం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకొని పార్టీలో చేరినట్లు సిరిపురం వర్గాలు స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.ప్రధానంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ నాయకత్వానికి వారంతా ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో చేరినట్లు సిరిపురం వర్గాలు ప్రకటనలో తెలిపాయి.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక పథకాలు, పార్టీ అవలంబి స్తున్న కార్యక్రమాలకు వారంతా పార్టీలో చేరినట్లు తెలిసింది.బిజెపి గూటికి చేరిన వారందరికీ బిజెపి నేత సిరిపురం తేజేశ్వరరావు సాదరంగా ఆహ్వానం పలికి పార్టీ జెండాలను మేడలో కండువాలుగా వేశారు. అంతకంటే ముందు బిజెపి సీనియర్ నేత సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ కొత్తూరు మండలంలో పార్టీ రోజు రోజుకు బలపడుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేసారు.భారతదేశం ప్రపంచంలోనే పెద్దన్న పాత్ర పోషించటం, ప్రజల్లో పార్టీకి రోజురోజుకు మద్దతు పెరుగుతుండడం ఆనందదాయకమని సిరిపురం తేజేశ్వరరావు అన్నారు.కొత్తూరు మండలంతో పాటు నియోజక వర్గంలోని మిగతా మండలాల్లో కూడా పార్టీని మరింత బలోపేతం చేయడానికి మీ అందరి అండదండలతో అహర్నిశలు కృషి చేస్తాన సిరిపురం తేజేశ్వరరావు తెలియ జేసారని ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి నేత సిరిపురం, సవర నాగేశ్వరరావు, తోయక ఆనందరావు, సవర శంకరరావు, సవర అప్పారావు, సవర ప్రసాదరావు, సవర గంగారావు, భారతీయ జనతా పార్టీ పాతపట్నం నియోజకవర్గ నాయకులు టీ భూపతిరావు, వలురౌతు ప్రసాదరావు, బి భాస్కరరావు, సిహెచ్ బాలకృష్ణ, బడేలా బాబురావులతో పాటు ఆదివాసీ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శోభనాపురం పంటకోత ప్రయోగంలో పాల్గొన్న మాస్టర్ శిక్షకులు

కొత్తూరు, నవంబర్ 15,ప్రభాతవార్త



కొత్తూరు మండలం శోభనాపురం గ్రామంలో ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగుచేస్తున్న జీవమ్మ అనే మహిళా రైతు వరి పంటలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ పంటకోత ప్రయోగంలో 5లి5 మీటర్లో 13.365 గ్రాములు వచ్చినట్లు గుర్తించడం జరిగిందన్నారు. సుమారుగా 26 బస్తాలు దిగుబడి అంచనా వేయటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గడిచిన 4 సంవత్సరాలుగా నవధాన్యాలు సాగు చేస్తున్న ట్లు రైతు తన అనుభవాలాను తెలియజేసారు. కార్యక్రమంలో కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్ సూర్యనారాయణ, యూనిట్ ఇన్చార్జి లు చిన్నమ్మి, గోవింద్, ఐసిఆర్ పి శ్రీనులతో సహా పలువురు రైతులు హాజరయ్యారు.

## ఫిష్ డ్రై ప్లాట్ ఫార్ములకు నిర్మాణానికి భూమి పూజ



సంతబొమ్మాళి, నవంబర్ 15,ప్రభాతవార్త

సంతబొమ్మాలి మండలం మరువాడ పంచాయతీలోని చిన్న మరువాడ సముద్రతీరంలో ఫిష్ డ్రై ఫ్లాట్ ఫార్మ్‌లు నిర్మించేందుకు శుక్రవారం భూమి పూజ చేశారు. పంచాయతీ ప్రతినిధి సూరాడ దాసురాజు కొబ్బరి కాయ కొట్టి ఫ్లాట్ ఫార్మ్ నిర్మణానికి పనులు ప్రారంభ యించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు వేట నుండి తెచ్చిన మత్య సంపదను ఆరబెట్టు కోవడానికి ఈ ఫ్లాట్ ఫారంలు ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం ఈ తీరం రెండు ఫ్లాట్ ఫారంలు నిర్మాణం చేపట్టామని దాసురాజు చెప్పారు. రాబోయే రోజుల్లో మత్స్యకారుల కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య, చొక్కర.చిన్నక్రిష్ణ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన

సంతబొమ్మాళి, నవంబర్ 15,ప్రభాతవార్త



శాఖ గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పుస్తక ప్రదర్శన జరిగింది. స్థానిక ఎంపీడీఓ పి జయంతి ప్రసాద్ ఈ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అలాగే హై స్కూల్ స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగింది. గ్రంథాలయ అధికారి కే రామకృష్ణ నిర్వహించారు. రీడర్స్ ఉమామహేష్ శ్రీధర్ నారాయణ పాల్గొన్నారు.

## నేడు సంతబొమ్మాళి మండల సమావేశం

సంతబొమ్మాళి, నవంబర్ 15,ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన ఉదయం 10గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్నఈ సమావేశానికి గౌరవ సభ్యులంత హాజరు కావాలని అయన కోరారు. అలాగే మండల స్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో విధిగా హాజరుకావాలన్నారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

వీరఘట్టం నవంబరు 15 ప్రభాతవార్త



విద్యార్థులు మాదకద్రవ్యాలకు, చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని ,నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్సై జి. కళాధర్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం సంకల్పం కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థుల భవిష్యత్తుకు నడవడికే ప్రధాన కారణమని దీన్ని విద్యార్థులు అలవర్చుకుంటే అటు తల్లిదండ్రులకు, ఇటు కళాశాలకు మంచి పేరు తెచ్చినట్లు అవుతుందని ఆయన హితవు పలికారు. అలాగే బెట్టింగులు జూదం ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన చెబుతూ క్రమశిక్షణతోవిద్యనభ్యసించాలని తద్వారా భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎస్ఐ సూచించారు. ప్రిన్సిపాల్ త్రినాధ జువాలజీ అధ్యాపకులు మాచర్ల కుమారస్వామి, ఎం. కమల కుమారి సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ డైరెక్టర్ శాంతారామ్ ను సన్మానించిన నాయి బ్రాహ్మణులు

వీరఘట్టం, నవంబరు 15, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ నాయి బ్రాహ్మణుల దిక్సూచి వైద్యం శాంతారాంను శుక్రవారం రాష్ట్ర టిడిపి పార్టీ కార్యాలయంలో నాయి బ్రాహ్మ ణుల సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారంతా శాంతారామును మర్యాద పూర్వకంగా కలిసి తమ కులానికి ఎంతో ఘనమైన కీర్తిని పంచిపెట్టిన కూటమి అగ్ర నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు జీవితాంతం రుణపడి ఉంటామని వారు అన్నారు తమ కులానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చిన చంద్రబాబు నాయుడుకు తమను వెన్ను తట్టి ముందుకు నడిపిస్తున్న మంత్రి లోకేష్ బాబుకు ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు అన్నారు ఈ సందర్భంగా టిటిడి డైరెక్టర్ శాంతారాం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధితో పాటు కుల అభివృద్ధికి పాటుపడతానని ముఖ్యంగా టీటీడీలో సామాన్య భక్తులకు సైతం సులభతరంగా దర్శనమయ్యే విధంగా తమ చైర్మన్ ఆధ్వర్యంలో కార్యవర్గం కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు వెళుతుందన్నారు తనకు జరిగిన సన్మానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సంఘ నాయకులు కొప్పెర్ల నాగరాజు, తరిగొప్పల హుస్సేన్ బాబు ,సగరపు అప్పారావు, తుని శ్రీనివాసరావు, కోటిపల్లి చంద్రశేఖర్ ,కుప్పిలి వెంకట్రావు, ప్రభు, పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం కు చెందిన దల్లవలస శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## నిబంధనలు మీరితే చర్యలు

రాజాం, నవంబర్ 15, ప్రభాతవార్త

రాజాం, ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో రాజాం సర్కిల్ పరిధిలో గల మద్యం దుకాణాల లో విస్తృత తనిఖీ లు నిర్వహించారు. మద్యం షాప్ లో స్టాక్ కు సంబంధించి రికార్డ్స్ పరిశీలించారు. మద్యం ఖచ్చితంగా ఎంఆర్పీ ధరలకే అమ్మాలని అలాగే మద్యం షాప్ కు సంబందించిన అన్ని నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కొత్త మద్యం విధానం లో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన తక్కువ ధర కలిగిన నాణ్యమైన మద్యాన్ని అన్ని మద్యం షాప్ లలో ఉండేలా మద్యం షాప్ ల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సీఐ ఆదేశించారు. ఎక్కడైనా మద్యం ఎమ్మార్పీ ధరల కంటే హెచ్చు ధరలకు అమ్మితే తమకు సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది.

# శ్రీకాకుళం వార్త



## బాలియాత్రకు తరలిరండి...

కోటబొమ్మాళి, నవంబర్ 15, ప్రభాతవార్త

ఈ నెల 17 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు వంశధార నదీ తీరాన శ్రీముఖలింగేశ్వరుని సన్నిధిలో కళింగ సీమ ప్రాచీన సాంప్రదాయం అయిన బాలి యాత్ర పునఃప్రారంభానికి కోటబొమ్మాళి మండలంలోని ప్రజానీకం అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని బాలి యాత్ర కోటబొమ్మాళి ప్రచార కర్తలు ఎల్.కరుణాకర్, మూల తరుణ్‌లు శుక్రవారం పిలుపు నిచ్చారు. గతంలో బాలి యాత్ర శతాబ్దాల తరబడి చేస్తూ ఉండటం వలన ఒరిస్సాలోని మహానది నుండి మన రాష్ట్రంలోని గోదావరి నది మధ్యగల కళింగ సీమ ప్రాంతం సుభిక్షంగా ఉండేదని, దానిని వెనుక బెట్టుట వలన ఈనాడు ఎన్నో విధాలుగా వెనుకబడి ఉందని, ఇది కళింగ సీమకు ఒక శాపం వలన ఇలా జరిగింది అని మరలా బాలి యాత్ర పునఃప్రారంభం జరిగితే ఈ ప్రాంతం అన్ని విధాలా సుభిక్షంగా ఉంటుంది అని వీరు అన్నారు. ప్రపంచానికి సాహసోపేతమైన నౌకాయానం ను పరిచయం చేసిన చరిత్ర కళింగ సీమ ప్రజలదని... పూర్వం ఇండోనేషియాలోని బాలి ద్వీపం కు వ్యాపార నిమిత్తం కార్తీక పౌర్ణమి తరువాత రోజు మన పూర్వీకులు నౌకల్లో పూర్వం కళింగ రాజ్యానికి రాజధాని అయిన శ్రీముఖ లింగం నుండి బయలుదేరి వెళ్ళేవారు. ఈ సాహసవంతమైన యాత్ర విజయవంతం కావాలని మన ఆడపడుచులు అందరూ అరటి తెప్పలపై దీపాలను వంశధార నదిలో విడిచిపెట్టి వీడ్కోలు పలికేవారు. సుదీర్ఘ మైన సాహసోపేతమైన ప్రయాణంలో వివిధ రకాల్కెన ఆపదలు సంభవించి చాలా మంది పరలోక ప్రాప్తిచెందుట జరిగేది.. వీరందరికీ మోక్షప్రాప్తి కలిగి వారి ఆశీస్సులు పొందడానికి బాలి యాత్ర చేస్తుండడం ఆనాటి సాంప్రదాయం..అని మరలా ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం బాలి యాత్ర పునఃప్రారంభం చేయడానికి పెద్దలు నిర్ణయించడం హర్షణీయం అని వారు అన్నారు. ఈ నెల 17 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు యాత్ర ప్రారంభం అవుతుంది అని మండలం నుండి అత్యధికులు హాజరై బాలి యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

## భక్తిమార్గానికి నామస్మరణ విశిష్టమైనది

కోటబొమ్మాళి, నవంబర్ 15, ప్రభాతవార్త

భక్తిమార్గానికి నామస్మరణ చాలా విశిష్టమైనదని ప్రవచనకారులు పొందురుకు చెందిన గీతానందస్వామి టెక్కలికి చెందిన నర్సింహస్వామిలు అన్నారు. కార్తీకమాస చిలుకద్వాదశి సందర్భంగా శుక్రవారం మండలం ఊడికలపాడు శ్రీరామమందిరంలో శ్రీరామక్రిష్ణ రమణాకరుణ గీతాశ్రమంకు చెందిన సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సత్సంగ సమావేశములో వారు పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా రామయణం, మహాభారతం, భగవద్గీతల గురించి వాటిలోని ముఖ్య అంశాలను చక్కగా వివరించారు. సత్సంగ సమావేశానికి హాజరైన సుమారు 3వేలు భక్తులకు కొమనాపల్లి చిన్నబాబు, గురువెళ్ళి అప్పమ్మలు ఆధ్వర్యంలో నారాయణసేవ (అన్నప్రసాదం) నిర్వహించారు. అలాగే ఉదయం 8 గంటలకు కోటబొమ్మాళి అర్యసమాజం వారిచే గాయత్రీ మహాయజ్ఞం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో..

రేగిడి,నవంబర్ 15, ప్రభాతవార్త



చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో అని మండలి విద్యాశాఖ అధికారి ఎం వరప్రసాదరావు అన్నారు. స్థానిక మండలం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పెంట ఈశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎమ్.వి.ప్రసాదరావు హాజరయ్యారు. ముందుగా ఎంఈఓ ప్రసాదరావు మాట్లాడుతూ 'చిరిగిన చొక్కా అయినా తొడుక్కో. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో' అన్నాడో మహానుభావుడు అని గుర్తు చేశారు. ఒక్క పుస్తకం తోడుంటే అనంత జ్ఞానం మన సొంతం అంతటి విజ్ఞానాన్ని అందించే అక్షరాల చెట్టు మన గ్రంథాలయం అని అన్నారు, ప్రతి విద్యార్థి గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలన్నారు. గ్రంథాలయాధికారి పి.ఈశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయములో మంచి పుస్తకాలు కథలు, చరిత్రలు, పోటీపరిక్షలు, నవలలు, ఆధ్యాత్మిక గ్రంథాలు మొదలగు పుస్తకములు ఉన్నాయి అని విద్యార్థులు గ్రంథాలయమునకు వచ్చి సద్వినియోగం చేసుకొని మంచి స్థాయికి చెరుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ చిన్నారావు, విద్యార్థిని విద్యార్థులు, పలు శాఖల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బిర్సుముండ జయంతి వేడుకలు



కవిటి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలం మాణిక్యపురం గ్రామంలో శుక్రవారం నాడు గిరిజన సమాజానికి, ప్రజలకు విశేష సేవలు అందించిన భగవాన్ బిర్శముండ 150 జయంతి వేడుకలు సర్పంచ్ లలిత సాహు ఆధ్వర్యంలో ఘనంగా జరిగావి. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన పథకం కింద మాణిక్యపురం పంచాయతీ ఎంపిక కాబడింది. భగవాన్ బిర్శముండ గూర్చి పలువురు వక్తలు మాట్లాడుతూ గిరిజన సమాజానికి ప్రజలకు అతను చేసిన సేవలు కొనియాడారు. అలానే 24, 25 సంవత్సరాలు సంబంధించి పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఓ పి ర్ డి శివాజీ పాణిగ్రహి, ఎంపిటిసి ప్రతినిధి సంతోష్ సాహు, దేవరాజ్ సాహు బృందావన్ మజ్జి,డిల్లి మజ్జి, మరియు కూటమి ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్పీసీఐ లింక్‌పై ప్రజలకు అవగాహన



కవిటి నవంబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలకు ఎన్పీసీఐ లింక్ అనుసంధానం అనేది ఎంతో అవసరమని వరక కార్యదర్శి మామిడి హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు గత వారం రోజులుగా కార్యదర్శి మరియు సచివాలయం ఉద్యోగులు అంగన్వాడి సిబ్బంది సిఎఫ్‌లు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. కార్యదర్శి హరికృష్ణ పలువురితో మాట్లాడుతూ ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇకపై ఎన్పీసీఐ లింక్ ద్వారానే ప్రభుత్వ పథకాలు అందుతావని తెలియజేశారు.

## పంచాయతీల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం : ఎంపీడీవో వెంకట్రావు

ఆమదాలవలస, నవంబర్ 15, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీడీవో రోణంకి వెంకట్రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించే పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి కోసం తగిన ప్రణాళికలు చేసుకుంటే అభివృద్ధి బాటలో నడుస్తాయని అన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లో భాగంగా పంచాయతీ డెవలప్మెంట్ ప్రణాళిక అవసరం అన్నారు. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్యం, తాగునీటి వసతులు, ఇతర సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదాన్ని నిజం చేసేందుకు గ్రామస్థాయిలో ఉన్న నాయకత్వం బాధ్యత వహించాలని అన్నారు. పంచాయతీ వ్యవస్థ, గుడ్ గవర్నన్స్ ఎకనామిక్ ఎంపవర్మెంట్ లక్ష్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. పంచాయతీల్లో గ్రామ సభలు పంచాయతీ అకౌంటింగ్ సాఫ్ట్వేర్, స్వచ్ఛభారత్ అభియాన్, దీన్ దయాళ్ యోజన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్ మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, కార్యాలయ సూపరిండెంట్ ఎస్. వాసుదేవరావు ఈఓపిఆర్ డి గోపాలరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దొంగ తనాలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి : కొత్తూరు సీఐ ప్రసాద్

హిర మండలం, నవంబర్ 15, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలు, మహిళ లు పై జరుగునేరాలు,దొంగ తనాలు, సైబర్ నేరాలుపై ప్రజలు అందరూ అప్రమత్తం గా ఉండాలని కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ అన్నారు, శుక్రవారం హిర మండలం లోని భగీ రధిపురం గ్రామం లో జిల్లా పోలీస్ సూపరెండెంట్ ఆదేశాలు మేరకు నేరాలు ఘోరాలు పై ప్రజలు కు సీఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడు చూ గ్రామాల్లో కీ అపరిచితులు వస్తుంటారు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వాహనాలు నడిపే టప్పుడు అతివేగంగా నడపకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉండాలని తెలిపారు గ్రామాల్లో నాటు సారా సేవించినా విక్రయాలు జరిపినా అలాంటి వారిపై కేసులు నమోదు చేయు నున్న ట్లు తెలిపారు, మత్తు పదార్ధాలు, డ్రగ్స్ వాడ వద్దనిగ్రామ ప్రజలు అందరూ ఐక్యమత్యం తో మెలగాలని సూచించారు..

16-11pg10exHMNWJQE.qxd:16-11pg10exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1



# షెడ్యూల్ లేకుండానే ఛాంపియన్స్ ట్రోఫీ!

## ఐసిసి టోర్నీల చరిత్రలో ఇదే తొలిసారి
## 16 నుండి ట్రోఫీ పర్యటన
## పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) కీలక ప్రకటన చేసింది. ఎలాంటి అధికారిక టోర్నమెంట్ షెడ్యూల్ లేకుండానే పాక్ ట్రోఫీ టూర్ ప్రారంభం కానుంది. ఐసిసి టోర్నీల చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎటువంటి షెడ్యూల్ లేకుండా ట్రోఫీ పర్యటన ఈ నెల 16 నుండి 24 వరకూ కొనసాగుతుందని పిసిబి ప్రకటించింది. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని పాక్‌లో నిర్వహించాల్సి ఉంది.

కానీ ఇంత వరకూ దీని షెడ్యూల్ వెల్లడించక పోవడంతో అంతా అయోమంలో పడింది. ట్రోఫీ షెడ్యూల్‌ను ఈ నెల 11న లాహోర్‌లో ప్రకటించాలని ముందుగా పిసిబి నిర్ణయించుకుంది. ఇక్కడే భారత్ అన్ని మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే పాక్‌లో ఆడేందుకు టీమిండియా నిరాకరించడంతో ఆలస్యమైంది. ఐసిసి షెడ్యూల్‌ను ఖరారు చేసినా ప్రకటించ లేకపోయింది. సాధారణంగా టోర్నమెంట్ షెడ్యూల్ కనీసం 100



రోజుల ముందుగానే ప్రకటించనుంది. దీని తర్వాత మాత్రమే ట్రోఫీ పర్యటన ప్రారంభమవుతుంది. కానీ ఈ సారి అందుకు భిన్నంగా కన్పిస్తోంది.

ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు 19 ఫిబ్రవరి నుండి 9 మార్చి వరకూ జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ వెళ్లేందుకు టీమిండియా నిరాకరించడం, హైబ్రిడ్ మోడల్‌కు పాక్ సిద్ధపడకపోవడంతో ట్రోఫీ నిర్వహణ గందరగోళంగా తయరైంది. ఈ పరిస్థితుల్లో పిసిబి అందరినీ ఆశ్చర్యపరుస్తూ అధికారిక షెడ్యూల్ లేకుండానే ట్రోఫీ టూర్‌ను ప్రారంభిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని దుబాయ్ నుండి ఇస్లామాబాద్‌కు పంపింది. ఇప్పుడు ఈ ట్రోఫీ పర్యటన ఈ నెల 16న ఇస్లామాబాద్‌లో ప్రారంభమై స్కర్డు, మూరి, హుంజా, ముజఫరాబాద్ వంటి ప్రదేశాలు మీదుగా సాగనుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ముసాయిదా షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 19న ప్రారంభమై, చివరి మ్యాచ్ మార్చి 9న లాహోర్‌లో జరగనుంది.

ఈ షెడ్యూల్‌లో తాము ఆడే మ్యాచ్‌లన్నింటినీ లాహోర్‌లో ఉంచడంతో టీమిండియా అందుకు ఇష్టపడలేదు?దీంతో ఇప్పుడు ఎటువంటి అధికారిక షెడ్యూల్ లేకుండా ట్రోఫీ పర్యటనకు పాక్ సిద్ధం కావడం టోర్నీ నిర్వహణ విజయవంతం కావడంపై అనుమానాలు చోటుచేసుకుంటున్నాయి.



# టి20 సిరీస్ ఇంగ్లండ్ సొంతం

## 3-0 తేడాతో వెస్టిండీస్‌కు ఘోర పరాభవం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ చేతిలో వెస్టిండీస్‌కు ఘోర పరాభవం ఎదురైంది. సెయింట్ లూసియా వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టి20లో 3 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3-0 తేడాతో ఇంగ్లండ్ సొంతం చేసుకుంది. 2019 తర్వాత కరేబియన్ గడ్డపై టి20 సిరీస్‌ను ఇంగ్లండ్ సొంతం చేసుకోవడం ఇదే తొలిసారి. ఇక వర్షం కారణంగా 50 నిముషాల ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తొలుత విండీస్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించాడు. ఈ క్రమంలో మొదట బ్యాటింగ్ చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. విండీస్ బ్యాటర్లలో కెప్టెన్ రావ్‌మన్ పావెల్ 54 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, షెఫర్డ్ 30 పరుగులతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్ 3 వికెట్లు, జెమ్మీ ఓవర్టన్ 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 146 పరుగుల లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి చేధించింది. ఇంగ్లండ్ ఆల్ రౌండర్ సామ్ కుర్రాన్ 26 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సరుతో 41 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. లివింగ్ స్టోన్ 39 పరుగులు, విల్ జాక్స్ 32 పరుగులతో సత్తా చాటారు. విండీస్ స్పిన్నర్ 4 వికెట్లతో చెలరేగిఏనప్పటికీ తన జట్టుకు విజయాన్ని మాత్రం అందించలేకపోయాడు. ఇక నామమాత్రపు నాలుగో టీ20 ఇరు జట్ల మధ్య ఈ నెల 16వ తేదీన సెయింట్ లూసియా వేదికగా జరగనుంది.

# ఒకరి చేతిలోనే ఐదు సార్లు ఓడిన సింధు



**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ షట్లర్ పివి సింధుకు వివిధ సందర్భాల్లో జరిగిన టోర్నమెంట్లలో ఒకే వ్యక్తి చేతిలో ఐదు సార్లు పరాభవం జరిగింది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత పాల్గొన్న మూడో టోర్నమెంట్‌లోనూ భారత్ స్టార్ షట్లర్ సింధుకు నిరాశే ఎదురైంది. జపాన్ మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింట్ టోర్నీలో ప్రపంచ 20వ ర్యాంకర్ సింధు ప్రిక్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ప్రపంచ 23వ ర్యాంకర్, చైనా సంతతికి చెందిన కెనడా ప్లేయర్ మిచెల్లి లీతో జరిగిన మహిళల సింగిల్స్ ప్రికార్వర్టర్ ఫైనల్లో సింధు 21-17, 16-21, 17-21తో పోరాడి పోటమి పాలైంది. అయితే మిచెల్లి లీ చేతిలో సింధుకిది ఐదో పరాజయం కావడం గమనార్హం. 75 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నా, ఆ తర్వాతి రెండు గేముల్లో కీలక దశలో తడబడి మూల్యం చెల్లించుకుంది. 2014 గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో మిక్స్‌డ్ టీమ్ మ్యాచ్, సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో రెండు సార్లు సింధును ఓడించిన మిచెల్లి ఆ తర్వాత 2023లో థాయ్‌లాండ్ ఓపెన్‌లో మూడోసారి సింధుపై నెగ్గింది. ఈ ఏడాది ఆర్కిటిక్ ఓపెన్‌లో నాలుగోసారి సింధును ఓడించిన మిచెల్లి నెల తిరిగే లోపు జపాన్ ఓపెన్‌లో మారోసారి గెలుపు రుచి చూడటంతో సింధు ఓటమి చెందింది.

## ఆసియా కప్ అండర్-19
# షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** ఇప్పటికే బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ షెడ్యూల్ ఖరారుకాగా, అదే సమయంలో ఆసియా కప్ అండర్-19 టోర్నమెంట్ కూడా జరగనుంది.. ఇది వరకే మహిళల టోర్నీ తేదీలను వెల్లడించిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ శుక్రవారం పురుషుల అండర్-19 ఆసియా కప్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఈ నెల 29 నుండి అండర్-19 ఆసియా కప్ టోర్నమెంట్ మొదలవ్వనుందని ఆసియా క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. డిసెంబరు 8వ తేదీన దుబాయ్ లోని షార్జా మైదానంలో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఈ సారి ఆసియా దేశాలకు చెందిన 8 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. ఇందులో పోటీ పడుతున్న జట్లను ఒక్కోదాంట్లో 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు.. రౌండ్ రాబిన్ పద్ధతిలో లీగ్ దశ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ప్రతీ గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. రెండు సెమీ ఫైనల్స్‌లో గెలిచిన జట్లు డిసెంబరు 8న జరిగే టైటిల్ పోరులో తలపడనున్నాయి. గ్రూప్ ఏలో ఆతిధ్య అరబ్ ఎమిరేట్స్‌తో పాటు, భారత్, పాకిస్థాన్, జపాన్ జట్లు ఉన్నాయి. గ్రూప్ బీలో బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ జట్లు టైటిల్ వేటకు సిద్ధమవుతున్నాయి. తొలి మ్యాచ్ శ్రీలంక-నేపాల్‌మధ్యజరుగనుంది. 30న భారత్, పాక్‌లమధ్య హైఓల్టేజీ మ్యాచ్ జరగనుంది.

# సెమీస్‌లో భారత్ మహిళా హాకీ జట్టు



**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ మహిళల హాకీ టీమ్ సెమీ ఫైనల్స్‌కు చేరింది. ఆద్యాంతం ఆధిపత్యం చలాయిస్తూ భారత్ హాకీ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడో విజయం నమోదు చేసింది. థాయ్‌లాండ్ జట్టుతో జరిగిన మూడో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 13-0 గోల్స్ తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత్ తరపున దీపిక అత్యధికంగా 3వ, 19వ, 43వ, 45వ, 46వ నిముషంలో 5 గోల్స్ చేయగా, ప్రీతి దూబే 9వ, 40వ నిముషంలోను, లాల్‌రెమ్‌సియామి 12వ, 56వ నిముషంలోను, మనీషా చౌహాన్ 55వ, 58వ నిముషంలో రెండు గోల్స్ చొప్పున సాధించారు. బ్యూటీ డుంగ్‌డుంగ్ 30వ నిముషంలో, నవ్‌నీత్ 53వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఈ గెలుపుతో భారత్ జట్టు అధికారికంగా సెమీ ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఆరు జట్ల మధ్య లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నీ జరుగుతోంది. ఆరు జట్లు మూడేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత చైనా, భారత్ 9 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాయి. అయితే గోల్స్ అంతరం కారణంగా చైనా చేసిన గోల్స్ 22, ఇచ్చిన గోల్స్ 1తో టాప్ ర్యాంక్‌లో, భారత్ చేసిన గోల్స్ 20, ఇచ్చిన గోల్స్ 2తో రెండో ర్యాంక్‌లో ఉన్నాయి. 3 పాయింట్లతో మలేసియా మూడో స్థానంలో, 2 పాయింట్లతో జపాన్ నాలుగో స్థానంలో, ఒక పాయింట్‌తో కొరియా ఐదవ స్థానంలో, ఒక పాయింట్‌తో థాయ్‌లాండ్ ఆరో స్థానంలో ఉన్నాయి. నిర్ణీత ఐదు మ్యాచ్‌లు పూర్తయ్యాక టాప్-4లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్తాయి. మిగలిన రెండు మ్యాచ్‌ల్లో ఎంటా ఫలితాలు వచ్చినా చైనా, భారత్‌జట్ల తొమ్మిది పాయింట్లను మిగిలిన జట్టు దాటే పరిస్థితి లేదు.

దాంతో ఈ రెండు జట్లకు సెమీస్ బెర్త్‌లు ఖరార్యాయి. కాగా గత పదేళ్లలో ఏడోసారి థాయ్‌లాండ్‌తో తలపడిన భారత్ జట్టుకు ఈ సారి ఎలాంటి పోటీ ఎదురు కాలేదు. గతంలో ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో థాయ్‌లాండ్‌కు ఒక్క గోల్ మాత్రమే సమర్పించుకుని 39 గోల్స్ సాధించిన భారత్ జట్టు ఏడదోసారి అదే దూకుడును కొనసాగించింది. మూడో నిముషంలో దీపిక చేసిన గోల్‌తో భారత్ ఖాతా తెరిచింది. అటు నుండి టీమిండియా వెనుదిరిగి చూడ లేదు.

మ్యాచ్ మొత్తంలో భారత్ జట్టుకు 11 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. ఇందులో ఐదింటిని మాత్రమే భారత్ గోల్స్‌గా మలిచింది. లేదంటే మిజయాధిక్యం మరింతగా ఉండేది. ఇకశనివారం జరిగే నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో మలేషియాతో జపాన్, కొరియాతో థాయ్‌లాండ్, చైనాతో భారత్ తలపడనున్నాయి.

**వాణిజ్యం**

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**ముంబై, నవంబరు 15:** దేశీయంగా గడచిన 5 రోజులుగా తగ్గుతున్న పసిడి ధరలు తిరిగి పెరగటం ప్రారంభించాయి. కార్తీక పౌర్ణమికి గోల్డ్ ధరలు పెరగటంతో వారాంతంలో షాపింగ్ చేయాలని భావిస్తున్న చాలా మంది భారతీయులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. లేటు చేస్తే ధరలు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనే అంశంపై క్లారిటీ లేకపోవటంతో చాలా మంది షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1000 పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6945, ముంబైలో రూ.6945, ఢిల్లీలో రూ.6960, కోల్‌కత్తాలో రూ.6945, బెంగళూరులో రూ.6945, కేరళలో రూ.6945, పుణెలో రూ.6945, వడోదరలో రూ.6950, అహ్మదాబాదులో రూ.6950, జైపూరులో రూ.6960, లక్నోలో రూ.6960, మధురైలో రూ.6945, సూరత్‌లో రూ.6950, మంగళూరులో రూ.6945, నాశిక్‌లో రూ.6948, మైసూరులో రూ.6945, అయోధ్యలో రూ.6960, బళ్లారిలో రూ.6945, గురుగావ్‌లో రూ.6960, నోయిడాలో రూ.6960 వద్ద విక్రయాలు కొనసాగాయి. ఇదే క్రమంలో 24క్యారెట్ల పసిడి ధర గురువారంతో పోల్చితే 100గ్రాములకు రూ.1100 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో పెరిగిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.7576, ముంబైలో రూ.7576, ఢిల్లీలో రూ.6960, కోల్‌కత్తాలోరూ.7576, బెంగళూరులో రూ.7576,కేరళలోరూ.7576, పూణేలో రూ.7576, వడోదరలో రూ.7581, మంగళూరులో రూ.7576, నాశిక్‌లో రూ.7579, మైసూరులో రూ.7576, అయోధ్యలో రూ.7591, బళ్లారిలో రూ.7576, గురుగావ్‌లో రూ.7591, నోయిడాలో రూ.7591గా కొనసాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, తిరుపతి, అనంతపురం, విశాఖలో గ్రాము ధర రూ.6945గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7576 వద్ద ఉంది. ఇదే క్రమంలో హైదరాబాద్, వరంగల్ నగరాల్లో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6945గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7576 వద్ద కొనసాగింది. అలాగే తాజా వెండి ధరలను తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ విక్రయ ధరను పరిశీలిస్తే, ధర కేజీకి శుక్రవారం 99,000 రూపాయల వద్ద విక్రయాలు జరిగాయి.



# భారీ ప్రీమియంతో ఒనిక్స్ ఐపిఒ

**ముంబై, నవంబరు 15:** ఇన్వెస్టర్లు కొత్తగా స్టార్ట్ అయిన ఇష్యూలపై కూడా తమ ఫోకస్ కొనసాగిస్తున్నారు. దీంతో కొన్ని ఐపీవోలను కొనుగోలు చేసేందుకు భారీగా ఆకర్షితులవుతున్నారు. ఇప్పుడు ఒనిక్స్ బయోటెక్ కంపెనీ ఐపీవో ఇష్యూ ప్రారంభమైన గంటల్లోనే ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన స్పందనతో పూర్తిగా సబ్ స్క్రైబ్ చేయబడింది. దేశంలోని ఐపీవో దరఖాస్తుదారులు బెట్టింగ్ వేసేందుకు



ఇది ప్రారంభమైంది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే కంపెనీ ఐపీవో 10రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. వాస్తవానికి ఎస్ఎమ్ఈ కేటగిరీలో మార్కెట్లో లిస్టింగ్ కోసం వస్తున్న కంపెనీ ఎన్ఎస్ఈలో జాబితా కానుంది. చిన్న కంపెనీ ఐపీవో అయినప్పటికీ పెట్టుబడిదారులు మాత్రం భారీగా బెట్టింగ్ వేయటంతో ఐపీవో సర్కిల్‌లో ఇది చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది. గ్రేమార్కెట్లో ఒక్కో షేరుపై రూ.15 ప్రీమియం పలుకుతోంది. వాస్తవానికి కంపెనీ తన తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.29.34కోట్లను సమీకరించాలనే లక్ష్యంతో మార్కెట్లోకి వస్తోంది. ఈ క్రమంలో కంపెనీ పెట్టుబడిదారులకు పూర్తిగా 48.1లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో ఐపీవో తన ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.5861గా ఉంచింది. పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా ప్రకటించటంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.22 లక్షల కోట్లను పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.8.33 కోట్లను సమీకరించింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం 50 శాతం వాటాలకు లాక్ ఇన్ పిరియడ్ డిసెంబర్19, 2024 గా ఉంది. అలాగే 90 రోజుల లాక్ ఇన్ పిరియడ్ ఫిబ్రవరి 17న ముగియనుంది. కంపెనీ వ్యాపారం 2005లో స్థాపించబడిన కంపెనీ ఫార్మా రంగంలో వ్యాపారా న్ని కొనసాగిస్తోంది. ఇది దిగ్గజ ఫారమా కంపెనీలకు ఇంజెక్షన్ల కోసం స్టెరైట్ వాటర్ సరఫరా చేస్తోంది. భారత విదేశీ మార్కెట్ల కోసం డ్రై పౌడర్ ఇంజెక్షన్‌లు, డ్రై సిరప్‌ల సమగ్ర శ్రేణిని అందజేస్తూ కాంట్రాక్ట్ తయారీదారుగా పనిచేస్తుంది. హెటెరో హెల్త్‌కేర్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్, సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అరిస్టో ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మాక్లియోడ్స్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ సహా అనేక ఫార్మా కంపెనీలకు సేవలను అందిస్తోంది.

# రిటైలర్లకు క్విక్ కామర్స్ సవాళ్లు

**న్యూఢిల్లీ, నవంబరు 15:** క్విక్ కామర్స్ నమూనా స్థానిక రిటైలర్లకు సవాళ్లు విసురుతోందని, రాజకీయ అంశంగానూ మారొచ్చని వెటరన్ బ్యాంకర్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్ అభిప్రాయపడ్డారు. భారత్‌ను ప్రపంచంలోనే వినూత్నమైన దేశంగా ఆదరించూ మరెక్కడ క్విక్ కామర్స్ నమూనా అంత సత్ఫలితాలు సాధించలేదని, ఇక్కడ మాత్రం విజయవంతంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. "ఇది సానుకూల సంకేతమే. క్షేత్రస్థాయిలో ఆవిష్కరణలకు ఫలితాలు కనిపిస్తున్నాయి" అని ఉదయ్ కోటక్ తెలియ జేసారు. అదే సమయంలో ఆపిల్, మెటా, యూనిలీవర్ వంటి బ్రాండ్లను భారత్ సృష్టించాల్సి ఉంది. అభివృద్ధి చెందిన ఏ దేశాన్ని పరిశీలించినా ఈ విధమైన ఆవిష్కరణల బలం కనిపిస్తుందంటూ భారత వ్యాపార సంస్థలు ఉత్పాదకత, సృజనాత్మకతపై దృష్టి సారించాలని సూచించింది. దేశీయ సంస్థలకు, దేశీయ మార్కెట్ నుంచే రక్షణ కల్పించడం అన్నది దీర్ఘకాల పోటీతత్వం కోణంలో ప్రమాద కరమన్నారు. దేశీయ వ్యాపారాలను కాపాడుకోవడం కంటే అవి స్వేచ్ఛగా పోటీపడేలా చూడాలన్నారు. విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారత మార్కెట్లలో 900 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారని, ట్రంప్ పాలనలో వచ్చే మార్పులతో లేదా ఏదైనా అంతర్జాతీయ పరిణామంతో ఇందులో 510శాతం మేర వెనక్కి మళ్లినా సన్నద్ధమై ఉండాలని సూచించారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.